తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
: fb.com/vaartha
రాజమహేంద్రవరం
22-9-2023 శుక్రవారం సంపుటి : 29
సంచిక : 233, పేజీలు : 12 వెల : 6.50
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM



## మహిళకు పట్టం
# 'పెద్దలు' ఓకే

**చరిత్రాత్మక 33% మహిళా రిజర్వేషన్ బిల్లుకు కొత్త పార్లమెంటు ఉభయ సభలు ఆమోదం**



**రాజ్యసభలో బిల్లుకు అనుకూలం-215; వ్యతిరేకం - 0**

**మూడు దశాబ్దాలుగా సాగిన నిరీక్షణకు తెర**

**'నారీశక్తి వందన్ అధినియమ్' పేరుతో చట్టరూపం దాల్చనున్న బిల్లు**

**బిల్లుకు మద్దతు ఇచ్చిన సభ్యులందరికి ధన్యవాదాలు తెలిపిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. చరిత్రాత్మకంగా నిలిచిన ఈ బిల్లు ఇపుడు చట్టరూపంలోకి వస్తోంది. 'నారీశక్తి వందన్ అధినియమ్' పేరుతో కేంద్రన్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్‌మేఘవాల్ ఈ బిల్లును గురువారం రాజ్యసభలో ప్రవేశ పెట్టగా సుదీర్ఘంగాచర్చించారు. అనంతరం ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటింగ్‌ప్రక్రియ నిర్వహించగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ బిల్లుకు అనుకూలంగా 215 మంది ఓటువేసారు. ≫2

## మొదటి రోజునే
# దద్దరిల్లిన అసెంబ్లీ

**● సభా సంప్రదాయాలు విస్మరిస్తే తీవ్ర చర్యలంటూ స్పీకర్ హెచ్చరిక ● తొడగొట్టి, మీసం తిప్పిన బాలకృష్ణకు ఫస్ట్ వార్నింగ్ ఇచ్చిన స్పీకర్ ● సమావేశాలు ముగిసేదాకా కోటంరెడ్డి, పయ్యావుల, అనగాని సస్పెన్షన్ ● మరో 13 మంది టిడిపి సభ్యులు, వైఎస్సార్సీ రెబల్ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి రోజంతా సస్పెన్షన్ ● నేటికి సమావేశాలు వాయిదా**



టిడిపి, వైఎస్సార్సీ రెబల్ ఎంఎల్ఎను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటిస్తున్న స్పీకరు తమ్మినేని

**విజయవాడ,సెప్టెంబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు గురువారం ఆరంభం నుంచే తీవ్ర ఉద్రిక్తత నడుమ ఆరంభమయ్యాయి. సభలో మీసాలు తిప్పడాలు,తొడలు కొట్టడాలు,రా చూసుకుందామంటూ సవాళ్ల చోటు చేసుకున్నాయి. గత కొన్ని సమావేశాల్లో అనురిస్తున్న రోటిన్ విధానం,శాసనసభా స్పీకరును అవమానించడం అనే వ్యూహన్ని అమలు పరిచి,ఒక రోజు సస్పెన్షన్‌కు గురయ్యారు.వారిఆందోళనలో పాల్గొన్న అధికార పార్టీ రెబల్ అభ్యర్థులు జతకలిసారు.సభ ప్రారంభంలోనే చంద్రబాబుపై స్కిల్‌స్కామ్ వ్యవహారంలో అక్రమ అరెస్ట్‌పై వాయిదా తీర్మానాన్ని కోరారు టిడిపి శాసనసభ్యులు.అందుకు స్పీకరు తమ్మినేని సీతారామ్ అంగీకరించలేదు.దీంతో టిడిపి సభ్యులు లేచి నినాదాలు చేస్తుండటంతో శాసన సభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ ఈ విషయంలో టిడిపి సభ్యులు ఆందోళన పడాల్సిన అవసరంలేదని. కచ్చితంగా చంద్రబాబు వ్యవహారాలపై సభలో చర్చ ఉంటుందన్నారు. అయినప్పటికి అధికార పార్టీ రెబల్ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పీకరు పోడియం వద్దకు దూసుకుని వెళ్లారు.వాయిదా తీర్మానంపై చర్చ జరగాలంటూ స్పీకరుపై కాగితాలు చింపివేసారు.స్పీకర్ టేబుల్‌పై ఉన్న మైక్, ఇతర వస్తువులన్నింటిని ధ్వంసం చేసారు.స్పీకరు మౌనంగానే ఆయన చేష్టలు గమనించారు. టిడిపి సభ్యులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్‌లు సభాస్థానంపైకి చేరి స్పీకరుపై తీవ్ర వ్యాఖ్యలు చేసారు.ఇది సరైన చర్చ కాదని,చంద్రబాబు బాగోతంపై చర్చపెడాతామంటే



స్పీకరు పోడియం వద్ద గందరగోళం సృష్టిస్తున్న టిడిపి ఎంఎల్ఎలు

గొడవ ఏంటని మరోసారి మంత్రి బుగ్గన వ్యాఖ్యానించారు.మంత్రి జోగిరమేష్ లేచి కోటంరెడ్డిపై తీవ్ర పదజాలంతో విరుచుకుని పడ్డారు.
తల్లిపాలు తాగి రొమ్ములు గుద్దే నీచుడు కొటంరెడ్డి అని వ్యాఖ్యానించారు.సభలో స్పీకరు పట్ల గౌరవ భావం లేకుండా టిడిపి వ్యవహరిస్తోందన్నారు. ఆయన బిసి కావడం వలనే ఇలా వ్యవహరి స్తోందన్నారు. టిడిపి నాయకుడు నేరం చేసాడు,చర్చ జరిగితే ఆయన అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతుందన్నారు.నిజాలు ప్రజలకు తెలుస్తాయి,అందుకే సభను టిడిపి అడ్డుకుంటుందన్నారు.
జరుగుతున్న తంతుపట్ల స్పీకరు తీవ్ర ≫2

## రాజమండ్రి సెంట్రల్ జైలులో
# రిమాండ్ ఖైదీ మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** రాజమండ్రి రూరల్ మండలంలోని ధవళేశ్వరానికి చెందిన గంజేటి వీరవెంకట సత్యనారాయణ (19) దోపిడీ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఇటీవల టైఫాయిడ్, రక్తపు వాంతులు కావడంతో చికిత్స పొందుతూ డెంగ్యూ రావడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో అతడిని ఈనెల 19వతేదీ అర్ధరాత్రి కాకినాడ జిజిహెచ్‌కు చేర్చారు. ఈ మేరకు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఈ విషయం జైళ్ల శాఖ డిఐజి రవి కిరణ్ మాట్లాడుతూ ప్లేట్లెట్స్ పడిపోవడంతో 7వతేదీన రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కాకినాడకు తరలించగా మృతి చెందాడని చెప్పారు. జైలులో దోమల నివారణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



అసెంబ్లీకి ప్రదర్శనగా వస్తున్న టిడిపి ఎంఎల్ఎలు

## అసెంబ్లీలో చలనచిత్ర పరిశ్రమను
# కించపరిచారు..

**మీసం తిప్పలేదు, తొడకొట్టలేదు: బాలకృష్ణ**

**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో తెలుగు సినిమా కళాకారులను వైఎస్సార్సీ శాసనసభ్యులు ఘోరంగా అవమానించారని హిందుపురం ఎమ్మెల్యే చలనచిత్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ ఆరోపించారు. చలనచిత్ర రంగంనుంచే తన తండ్రి తారక రామారావు అసెంబ్లీకి వెళ్లి ఎందరికో రాజకీయ భిక్ష పెట్టారని ఆయన గుర్తు చేసారన్నారు.అటువంటి మహానటుని,రాజకీయవేత్త కుమారుడినైన తనకు జరిగిన ఈఅవమానం తనకే కాదని,మొత్తం తెలుగు పరిశ్రమని అధికార పార్టీ నేతలు కించపరిచారని ఆరోపించారు. శాసన ≫2


## ● చంద్రబాబుపై ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసు
# హైకోర్టు విచారణ 26కు వాయిదా



**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో అసెంబ్లీ విపక్షనేత చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ ఈ నెల 26కు వాయిదా పడింది. రాజధాని నగరానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ డిజైనింగ్, ఇన్నర్ రింగ్ రోడ్డు,ఆ దారిని అనుసంధానించే రహదారులు అలైన్‌మెంట్ వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి 2022 ఎప్రిల్ 27న ఫిర్యాదు చేసారు. ఆ ఫిర్యాదు ఆధారంగా అదే ఏడాది మే 9న సిఐడి పలువురిపై కేసు నమోదు చేసింది.
చంద్రబాబును ఈ కేసులో మొదటి నిందితుడిగా సిఐడి పేర్కొంది.ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టులో చంద్రబాబు హైకోర్టుల పిటిషన్ వేసారు. ఈ కేసులోని ఇతర నిందితులకు బెయిల్ వచ్చిందని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు.ఈ కేసులో చంద్రబాబు కీలక నిందితుడైనందున ఆయనకు బెయిల్ మంజూరు చేయడం వలన కేసు విచారణకు ఇబ్బందులు కలిగిస్తారని ప్రభుత్వ తరపు న్యాయవాదులు తమ వాదనలు విన్పించారు.ఇరువురి వాదనలు విన్న న్యాయస్దానం తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది.

**సిఐడి కస్టడీపై తీర్పు నేటికి వాయిదా**

స్కిల్ స్కామ్‌లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును తమ కస్టడీకి అయిదు రోజుల పాటు అప్పగించాలంటూ సిఐడి దాఖలు చేసిన పిటిషన్‌పై ఎసిబి కోర్టులో గురువారం తీర్పు వెలువడలేదు. ఈ తీర్పును శుక్రవారం ఉదయం 10:30గంటలకు వెలవరించాలని నిర్ణయించుకున్నట్లు విజయవాడ ఎసిబి కోర్టు న్యాయమూర్తి ప్రకటించారు.
ఈ కేసులో వాదనలు బుధవారం ముగిసాయి.చంద్రబాబు తరపు న్యాయవాదులు సిద్దార్ధ లూథ్రా,సిద్దార్ధ అగర్వాల్‌లు వాదనలు విన్పించారు.ఆయనను ఏ కారణాలతో కస్టడీకి అనుమతించకూడదో న్యాయస్థానంలో వివరించారు.కేసు పరిధిలో ఇంకా పలు అంశాలు తెలియాలని అందు వలన ఆయనను తమ కస్టడీకి అప్పగించాలని సిఐడి తరపున ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి న్యాయస్థానం దృష్టికి తీసుకుని వచ్చారు.
చంద్రబాబు క్వాష్ పిటిషన్ హైకోర్టులో ఉన్న దృష్ట్యా తీర్పును ఈ రోజు కాకుండా రేపు వెలువరిస్తామని తెలిపారు.శుక్రవారం హైకోర్టులో క్వాష్ పిటిషన్ లిస్ట్ అయితే తీర్పు వాయిదా వేస్తానని న్యాయమూర్తి స్పష్టం చేసారు.లిస్ట్ గాని పక్షంలో శుక్రవారం తీర్పు వెలువరిస్తామని వెల్లడించారు. ఇన్నర్‌రింగ్ అవినీతి వ్యవహారంలో కస్టడీని కోరుతూ ఎసిబి కోర్టులో సిఐడి పిటిషన్ వేసినట్లు సమాచారం.



## ల్యాండర్, రోవర్‌లపై ఉత్కంఠ
# అందరిదృష్టి చంద్రయాన్-3పైనే

**శ్రీహరికోట (తడ), సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** అంతరిక్షంలో ప్రపంచ రికార్డు సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలు జాబిల్లి దక్షిణ ధ్రువంపై నిద్రాణ స్థితిలో ఉన్న విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లను మేల్కొలపడానికి కౌంట్‌డౌన్ మొదలుపెట్టారు. శుక్రవారం ఈ రెండు పరికరాలు మరోసారి రీఛార్జ్ అయి చంద్రునిపై పరిశోధనలు ప్రారంభిస్తే ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తల నూతన పరిశోధనలకు సరికొత్త ఆయుధం దక్కనుంది.
గత నెల 23న చంద్రుని దక్షిణ ధ్రువంపై క్షేమంగా దిగిన భారత మూడవ చంద్రయాన్ అనుకున్న విధంగా లక్ష్యాన్ని సాధించింది. సాఫ్ట్ ల్యాండింగ్ కావడంతో పాటు 14 రోజుల పరిశోధనలో చంద్రునిపై ఉన్న కీలక రహస్యాలను ఇస్రో శాస్త్రవేత్తలకు చేరవేసింది. అక్కడ ఆక్సిజన్, హీలియం వంటి వాటిని గుర్తించింది. పరిశోధనలలో చంద్రయాన్-3 ఎంతో ప్రజ్ఞ ప్రదర్శించింది. అయితే శాస్త్రవేత్తలు మరింత పరిశోధన కోసం చంద్రునిపై మళ్లీ సూర్యోదయం వస్తే విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు పనిచేసే విధంగా కొంత సాంకేతిక పరికరాలను అమ ≫2

## ఓటర్ నమోదుకు
# ఆధార్ ఐచ్ఛికమే

**స్పష్టం చేసిన ఇసి, సుప్రీంకోర్టుకు అండర్ టేకింగ్ సమర్పించిన కేంద్ర ఎన్నికల సంఘం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 21:** ఓటరు నమోదు కార్యక్రమానికి ఆధార్ కార్డు తప్పనిసరికాదని, ఇది ఐచ్ఛికమని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు ఫారమ్ 6బీలో అవసరమైన మార్పులు చేస్తామని సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టుకు తెలిపింది. ఓ రిట్ పిటీషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టుకు అండర్ టేకింగ్‌ను సమర్పించింది. ఇప్పటికే 66 కోట్లకు పైగా ఆధార్‌కార్డులను ఓటర్ కార్డులతో జత చేసినట్లు తెలిపింది. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్ట్రోరల్స్ సవరణ రూల్స్ 2022 కింద ఆధార్ తప్పనిసరి కాదని పేర్కొంది. ఎన్నికల గుర్తింపుకార్డుతో ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేసేందుకు వీలుగా



కేంద్రం గత ఏడాది జూన్‌లో ఓటర్ల నమోదు (సవరణ) రూల్స్ 2022ని నోటిఫై చేసింది. తెలంగాణ కాంగ్రెస్ నేత నిరంజన్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ రిట్ పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా,జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం అండర్ టేకింగ్‌ను సమ ర్పించింది. అండర్ టేకింగ్‌లో ఫారం 6,ఫారం 6బీలో అవసరమైన మార్పులు చేస్తామని తెలి పింది. ఓటర్ల నమోదు(సవరణ) రూల్స్ 2022 లోని రూల్ 26బీప్రకారం ఆధార్ నెంబర్ సమర్పణ తప్పనిసరి కాదని తెలిపింది.

**ఫారం 6లో మార్పులు చేపట్టాలి, కేంద్ర ఈసీకి కాంగ్రెస్ నేత నిరంజన్ లేఖ**

ఓటరు నమోదు ఫారంలో స్పష్టమైన మార్పులు చేపట్టాలని సుప్రీమ్ కోర్టు ఆదేశించడంపై తెలంగాణకాంగ్రెస్ హర్షం వ్యక్తం చేసింది. ≫2

## అసెంబ్లీ సమావేశాలు
# జరిగేది 5 రోజులే

2లో



గురువారం నిరసన ర్యాలీలో పాల్గొన్న మహిళలు

# నిరసనల హోరు

**చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తున్న టిడిపి శ్రేణులు**

**రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆందోళనలు**

**అమరావతి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబును అక్రమ అరెస్టు చేశామని జగన్‌రెడ్డి చంకలు గుద్దుకోవటం తప్ప సాధించేది ఏమీ లేదని, నాలుగు దశాబ్దాలుగా చంద్రబాబు మచ్చలేని చంద్రుడిలా బతికారని టిడిపి శ్రేణులు నినదించారు. బాబు అరెస్టును వ్యతిరేకిస్తూ అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా 9వ రోజు 'బాబుతో నేను' దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ మైనారిటీ అనుబంధ విభాగాల ఆధ్వర్యలో రిలేనిరాహారదీక్షలు జరిపారు.. చంద్రబాబును అరెస్టు చేస్తే జగన్‌రెడ్డికి జ్వరం పట్టుకుందని ఎద్దేవా చేశారు.. చంద్రబాబు చేసిన అభివృద్ధి ఏంటో దేశంలోని నలు మూలలా నుంచి ప్రజలు రోడెక్కి చెబుతున్నారని అన్నారు.. ప్రపంచ స్థాయిలో చంద్రబాబుకారణంగా ప్రయోజనం పొందిన విద్యార్థులు మద్దతుగా ర్యాలీలు చేపడుతున్నారని చెప్పారు.. కొండనుతవ్వి ఎలుక తోకను కూడ పట్టుకోలేని చందంగా, నాలుగున్నరేళ్లుగా చంద్రబాబును ఇరికించాలని నానా ప్రయత్నాలు చేసి చివరికి ఏమీలేని కేసులో ఏదో జరిగిపోయిందంటూ నానాయాగీ చేస్తున్నారని తెలిపారు.
చంద్రబాబుకు జైలులో కనీస సదుపాయాలు కూడ కల్పించకుండా చిత్రహింసలు పెట్టి జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. చంద్రబాబు అరెస్టుసమయంలో సిఐడి అధికారులు కాల్ రికార్డులు బయటపెట్టాలని ≫2



మధ్యప్రదేశ్‌లోని ఓంకారేశ్వర్‌లో గురువారం ప్రారంభమైన 108 అడుగుల ఆదిశంకరాచార్య విగ్రహం

# మహిళకు పట్టం

పార్లమెంటు ఉభయసభల్లోనూ ఈ చరిత్రాత్మక బిల్లు ఆమోదం పొందడంతో దాదాపు మూడు దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. జనాభా గణన, పునర్విభజన తర్వాత ఈబిల్లు చట్టరూపంలో అమలులోకి వస్తుంది. అంటే 2029 నాటికి మొత్తం పూర్తిస్థాయిలో 33శాతం మహిళలకు రిజర్వేషన్ అమలవుతుందని రూఢి అయింది. ఈబిల్లుపై పార్లమెంటులో చేపట్టిన చర్చల్లో ఉభయసభలనుంచి వివిధ పార్టీలకు చెందిన 132 మంది సభ్యులు భాగస్వాములయ్యారని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈ చర్చలోని ప్రతిపదం రాబోయేప్రయాణంలో అందరికీ ఉపయోగకరమని ప్రతి విషయానికి దాని సొంతప్రాముఖ్యత విలువ ఉంటాయన్నారు. బిల్లుకు మద్దతు ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలుతెలిపారు. ఐదురోజులపాటు నిర్వహించేప్రత్యేక సమావేశాల్లో ఇండియా పేరును భారత్‌గా మార్చేందుకు బిల్లు వస్తుందని, ఉమ్మడిపౌరస్మృతి నవరణ బిల్లు ప్రవేశపెట్టవచ్చని, ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లు కూడా రావచ్చని అందరూ ఊహించారు. అతిరంలో కూడాఈ అంశాన్ని చేర్చలేదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ 75 ఏళ్లప్రస్థానంపై చర్చించేందుకే ఈ ప్రత్యేక సమావేశాలని అంటూ ఉభయసభల సెక్రటరీజనరల్ల ఆధ్వర్యంలో అజెండా బులిటెన్లు విడుదలచేసారు. అంతేకాకుండా సభ్యులందరికీ గడచిన సమావేశాల్లోని పెండింగ్ బిల్లులు కూడాప్రవేశపెట్టవచ్చని భావించారు. బహుశా మురిగిపోయేప్రమాదం ఉన్నందువల్లనే ఈ బిల్లులు ఆమోదింప చేసుకునేందుకు ఈ ప్రత్యేక సమావేశాలని భావించారు. అన్నింటికంటేముఖ్యంగా వన్ ఇండియా వన్ ఎలక్షన్ బిల్లుపైనే ఇండియా బ్లాక్ కూటమితోపాటు అన్ని పార్టీలు అంచనాలు వేసాయి. అయితే అందరి అంచనాలను తల్లకిందులుచేస్తూ మహిళా రిజర్వేషన్ బిల్లును ఒక్కసారిగా ప్రవేశపెట్టారు. ఎగువసభ కంటే దిగువసభలోనే ఈ బిల్లుపై అత్యంత తారస్థాయిలో చర్చలుజరిగాయి. ప్రత్యేకించి విపక్షాలకు చెందిన ఎంపిలు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీతోపాటుఎన్సీపీ ఎంపి సుప్రియా సూలే, డిఎంకె మహిళా ఎంపి కనిమొళితోపాటు బెంగాల్‌కు చెందిన టిఎంసీ ఎంపి కాకోళిఘోష్ దస్తిదార్‌లు బిల్లు ప్రయోజనాలు అధికారపార్టీకి ఎన్నికల్లో లబ్దిచేకూర్చేనని ఆరోపిస్తూప్రయోజనాలపైనకొంతకాలంగా బిల్లునుప్రవేశపెట్టారని, 2014నుంచి ఉన్న ఎన్డీయే కూటమి ఇపుడు హడావిడిగా ఈ బిల్లునుప్రవేశపెట్టడంలో అంతర్యం ఏమిటంటూ నిలదీసాయి. వీరందరికి కూడా లోక్‌సభలు కేంద్ర జౌళి స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి స్మృతి ఇరాని ఘాటుగా సమాధానం ఇచ్చారు.ఎవరు బిల్లు ప్రవేశపెట్టినా మాదే ఈ బిల్లు అని చెప్పుకోవడం అతిపెద్ద పార్టీకి అలవాటని పరోక్షంగా సోనియాపై ఛెళుకులు కూడా విసిరారు. మొత్తంగా ఐదురోజుల పార్లమెంటు సమావేశాల గడువుకు ఒకరోజు ముందే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేసుకోవడంలో అధికార బిజెపి సఫలీకృతం అయిందనే చెప్పాలి.

# దద్దరిల్లిన అసెంబ్లీ

అవహానం ప్రకటించారు.స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు దుర్మార్గం బయటపడుతుందనే శాసనసభా సమావేశాలు జరుగనివ్వడం లేదని మండిపడ్డారు. సిఎం జగన్ ఆదేశాలపై స్పందించిన సభా వ్యవహారాల మంత్రి బుగ్గన స్పీకరుపై అనుచితంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్పీకరును కోరారు. ఈ పరిణామాల నడుమ వారి ముగ్గురిని శాసనసభా సమావేశాలు పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు. ఈ క్రమంలో టిడిపి శాసనసభ్యులు,వైకాంగ్రెస్ రెబెల్ అభ్యర్థి ఉండవల్లి శ్రీదేవి స్పీకరు పోడియం చేరి నానా గందరగోళం సృష్టించారు.చంద్రబాబుపై కేసు ఎత్తివేయాలని, ఆయనకు సభాముఖం క్షమాపణలు చెప్పాలని కోరారు. ఈ దశలో అధికార పార్టీ శాసనసభ్యులు సుధాకర్‌బాబు,బియ్యపు మధుసూదన్‌రెడ్డి టిడిపి సభ్యులవైపు దూసుకుని వచ్చారు.స్పీకరు పోడియం దగ్గర పరిస్థితులు అదుపు తప్పే దశలో వైకాంగ్రెస్ పార్టీ సభ్యులను స్పీకరు తమ్మినేని సీతారామ్ వారించారు.సమన్వయం పాటించాలని ఉభయ పార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేసారు. ఈ క్రమంలో పోడియం దగ్గర ఉన్న బల్లలపై టిడిపి సభ్యులు బిగ్గర చరుస్తూ శబ్దం చేస్తుండగా మంత్రి అంబటి రాంబాబు లేచి నిలబడి అవినీతి పరుడు చంద్రబాబు విడుదలపై కోర్టులో బల్లలు బాదుకోవాలని ఇక్కడ కాదన్నారు.చంద్రబాబు అవినీతిపై దమ్ముంటే చర్చకు దిగాలని, గందరగోళం చేస్తే సరిపోతుందా? గొడవ చేయదలచుకుంటే కోర్టులో చేసుకోండని వ్యాఖ్యానించారు.టిడిపి సభ్యులు సభలో రౌడీయిజం చేస్తున్నారని,వారి ప్రవర్తన వలన అవాంఛనీయ పరిస్థితులు చోటుచేసుకునే అవకాశం ఉందని అంబటి వ్యాఖ్యానించారు టిడిపి సభ్యుల ప్రవర్తన ఇలా ఉంటే తమ సభ్యులను నియంత్రించలేమని వ్యాఖ్యానించారు.ఈ దశలో టిడిపి ఎంఎల్ఏ బాలకృష్ణ ఆవేశంతో రెచ్చిపోతూ సవాల్ అంటూ తొడగొట్టి మీసం తిప్పారు.దాంతో ఆగ్రహించిన అంబటి మీసాలు సినిమాలో తిప్పుకో, ఇక్కడ ఎవ్వరు చేతులు ముడుచుకోలేదు. అంత మొగవైతే రా అంటూ ప్రతిసవాల్ చేసారు.ఆయనతో పాటు మంత్రి మెరుగు నాగార్జున ముందుకు దూసుకుని వచ్చారు. వైఎస్సార్సీపీ మహిళా ఎంఎల్ఏలు సైతం టిడిపి సభ్యులపై తీవ్ర విమర్శలు దిగారు.ఉభయ పక్షాల శాసనసభ్యులు వాగ్వాదానికి దిగడంతో సభలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి.దీంతో సభను స్పీకరు కొద్ది సేపు వాయిదా వేసారు.తిరిగి సభ ప్రారంభమైన తరువాత సభలో పరిస్థితుల్లో మార్పు కన్పించలేదు. టిడిపి సభ్యులు పోడియం వద్ద తిరిగి ఆందోళన కొనసాగించారు. వారికి చేతులు ఎత్తిచూపెట్టి వారి,వారి సీట్లలోకి వెళ్లిపోవాలని స్పీకరు వారిని కోరారు.అయినా వారెక్కడే ఉన్నారు.ఈ దశలో స్పీకరు తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ సభలో సంప్రదాయాలకు విరుద్ధంగా మర్యాద లేకుండా టిడిపి సభ్యులు వ్యవహిస్తున్నారు.ఇది సరికాదన్నారు. సభా సంప్రదాయాలను పాటించకుంటే తీవ్ర చర్యలుంటాయని హెచ్చరించారు.బాలకృష్ణ సభలో వ్యవహరించిన తీరు ఆక్షేపణీయంగా ఉందన్నారు.సభలో మీసాలు తిప్పడం,తొడ గొట్టడం సరికాదని విధానం మార్చుకోవాలని సూచించారు.శాసనసభా నియమాలను అనుసరించి చర్యలు తీసుకోవాలని, అయితే మొదటి తప్పుకింద వదిలేస్తున్నామన్నారు.తరువాత సభా వ్యవహారాల మంత్రి బుగ్గన సిఫార్సును అనుసరించి కింజరపు అచ్చెన్నాయుడు,నందమూరి బాలకృష్ణ, బెందాళం అశోక్, ఆదిరెడ్డి భవాని, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నిమ్మకాయల చినరాజప్ప, గణబాబు, గద్దె రామ్మోహన్,నిమ్మలరామానాయుడు, మంతెన రామరాజు, గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, డోలా వీరాంజనేయస్వామి, వైకాంగ్రెస్ రెబెల్ అభ్యర్థి ఉండవల్లి శ్రీదేవిని ఒక రోజుపాటు సభనుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.సభలో టిడిపి సభ్యుల ప్రవర్తనపై అధికార పార్టీ శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు,శ్రీనివాసరెడ్డి తదితరులు మాట్లాడారు.బీసీ వర్గానికి చెందిన స్పీకరును అవమానపరుస్తారా ? అని ప్రశ్నించారు. ఈ రోజు ఉదయం శాసనసభా సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో భారీగా పోలీసు బందోబస్తును నిర్వహించారు.సీఎం జగన్ సభాసమావేశాల్లో పాల్గొన్నారు.బీఏసీ సమావేశం తరువాత సభ తిరిగి ప్రారంభమైంది.తరువాత టిడిపి సభ్యులు సస్పెన్షన్ అనంతరం కొద్ది సేపటికి సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.

**శాసనమండలి సమావేశాలు నేటి వాయిదా**

ఏపి శాసనమండలి సమావేశాలు రేపటికి వాయిదా పడ్డాయి.నేటి ఉదయం శాసనమండలి సమావేశాలు ప్రారంభంకాగానే చంద్రబాబు అరెస్టుపై వాయిదా తీర్మానాన్ని కోరుతూ టిడిపి ఎంఎల్సీలు పంచుమర్తి అనురాధ తదితర ఎంఎల్సీలు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్లు మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు ప్రకటించారు.సీఎంఓ రద్దు తీర్మానాన్ని ఆయన తిరస్కరించారు.ఈ నేపథ్యంలో టిడిపి పక్ష సభ్యులు అనురాధ సభలో వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడాన్ని నిరసిస్తూ నినాదాలు చేసారు.ఆమెకు మద్దతుగా టిడిపి ఇతర సభ్యులు నినాదాలు చేసారు.మండలి ఛైర్మన్ ఈ పరిస్థితుల్లో సమావేశాన్ని కొద్ది సేపు వాయిదా వేసారు.మండలి సమావేశం తిరిగి ప్రారంభంకాగానే విద్యామంత్రి బొత్స సత్యనారాయణ స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్‌పై చర్చను నిర్వహిస్తామని ప్రకటించారు.అయితే మండలిలో గందరగోళం పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో మండలి సమావేశాన్ని రేపటికి వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు. సమావేశం ఆరంభంలో ఈ సమావేశానికి నలుగురు ప్యానెల్ కమిటీ డిప్యూటీ ఛైర్మన్లను ఛైర్మన్ మోషేన్‌రాజు ప్రకటించారు.



ఢిల్లీలోని ఆనంద్ విహార్ స్టేషన్‌లో గురువారం కొద్దిసేపు కూలీగా కనిపించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

# అసెంబ్లీ సమావేశాలు జరిగేది 5 రోజులే

**విజయవాడ.సెప్టెంబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాలు అయిదు రోజుల పాటు నిర్వహించాలని బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బిఎసి) సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు.స్పీకరు తమ్మినేని సీతారామ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఎం జగన్, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ప్రభుత్వవిప్ ప్రసాద్‌రాజు ఈ సమావేశానికి హాజరయ్యారు.సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు టిడిపి శాసనసభా ఉపపక్షనాయకుడు అచ్చెన్నాయుడు ప్రకటించారు.ఈ సమావేశంలో సిఎం జగన్ కీలకంగా మాట్లాడుతూ విపక్షనేత చంద్రబాబు నిజస్వరూపాన్ని బహిర్గతం చేసే స్కిల్‌స్కామ్‌తో సహా సభలో కూలంకషంగా చర్చ జరగాలన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియకూడదనే ఒక వ్యూహంగా టిడిపి సమావేశాలకు వస్తుందన్నారు.ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలన్నారు.అయిదు రోజుల పాటు జరిగే బిఎసి సమావేశాలు ఈ నెల 27తో ముగుస్తాయి. అయితే శని,ఆదివారాలు శాసనసభకు సెలవు ఉంటుందని బిఎసిలో ప్రకటించారు.ఈ నెల 22న శాసనసభలో ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసుపై చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు.రోజుకు రెండు చొప్పున 8 అంశాలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని నిర్ణయించారు.

# ఆధార్ ఐచ్ఛికమే

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ఆధ్వర్యంలో జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం ఈతీర్పు ఇవ్వడం అభినందనీయమని ఆ దిశగా చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ సీనియర్ వైస్ ప్రసిడెంట్ జి. నిరంజన్ భారత ఎన్నికల ముఖ్య ఎన్నికల కమీషనర్‌కు రాజీవ్ కుమార్‌కు లేఖ రాశారు. ఓటరు నమోదులో ఆధార్ తప్పనిసరికాదని ఎన్నికలకమీషన్ సుప్రీమ్ కోర్టుకు తెలిపినపుడు ఫారం 6 లోఎందుకు మార్పులు చేయడంలేదని ప్రశ్నించారు. ఐదు రాష్ట్రాలో జరిగే ఎన్నికలకు ముందుగానే సవరించిన ఫారం 6 విడుదల చేయాలని ఆయనకోరారు. దేశంలో ఇప్పటి వరకు 66,23,00,000 మంది ఆధార్‌తో అనుసంధానం చేసుకున్నారని తెలిపారు. 2022 రూల్ 26బి ప్రకారం ఆధార్ తప్పనిసరికాదని కోర్టు చెప్పిన మాటలు నిరంజన్ వివరించారు.

# కించపరిచారు..

సభలో సస్పెండ్ అయిన అనంతరం మల్కాపురం గ్రామంలో తెలుగుదేశం శాసనసభ్యులు మీడియా సమావేశం నిర్వహించారు.బాలకృష్ణ మాట్లాడుతూ ఇందుకు తగిన మూల్యం సిఎం జగన్ ప్రభుత్వం చెల్లించుకోకతప్పదన్నారు. అసెంబ్లీలో మీసం మెలేసి,తొడ కొట్టింది వైఎస్సార్సీ ఎమ్మెల్యేలేనన్నారు.తాను చేయని పనిని చేసినట్లు అసత్యాలు సృష్టించారన్నారు.స్పీకరు చేత అబద్ధాలు చెప్పించారన్నారు. టిడిపి నేతలు అచ్చెనాయుడు, పయ్యావుల్, నిమ్మల రామానాయుడు ఈ సమావేశంలో మాట్లాడారు.అసెంబ్లీ సమావేశాలకు టిడిపి ఎంఎల్ఏలు ప్రదర్శనగా తరలివచ్చారు. వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి వారంతా నివాళులర్పించారు.చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై తాము ఇచ్చిన వాయిదా తీర్మానంపై చర్చ చేపట్టాకే వేరే అంశాలపై చర్చించాలని వారు వ్యాఖ్యానించారు. అన్నట్లుగా అసెంబ్లీలో వాయిదా తీర్మానాన్ని వారు ప్రవేశపెట్టారు.

## SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:21/09/23

**DAY - SINGAM SERIES Dr No:205**
1st Prize Rs.100000/- 429924
2nd Prize Rs.7000/- 02918
3rd Prize Rs.3500/-
15042 20745 31523 43726 67232
68352 70142 75463 81413 99613
4th Prize Rs.200/-
0031 0201 0687 1251 2182 2785 3209
3509 8019 9850
5th Prize Rs.100/-
1830 1923 1996 3046 5700 7474 8061
8920 9628 9773
6th Prize Rs.50/-
0257 1937 2734 4333 5555 7704 8868
0407 2082 2806 4416 5563 7727 9140
0421 2131 2988 4447 5767 7798 9387
0518 2308 3279 4475 6265 7816 9409
0787 2433 3428 4789 6463 8091 9426
0940 2442 3521 4804 6576 8201 9678
1415 2449 3557 4809 6667 8205 9798
1455 2453 3563 4969 6749 8227 9819
1557 2462 3647 5039 6800 8250 9889
1603 2490 3898 5094 6912 8277 9921
1676 2511 4066 5282 7024 8453
1706 2554 4146 5288 7187 8466
1852 2572 4151 5380 7314 8489
1864 2669 4232 5449 7357 8531
1904 2711 4298 5497 7508 8719

**DAY - KUIL SERIES Dr No:205**
1st Prize Rs.100000/- 613400
2nd Prize Rs.7000/- 77250
3rd Prize Rs.3500/-
02456 10637 12897 15607 26013
45048 64183 79999 89788 94106
4th Prize Rs.200/-
1231 1442 1972 2207 2639 4449 5779
6212 7140 9041
5th Prize Rs.100/-
0565 1437 1745 3901 3906 4405 4884
5028 5519 8512
6th Prize Rs.50/-
0039 1416 3419 4701 6692 8135 9143
0309 1427 3423 5099 6731 8194 9420
0379 1514 3525 5274 6744 8316 9544
0435 1557 3570 5407 6799 8345 9623
0437 1749 3635 5490 6992 8387 9659
0494 1810 3719 5798 7189 8400 9721
0712 1819 3778 5930 7251 8404 9762
0769 2042 3800 6206 7494 8463 9811
0770 2139 3822 6431 7530 8585 9837
1077 2195 4202 6552 7745 8758 9868
1101 2241 4299 6600 7751 8803
1117 2341 4312 6613 7899 8865
1118 2713 4330 6630 7923 8941
1193 2871 4546 6632 8012 8957
1317 2952 4641 6664 8030 9131

## ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:21/09/23

**DAY - ROSA SERIES Dr No:205**
1st Prize Rs.100000/- 831512
2nd Prize Rs.7000/- 67438
3rd Prize Rs.3500/-
09314 22639 53041 64143 73275
84713 87936 93420 93980 99680
4th Prize Rs.200/-
1380 1508 3699 3828 4655 5440 6297
6342 7096 8062
5th Prize Rs.100/-
0750 1361 2864 3052 3861 5409 6686
7222 7952 8954
6th Prize Rs.50/-
0072 1674 2568 3657 4949 6940 8831
0105 1695 2586 3685 5284 6985 8894
0110 1858 2610 3965 5614 7020 9001
0163 1887 2641 4035 5646 7267 9018
0417 1897 2809 4056 5749 7273 9264
0419 1914 2832 4068 5902 7354 9538
0760 1939 2843 4150 5912 7502 9643
0857 2047 2904 4210 5921 7534 9719
0973 2078 2990 4252 5989 7631 9725
1072 2079 3162 4284 6104 7795 9758
1119 2118 3219 4447 6124 7865
1137 2271 3273 4646 6346 8165
1418 2355 3607 4708 6551 8199
1611 2363 3621 4757 6655 8426
1643 2389 3632 4830 6672 8772

**DAY - DEAR SERIES Dr No:205**
1st Prize Rs.100000/- 248308
2nd Prize Rs.7000/- 03394
3rd Prize Rs.3500/-
19978 21944 48642 60371 61865
83241 86060 89490 92698 95727
4th Prize Rs.200/-
0210 0214 0370 1665 1818 3257 4182
8156 8648 9320
5th Prize Rs.100/-
0495 1106 1419 1557 4508 4613 6372
7446 9392 9916
6th Prize Rs.50/-
0037 1383 2745 4669 5754 7238 8834
0055 1458 2821 4703 5898 7241 8919
0116 1714 3102 4780 5931 7292 8932
0181 1716 3365 4788 5934 7413 8974
0269 1761 3428 4844 5997 7452 9261
0349 1836 3475 4847 6341 7592 9278
0774 1875 3490 5091 6349 7667 9448
0785 1996 3498 5105 6364 7811 9514
0885 2023 3556 5175 6616 7838 9523
0890 2036 3889 5343 6689 8043 9951
0904 2256 4092 5365 6762 8249
0937 2342 4102 5390 6979 8283
0940 2454 4310 5466 7036 8565
0976 2629 4378 5483 7121 8735
0992 2687 4485 5519 7193 8820

## THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:21/09/23

**DAY - THANGAM SERIES Dr No:205**
1st Prize Rs.100000/- 513103
2nd Prize Rs.7000/- 97749
3rd Prize Rs.3500/-
00606 18124 25444 27033 31684
47587 49591 91269 95557 99672
4th Prize Rs.200/-
0784 2468 3213 3458 3826 3860 4350
5359 8242 8735
5th Prize Rs.100/-
2089 2145 2692 3282 3714 4072 4458
6300 9329 9355
6th Prize Rs.50/-
0052 1956 3378 4213 5664 6981 9136
0343 2151 3410 4232 5740 7027 9224
0356 2161 3462 4302 5920 7036 9427
0538 2223 3578 4358 6180 7211 9431
0744 2265 3672 4425 6364 7219 9487
0760 2349 3836 4543 6422 7282 9524
0893 2512 3857 4598 6485 7316 9613
1103 2566 3879 4678 6503 7608 9692
1187 2596 3881 4716 6568 7887 9771
1258 2606 3911 4926 6696 7915 9915
1291 2936 3988 5096 6717 8100
1330 3169 4071 5187 6731 8329
1575 3252 4146 5454 6760 8679
1759 3328 4184 5534 6765 8790
1813 3366 4188 5609 6951 9135

**DAY - VAIRAM SERIES Dr No:64**
1st Prize Rs.50000/- 728967
2nd Prize Rs.7000/- 06544
3rd Prize Rs.3500/-
00905 02883 16298 17224 34020
54249 75365 90452 91447 91921
4th Prize Rs.200/-
0748 1422 5159 5553 6051 6366 6693
7888 9665 9714
5th Prize Rs.100/-
0856 1066 1515 3341 3507 4095 4252
6533 9118 9996
6th Prize Rs.50/-
0087 1463 2521 4685 5784 6838 8576
0203 1465 2756 4813 5824 7140 8955
0274 1511 2789 4834 6002 7169 9222
0318 1810 2813 4835 6038 7191 9263
0384 1848 3259 4883 6043 7219 9409
0401 1985 3647 5014 6150 7274 9459
0464 1991 3655 5198 6152 7315 9593
0545 2040 3791 5236 6236 7385 9596
0648 2052 3905 5329 6305 7427 9863
0812 2079 4196 5403 6373 7468 9994
0857 2134 4313 5506 6423 7474
0925 2135 4317 5720 6549 7633
0946 2315 4358 5727 6556 7640
1132 2442 4599 5731 6593 7777
1209 2462 4628 5733 6819 8007

## NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:21/09/23

**DAY - NALLANERAM SERIES Dr No:205**
1st Prize Rs.50000/- 716344
2nd Prize Rs.7000/- 11631
3rd Prize Rs.3500/-
19696 27082 27268 29860 42993
80114 80152 84035 85409 97238
4th Prize Rs.200/-
1143 2521 2796 3191 5604 6791 8664
8974 9144 9703
5th Prize Rs.100/-
0098 3872 4721 5104 5608 5619 6855
8164 8441 9419
6th Prize Rs.50/-
0544 1997 4019 4903 6623 8182 9590
0966 2024 4095 5170 6640 8264 9633
0973 2372 4225 5211 6748 8312 9723
1070 2401 4228 5243 6786 8343 9725
1114 2511 4296 5331 6823 8443 9783
1258 2833 4339 5518 6879 8501 9829
1286 2888 4447 5601 6931 8723 9863
1355 2896 4572 5715 7203 8739 9868
1364 2927 4601 5867 7451 8934 9919
1502 2937 4624 5935 7543 8998 9996
1549 3001 4674 6008 7571 9031
1637 3040 4696 6012 7728 9087
1727 3306 4823 6214 7853 9107
1804 3729 4859 6463 7890 9448
1992 3748 4884 6551 8034 9458

**DAY - MANI SERIES Dr No:64**
1st Prize Rs.50000/- 139906
2nd Prize Rs.7000/- 04825
3rd Prize Rs.3500/-
14730 26763 28394 31277 44424
70373 74909 80501 81606 84578
4th Prize Rs.200/-
0300 2410 2942 3053 3738 4117 6617
8801 9373 9996
5th Prize Rs.100/-
2993 3248 3250 3309 3847 4022 4120
4685 7130 7407
6th Prize Rs.50/-
0073 1153 2757 4767 6037 7781 8954
0096 1448 2802 4829 6116 7803 9031
0100 1470 2833 4832 6327 7858 9045
0241 1739 2885 4920 6460 8175 9054
0290 1764 2986 5072 6477 8238 9125
0371 1812 3047 5165 6524 8266 9170
0381 1849 3201 5185 6663 8268 9206
0386 1852 3237 5257 6680 8364 9360
0414 2119 3553 5389 6878 8411 9367
0494 2148 3586 5537 7210 8522 9831
0596 2168 4402 5550 7256 8564
0756 2234 4406 5715 7374 8693
0757 2277 4518 5756 7471 8744
0824 2679 4543 5837 7560 8781
0937 2739 4750 5920 7609 8930

## KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:21/09/23

**DAY - KUMARAN SERIES Dr No:205**
1st Prize Rs.50000/- 685125
2nd Prize Rs.7000/- 83447
3rd Prize Rs.3500/-
11143 41332 50419 55178 71680
72741 85124 90149 97133 97759
4th Prize Rs.200/-
2408 2678 2936 3660 5210 5382 5705
6173 6409 9905
5th Prize Rs.100/-
3375 4206 4750 4751 4834 7091 7736
8138 8992 9497
6th Prize Rs.50/-
0119 2162 3739 4804 6221 7427 8792
0324 2259 3874 4844 6261 7732 8828
0399 2324 4078 4919 6388 7737 8885
0748 2489 4093 4942 6441 7847 9018
0880 2535 4113 4993 6583 8013 9096
1051 2581 4185 5144 6601 8018 9180
1112 2602 4238 5622 6635 8020 9241
1252 2654 4316 5660 6722 8038 9450
1298 2677 4471 5674 6794 8243 9555
1595 2877 4510 5737 6862 8274 9765
1641 2972 4514 5808 6904 8360
1704 3063 4520 5857 7039 8399
1732 3268 4554 5959 7067 8560
1853 3269 4691 6025 7335 8597
1899 3428 4753 6068 7411 8778

**DAY - VISHNU SERIES Dr No:205**
1st Prize Rs.50000/- 172716
2nd Prize Rs.7000/- 65231
3rd Prize Rs.3500/-
04821 47656 49702 50384 54488
81178 85898 88575 90734 94499
4th Prize Rs.200/-
0693 0836 1272 1308 1668 3975 8153
8206 8271 9800
5th Prize Rs.100/-
0732 1333 2341 3308 3414 3665 7745
8262 9058 9089
6th Prize Rs.50/-
0057 1799 3126 4765 6117 7422 8737
0073 1816 3213 4768 6280 7434 9050
0112 1817 3395 4869 6447 7517 9114
0390 1938 3431 4902 6485 7526 9159
0535 2070 3548 4907 6506 7628 9172
0593 2186 3600 4990 6535 7649 9174
0768 2258 3671 5030 6636 7665 9333
0858 2304 3759 5144 6677 7696 9461
0860 2350 3888 5163 6969 7743 9530
0907 2492 4278 5219 7066 7851 9669
1031 2559 4326 5368 7133 7884
1037 2630 4554 5517 7143 8090
1375 2705 4598 5592 7185 8331
1526 2826 4612 5594 7205 8541
1588 3010 4666 6017 7353 8648

## SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:21/09/23

**SWARNALAXMI SERIES Dr No:205**
1st Prize Rs.50000/- 218733
2nd Prize Rs.7000/- 53743
3rd Prize Rs.3500/-
18423 29219 31327 42729 53117
64201 64619 75300 86465 97508
4th Prize Rs.200/-
0054 0232 1891 2286 5179 5264 7268
8355 8876 9565
5th Prize Rs.100/-
1346 2446 4006 4210 5403 5514 5565
7595 8489 9582
6th Prize Rs.50/-
0045 1005 2259 3928 5231 7286 8823
0048 1088 2308 3957 5295 7399 8891
0069 1101 2592 3964 5373 7431 8905
0079 1102 2806 4249 5405 7667 8920
0167 1273 3019 4308 5624 7696 9022
0382 1491 3164 4435 5640 7715 9136
0454 1534 3185 4452 5674 7813 9231
0476 1554 3319 4457 5744 7987 9573
0505 1569 3362 4555 5866 8021 9580
0536 1613 3371 4947 6101 8136 9927
0558 1911 3411 4999 6500 8361
0583 1945 3434 5032 6961 8472
0813 1977 3437 5034 6978 8700
0817 2010 3721 5153 7249 8702
0976 2186 3827 5228 7264 8814

**DAY - LION SERIES Dr No:64**
1st Prize Rs.50000/- 241123
2nd Prize Rs.7000/- 74657
3rd Prize Rs.3500/-
17369 17552 28544 39642 41919
52926 63220 63883 85671 96371
4th Prize Rs.200/-
0124 0166 1853 2620 3311 6090 6333
8280 9465 9960
5th Prize Rs.100/-
0577 0700 3616 5779 6759 7273 8556
8658 8758 8978
6th Prize Rs.50/-
0020 1115 2840 4073 5712 7406 8876
0082 1212 3001 4171 5774 7694 8882
0085 1248 3078 4198 5869 7745 9001
0123 1352 3147 4221 5987 7773 9006
0352 1393 3342 4280 6062 7823 9230
0408 1573 3349 4292 6064 7824 9258
0739 1794 3381 4361 6092 7963 9419
0775 1902 3395 4616 6106 8017 9732
0893 1918 3408 4633 6245 8032 9942
0900 2092 3514 4755 6584 8121 9985
0943 2116 3660 4813 6616 8418
0966 2350 3813 4852 6654 8688
0984 2357 3835 4904 6798 8763
1020 2528 3910 4919 7190 8798
1097 2733 3975 5592 7257 8821

# నిరసనల హోరు

అడిగితే ఎందుకు సమాధానం చెప్పటం లేదని నిలదీశారు.. ఎందుకు బయటపెట్టడంలేదో సమాధానం చెప్పాలని టిడిపి నేతలు ప్రశ్నించారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పేరూరులో తెలుగు మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన రిలేదీక్షలో మాజీ మంత్రి పరిటాల సునీత పాల్గొన్నారు. మహిళలతో కలిసి పేరూరులో భారీ ర్యాలీ నిర్వహించారు.. చంద్రగిరి నియోజకవర్గంలో పులివర్తి నాని, సుధారెడ్డి ఆధ్వర్యంలో మహిళలు తొండవాడ నుంచి చంద్రగిరి బైపాస్ వరకు వేలాది మందితో ర్యాలీ చేపట్టారు.. కెనడాలోని సెంట్రల్ టొరంటో నగరంలో 500 మంది యువకులు నిరసన తెలిపారు.. బనగానపల్లెలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో (బంజారా, సుగాలి) రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.. కొత్తపేట నియోజకవర్గం రావులపాలెంలో బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకులు రిలేనిరాహార దీక్షల్లో కూర్చున్నారు. చంద్రబాబును అక్రమంగా కేసులో అరెస్టు చేయటాన్ని తప్పుబడుతూ ఉరితాళ్లకు వేలాడుతూ నిరసన తెలిపారు.. అనంతరం ఆంజనేయస్వామి ఆలయం వద్ద 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనకాపల్లి నియోజకవర్గం కశింకోటలో పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతుగా అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండాతో మాజీ సైనికులు నిరసన తెలిపారు. బాబుతోనే మేం అంటూ సంఘీభావం వ్యక్తం చేశారు.. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి జగన్‌రెడ్డి తూట్లు పొడుస్తున్నారని జగన్ సైకో మనస్థత్వంతో పరిశ్రమలు తరలిపోయాయని దుయ్యబట్టారు.. పెట్టుబడులు పారిపోతున్నాయని అన్నారు.. ఉద్యోగాలు లేకుండా పోయాయని విమర్శించారు. నెల్లిమర్ల దీక్షా శిబిరంలో గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా నివాళి అర్పించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగు యువత నేతలు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం తొస్సిపూడి సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తొస్సిపూడి, పందలపాక తెలుగు దేశం పార్టీ నాయకులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఆలూరు నియోజకవర్గం సిరుగుప్ప పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.. మాడుగుల నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పిజివిఆర్ రాజు ఆధ్వర్యంలో 'బాబుతో నేను' కార్య క్రమంలో భాగంగా రిలే నిరాహార దీక్ష చేపట్టారు.

కార్యక్రమలో అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగజగదీశ్వరరావు పాల్గొన్నారు.. ఒంటికాలుపై నిలబడి సూర్య నమస్కారం చేస్తూ నిరసన తెలిపారు. నంద్యాలలో చంద్రబాబును అరెస్టు చేసి ఆర్కే ఫంక్షన్ హాలు వద్ద మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, ఆమె సోదరుడు జగత్ విఖ్యాత్‌రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. బాపట్ల నియోజకవర్గం పాండురంగాపురం సముద్రతీరంలో బాపట్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి వేగేశన నరేంద్ర వర్మ, టిడిసి రాష్ట్ర కార్యదర ఇశ చింతకాలయ విజయ్ ఆధ్వర్యంలోచంద్రబాబు సైకత శిల్పానిన ఏర్పాటు చేసి బాబుకు సంఘీభావం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం నాటినిరసన కార్యక్రమాల్లో పొలిట్ బ్యూరోసభ్యుల చింతకాయల అయ్యన్నపాత్రుడు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, నక్కా ఆనంద్‌బాబు, బొండా ఉమామహేశ్వరరావు, ఎన్ఎండి ఫరూక్, కొల్లు రవీంద్ర, గుమ్మడి సంధ్యారాణి, పార్లమెంట్ అధ్యక్షుడు గుమ్మిడి సంధ్యారాణి,.కూన రవి కుమార, కిమిడి నాగార్జున, పల్లా శ్రీనివాసరావు, బి.నాగ జగదీశ్వరరావు, జ్యోతుల నవీన్, గన్ని వీరాంజనేయులు, కొనకళ్ల సత్యనారాయణ, నెట్టెం రఘురామ్, తెనాలి శ్రావణ్‌కుమార్, జివి ఆంజనేయులు, నూకసాని బాలాజీ,బికె పార్థసారథి, మల్లెల లింగారెడ్డి, గొల్లా నరసింహాయాదవ్, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, రాష్ట్ర,మండల నాయకులు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

# అందరిదృష్టి చంద్రయాన్-3పైనే

ర్చారు. ఆ దిశలో ఇప్పుడు 14 రోజుల చీకటి తర్వాత శుక్రవారం వెలుగు రానుంది. చంద్రునిపై సూర్యోదయం జరుగుతున్న వేళ మళ్లీ విక్రమ్, ప్రజ్ఞాన్‌లు రెక్కలు విప్పుకొని పనిచేస్తాయని నమ్ముతున్నారు. అంటే సౌర పలకాల పనితీరు మెరుగ్గా ఉంటే ల్యాండర్, రోవర్‌లలోని బ్యాటరీలు సక్రమంగా పనిచేస్తే ఇంకో 14 రోజుల పాటు చంద్రుని దక్షిణ ధ్రువంపై పరిశోధనలు కొనసాగుతాయి. ఇప్పటికే చంద్రయాన్-3 నుంచి విడిపోయిన విక్రమ్ ల్యాండర్, అందులో నుంచి దిగిన ప్రజ్ఞాన్ రోవర్‌లు ఆశించిన ప్రకారం పరిశోధన చేశాయి. సుమారు 100 మీటర్ల దూరం రోవర్ జాబిల్లిపై తిరిగి విలువైన సమాచారం అందజేసింది.

**ఛార్జింగ్ మొదలైందా**

భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు గురువారం చంద్ర పరిశోధనల కోసం మరోసారి ఛార్జింగ్ నింపే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా ప్రజ్ఞాన్ రోవర్‌లో ఛార్జింగ్ ఎంతమాత్రం ఉన్నది తెలుసుకున్నారు. గతంలోనే చీకటి రాకముందు ఈ రెండు పరికరాలకు ఛార్జింగ్ పెట్టినప్పటికీ మైనస్ 150 డిగ్రీల ఉష్ణోగ్రత కారణంగా అది డ్రై అయిపోయిందేమో అని ఒక అనుమానం. వాస్తవానికి మన పరిశోధన 14 రోజులే. శుక్రవారం అలా కాకుండా ఇస్రో శాస్త్రవేత్తల ఆపరేషన్ విజయవంతమైతే ఛార్జింగ్ పూర్తి చేసుకొని సోలార్ ప్యానళ్లు మళ్లీ పనిచేస్తే ఈ పరిశోధన ముందుకు సాగే అవకాశం ఉంటుందని నమ్ముతున్నారు. ఇందులో సాధ్యాసాధ్యాలు 50:50 శాతం మాత్రమేనని పలువురు శాస్త్రవేత్తలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలావుంటే జాబిల్లి దక్షిణ ధ్రువంపై పరిశోధనల కోసం శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి చంద్రయాన్-3ని ప్రయోగించారు. 42 రోజుల సుదీర్ఘ ప్రయాణం తర్వాత జాబిల్లి దక్షిణ ధ్రువంపై ఇది సాఫ్ట్ ల్యాండింగ్ కావడం దేశంలో ఇప్పటికీ చంద్రయాన్-3 విజయం ప్రజల్లో ఆనందాన్ని తీసుకురావడం.. ఈ చారిత్రక క్షణాలు భారత జాతి ఔన్నత్యాన్ని పెంచడం తెలిసిందే.

## వారం - వర్జ్యం

**22-9-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
సప్తమి మ.1.35; జ్యేష్ఠ మ.3.34
వర్జ్యం లేదు
దుర్ముహూర్తం: ఉ.8.22-9.10
మరల మ.12.24-1.12
శుభ సమయం: ఉ.6.00-7.10
రాహుకాలం: ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** వ్యూహ రచనలు చేస్తారు. పరపతిని ఉపయోగించి పనులు సానుకూలపరచుకుంటారు.

**వృషభం:** మొండివాళ్లను ఒప్పించాల్సిన బాధ్యత మీపై పడుతుంది. నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మిథునం:** పారిశ్రామికవేత్తలకు అనుకూలం. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుంది.

**కర్కాటకం:** వివాదాలను ఆదిలోనే పరిష్కరించుకుంటారు. ప్రైవేటు ఉద్యోగులకు అనుకూలం.

**సింహం:** శ్రమ అధికంగా ఉన్నప్పటికీ ఫలితాలు మెరుగ్గా ఉంటాయి. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కన్య:** బాధ్యతలు పెరుగుతాయి. చేపట్టిన కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేస్తారు. బాకీలు వసూలవుతాయి.

**తుల:** మీ స్థాయి, గౌరవం పెంపొందుతాయి. కీలక వ్యవహారాల్లో సొంత నిర్ణయాలు తీసుకోవడం మంచిది.

**వృశ్చికం:** ఆశ్చర్యకరమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి. ఆదాయ మార్గాలు కలిసి వస్తాయి.

**ధనుస్సు:** దూర ప్రాంత ప్రయాణాలకు అనుకూలమైన కాలం. పరిచయాలు, స్నేహాలు అభివృద్ధి చెందుతాయి.

**మకరం:** చిన్నపాటి ఒడుదుడుకులు ఎదురైనా పనులు పూర్తవుతాయి. దురభ్యాసాలకు దూరంగా ఉండండి.

**కుంభం:** స్పర్థలు తొలగుతాయి. విద్యార్థులకు శ్రమాధికం మీద ఫలితాలు చేతికందుతాయి.

**మీనం:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. ప్రశాంతంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమైన అఖిల ప్రియ



నిరాహారదీక్షకు కూర్చున్న భూమా అఖిల ప్రియ, జగత్‌విఖ్యాత్‌రెడ్డి, తాతిరెడ్డి తులసిరెడ్డి

## చంద్రబాబును అరెస్టు చేసిన ప్రాంతంలోనే దీక్షకు సిద్ధం, నంద్యాల్లో హైటెన్షన్

**నంద్యాల, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన ఆర్కే ఫంక్షన్‌హాల్ వద్ద మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమయ్యారు. ప్రాణాలు పోయినా ఇక్కడే ఆమరణ నిరాహారదీక్షకు కూర్చొని ప్రాణత్యాగం చేసినా చంద్రబాబును కాపాడుకుంటామని మాజీ మంత్రి అఖిలప్రియ పేర్కొన్నారు. గురువారం మాజీ మంత్రి అఖిలప్రియ యువనాయకుడు జగత్ విఖ్యాత్‌రెడ్డి, టిడిపి నాయకుడు ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డిలు అధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలు వెంటరాగ, ఆర్కే ఫంక్షన్‌హాల్ వద్ద నిరాహారదీక్షకు కూర్చున్నారు. పోలీసులు, వైఎస్సార్సీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినప్పటికి దీక్షను కొనసాగిస్తానని ఆమె తెలిపారు. పోలీసులు అడ్డుకుంటే ఎస్పీ కార్యాలయం వద్ద దీక్షలు చేపడతామని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ తెలిపారు. దీంతో నంద్యాల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది.

ఆర్‌కే ఫంక్షన్‌హాల్ వద్దకు భారీగా పోలీసులు చేరుకున్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. చంద్రబాబును అరెస్టు చేసినప్పటి నుంచి దేశంలోను ఇతర రాష్ట్రాల్లో, ప్రపంచంలోని వివిధ దేశాల్లో కూడ చంద్రబాబునాయుడుకు వస్తున్న మద్దతును చూసి వైఎస్సార్సీ నాయకుల గుండెల్లో గుబులు పుట్టిస్తుందన్నారు.

తెలుగుదేశం పార్టీ నాయకులు వాస్తవాలు మాట్లాడితే వైఎస్సార్సీ నాయకులకు ఈరోజు అసెంబ్లీలో జరిగిన సన్నివేశం చుస్తే వైఎస్సార్సీ నాయకుల్లో గుబులు రేగుతుందన్నారు. నంద్యాల, ఆళ్లగడ్డ నియోజకవర్గాలో ఒక ప్రత్యేక వర్గాన్ని కూడగట్టుకున్న మాజీ మంత్రి అఖిల ప్రియ దీక్షకు దిగడంతో ఉద్రిక్తతవాతావరణం నెలకొంది. ఆర్‌కే ఫంక్షన్‌హాల్ వద్ద పోలీసులు అధిక సంఖ్యలో గుమికూడియున్నారు. ఏ క్షణం ఏమి జరుగుతుందోనని ఉత్కంఠతో అందోళన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో హిట్లర్ పాలన కొనసాగుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చంద్రబాబుకు వస్తున్నమద్దతును చూసి అక్రమంగా అరెస్టు చేసినపాపం వైఎస్సార్సీకి చుట్టుకుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి పార్టీ 175కు 175 సీట్లు గెలుచుకుంటుందని ఆమె పేర్కొన్నారు.

నిరాహారదీక్షకు టిడిపి నాయకుల మద్దతు కూడ లభించింది. ఎన్నికలు జరిగే సమయంలో చంద్రబాబును అన్యాయంగా అక్రమంగా ఇరికించారని ఆరోపించారు. చంద్రబాబును రాజ మండ్రి సెంట్రల్ జైల్‌లో ఏదో ముప్పు సంభవించే అవకాశం ఉందని లోకేష్‌బాబు ప్రస్తావించడం అందోళన వ్యక్తం చేశారు. ప్రశాంతంగా అమరణ నిరాహారదీక్ష చేసుకోవడానికి మాను అనుమతి కావాలా అంటూ పోలీసులను ప్రశ్నించారు. భూమా అబిమానులు, టిడిపి కార్యకర్తలు వేలాదిగా తరలి రావడం పోలీసులకు కష్టభారంగా మారింది. కార్యక్రమంలో నంద్యాల భూమా అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

## పుంగనూరు, అంగళ్లు కేసుల్లో టిడిపి కార్యకర్తలకు బెయిల్

**విజయవాడ,సెప్టెంబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తూరు జిల్లా పుంగనూరు,అంగుళ్లు కేసుల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,స్థానిక నాయకులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. చిత్తూరు, మదనపల్లె.కడప జైళ్ళలో ఉన్న 79 మంది నేతలకు హైకోర్టు షరతులతో కూడిన జామీను మంజూరు చేసింది.బెయిల్‌పై విడుదలైనవారు ప్రతి మంగళవారం పోలీసు స్టేషన్‌లో హాజరు కావాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. తెలుగుదేశం పార్టీ శాసనమండలి సభ్యుడు రాంభూపాల్‌రెడ్డిని తదుపరి విచారణ వకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు తన ఉత్తర్వుల్లో ఆదేశించింది.ఇవే కేసుల్లో ముందస్తు బెయిల్‌కోసం మరో 30 మంది టిడిపి నేతలు బెయిల్‌పిటిషన్ దాఖలు చేయగా వారం దరిని తదుపరి విచారణ వరకు అరెస్ట్ చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది.

## కల్తీమద్యంపై పురందేశ్వరి సీరియస్



నరసాపురంలో గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పురందేశ్వరి

**నరసాపురం సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంటే ఇవాళ ఓ మాఫియా రాష్ట్రంగా మారిందని మద్యం మాఫియా మట్టి మాఫియా, మైనింగ్ మాఫియా, గంజాయి మాఫియాగా మారిందని ఎలాంటి అభివృద్ధి లేకపోయినా ఇవిమాత్రం బాగా అభివృద్ధి జరిగాయని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విధానాల వల్ల రాష్ట్రం అధోగతి పాలయిందని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. నరసాపురంలో గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. మద్యం వల్ల పేద ప్రజల ఇంటిదీపం ఆరిపోతోందని ఆందోళన వ్యక్తంచేసారు. దశలవారీగా మద్య నిషేదాన్నిఅమలు చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి మద్యం బాండ్‌లపై రూ.10 వేలకోట్లు తీసుకుని ఏ షరతులతో బాండ్‌లు ఇచ్చారో వెల్లడించాలని డిమాండ్‌చేసారు. రాష్ట్రంలో రోడ్లు లేవని కేంద్ర ప్రభుత్వం రూ.6 లక్షల కోట్లతో జాతీయ రహదారులను నిర్మిస్తే గ్రామీణ ప్రాంత రహదారులు ఎంత అధ్వాన్నంగావున్నాయో తెలియనిదికాదన్నారు. రోడ్లను గాలికి వదిలేసారన్నారు.

రాష్ట్రంలో అరాచకత్వం పేట్రేగిపోతుందన్నారు. 14,15 ఆర్థిక సంస్థల నిధులు గ్రామాలకు అందలేదని సర్పంచ్‌లు పెట్టుబడి పెట్టి గ్రామాల్లో పనులు చేయించి బిల్లులు రాక అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తంచేసారు. చివరకు టిటిడి బోర్డులో కూడా అన్యమతస్థులను డైరెక్టర్లుగా వేసారన్నారు. రాష్ట్రంపై రూ.10.77 లక్షల కోట్లు రుణాన్ని మిగిల్చారన్నారు. చివరకు ప్రభుత్వ ఆస్థులను తాకట్టుపెట్టారని ఎద్దేవాచేసారు. జగన్‌పాలన ఓట్లు దండుకోవడం నోట్లు నింపుకోవడంగా మారిందని ప్రజలు జగన్‌ను క్షమించరన్నారు. జిల్లా అధ్యక్షులు నారిన తాతాజి అధ్యక్షత వహించారు. రాష్ట్ర నాయకులు శ్రీనివాస వర్మ, షేక్ బాజీ, మధుకర్, పోదూరి లక్ష్మీనారాయణ, వై.మాలకొండయ్య, ఉన్నమట్ల కబర్థీ, పులపర్తి వెంకటేశ్వరరావు, శ్రీదేవి తదితరులు మాట్లాడారు. సభానంతరం పురందేశ్వరి నరసాపురం మెయిన్ మార్కెట్‌లోని మద్యం షాపును ఆకసిక్మకంగా తనిఖీచేసారు. ఉదయం నుంచి లక్ష రూపాయలు అమ్మి కేవలం రూ.700లకు బిల్లు కొట్టారని ఆమె విమర్శించారు. అనంతరం మార్కెట్ సెంటర్లో కల్తీమద్యం విక్రయాలను ఆపాలని సీసాలను రోడ్డుకు కొట్టి పగలగొట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసవర్మ, శ్రీదేవి, మహిళా నాయకురాండ్రు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ టొరాంటోలో నిరసనలు

**అమరావతి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో టిడిపి శ్రేణులు, పార్టీ అభిమానులు, పలువురు ఎన్నారైలు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. తాజాగా కెనడాలోని సెంట్రల్ టొరంటో నగరంలో 500 మందికిపైగా తెలుగువారు చంద్రబాబు అరెస్టును ఖండించారు.. అందుకు నిరసనగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలువురు అభిమానులు నాయకులు వివిధ రకాలుగా నిరసను తెలియజేశారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు.

## చంద్రబాబుకు జైలులోనే హాని తలపెట్టేలా కుట్ర -నారా లోకేష్ ట్వీట్



**అమరావతి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం సంచలన వ్యాఖ్యలతో ట్వీట్ చేశారు.. సైకో జగన్ తమ అధినేత చంద్రబాబును అక్రమ అరెస్టు చేయించి, జైలులోనే అంతం చేసేందుకే..అనే అనుమానాలు బలపడుతున్నాయని పేర్కొన్నారు.. ఆధారాలు లేని కేసులో అరెస్టు చేసి బెయిల్ రాకుండా రాజమండ్రి సెంట్రల్ జైలులోనే చంపేందుకు ప్లాన్ చేస్తున్నారని పేర్కొన్నారు.. జడ్‌ప్లస్ భద్రతలో ఉన్న ప్రతిపక్ష నేతకు జైలులో హానితలపెట్టేలా సర్కారుకుట్ర సాగుతోందన్నారు.. చంద్రబాబుకు జైలులో భద్రత లేదని, విపరీతమైన దోమలు కుడుతున్నాయని చెప్పినా జైలు అధికారులు పట్టించుకోవటం లేదనిఅన్నారు. జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ధవళేశ్వరానికి చెందిన గంజేటి వీరవెంకట సత్యనారాయణ డెంగ్యూ బారిన పడి మరణించాడని, తమఅధినేత బాబును ఇలాగే చేయాలని సైకో కుతంత్రాలు అమలుచేస్తున్నారని విమర్శించారు..తన తండ్రి చంద్రబాబుకు ఏంజరిగినా సైకో జగన్‌దే బాధ్యత ..అంటూ లోకేష్ ట్వీట్ చేశారు.

## అయ్యంకిలో భార్యభర్త భర్తల దారుణ హత్య

**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఒకే రోజు భార్యభర్తలు పగవారి చేతుల్లో హతమైన ఘటన ఉమ్మడి కృష్ణాజిల్లాలో సంచలనంగా మారింది. కృష్ణాజిల్లామొవ్వమండలం అయ్యంకిలో ఈ ఘాతుకం చోటు చేసుకుంది.వీరంకి వీరకృష్ణ, అతని భార్య వరలక్ష్మిలను వేర్వేరు ప్రదేశాల్లో గతంలో ఉన్న తగువులతో కక్ష పెంచుకుని వారి ప్రత్యర్థులు హత్యచేసి చంపారని కూచిపూడి పోలీసులు గురువారం తెలిపారు.ఈ ఇద్దరు దంపతులతో కొంత కాలం నుంచి అయినవాళ్లలోనే వైరం ఉంది.అవి ఇటీవల మరింత ముదిరాయి.అయ్యంకి పంచాయతీ కార్యాలయం వద్ద వీరంకి వీరకృష్ణ ఉండగా ఆకస్మికంగా పాత కక్షలతో ప్రత్యర్థులు మరణాయుధాలతో కిరాతకంగా నరికి చంపారు. అక్కడి సమీపంలోనే నడిరోడ్డుపైకి వరలక్ష్మినిపైకి లాక్కొనివచ్చిచంపారు. ఈ జంటహత్యలకు సంబంధించి సమగ్రసమాచారం తెలియవలసి ఉంది. ప్రాథమిక ఆధారాలను అనుసరించి వీరిపై ఎంతో కాలం నుంచి పగ పెంచుకున్నవారు హత్య లకు పాల్పడినట్లు భావిస్తున్నామని తెలిపారు. నిందితుల ఆచూకి గురించి కొన్ని క్ల్యూస్ ఉన్నాయన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కర్నూలులో విశేష పూజలందుకుంటున్న 56 అడుగుల భారీ మట్టి గణనాథుడు



**కర్నూలుకలెక్టరేట్,సెప్టెంబరు 21,ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగ సందర్భంగా కర్నూలు నగరంలో తుంగభద్ర నదితీరాన స్థానిక పెద్దమార్కెట్ సమీపంలో శ్రీ లక్ష్మినరసింహస్వామి వినాయక భక్తబృందంవారిచరే ఏర్పాటు చేసిన 56 అడుగుల భారీ మట్టి గజరాజ వినాయకుడు భక్తుల నుండి విశేష పూజలు అందుకుంటున్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద భారీ మట్టి వినాయకుడిగాను,రాయలసీమలో మొదటి అతిపెద్దమట్టి వినాయక విగ్రహంగా నెలకొల్పడం జరిగింది.గత నాలుగు సంవత్సరాలుగా 50 అడుగులతో మొదలుపెట్టి ప్రతి సంవత్సరం కొన్ని కొన్ని అడుగులు పెంచుకుంటూ ఈ సంవత్సరం 56 అడుగుల గజరాజ గణపతిగా భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నారు.ఈ 56అడుగుల విగ్రహం నిర్మించడంలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినియోగించకుండా కాలుష్యం ప్రబలకుండా పూర్తిగా మట్టితో నిర్మించడం ఈ విగ్రహం


### ఆంధ్రప్రదేశ్‌లో రెండవ అతిపెద్ద మట్టి వినాయకుడు

ప్రత్యేకత.ఈ విగ్రహం నిర్మాణం కోసం కలాకత్తా నుండి విగ్రహం తయారుచేసే పనివారు 90రోజులు రేయింబవళ్ల శ్రమతో పనిచేసి విగ్రహానికి రూపురేఖలు ఏర్పరిచి ఆధ్యాత్మికను పెంపొందించే విధంగా తయారు చేయడం జరిగింది.ఈ విగ్రహం తయారికి 10టన్నుల ఎర్రమట్టి మరియు నల్లమట్టిని ఉపయోగించడం జరిగింది.ఈ మట్టిని ప్రత్యేకంగా విగ్రహాల తయారికి ఉపయోగించే కలాకత్తా పరిసర ప్రాంతాల నుంచి తెప్పించి విగ్రహ నిర్మాణానికి ఉపయోగించడం జరిగింది.ఈ విగ్రహానికి 14 మంది కళాకారులు పాల్గొని నిర్మాణం చేయడం జరిగింది.ఇన్ని ప్రత్యేకతలు ఉన్న ఈ విగ్రహం భక్తుల నుండి విశేష పూజలందుకుంటూ కర్నూలు నగరానికి శోభయమానంగా వర్ధిల్లుతుంది.

**పర్యావరణానికి హాని కలుగరాదు : కళ్యాణ్‌కుమార్**

లక్ష్మి నరసింహస్వామి వినాయక భక్తబృందం ఈవిగ్రహం ఏర్పాటు చేయడంలో ప్రతి సంవత్సరం పాల్గొంటూ నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందని ఈ భక్తబృందం అధ్యక్షులు జి.కళ్యాణ్ కుమార్ తెలిపారు.వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతిపెద్ద భారీ మట్టి విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని ప్రభుత్వ శాఖల నుండి అన్నిరకాల అనుమతులు తీసుకుని విగ్రహం నిర్మాణం జరిగిందని తెలిపారు.

## బాపట్ల సూర్యలంక బీచ్‌లో చంద్రబాబు సైకత శిల్పం




**అమరావతి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆయనకు మద్దతుగా బాపట్ల బీచ్‌లో ఆయన సైకత చిత్రాన్ని రూపొందించారు.. అంతర్జాతీయ అవార్డు గ్రహీత బాలాజీ వరప్రసాద్ ఈచిత్రాన్ని తీర్చిద్దారు. బాపట్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రచారం కోసమే అసెంబ్లీలో బాలకృష్ణ ఓవర్‌యాక్షన్: మంత్రి రోజా



**విజయవాడ,సెప్టెంబరు21, ప్రభాతవార్త ప్రతినిధి:** హిందుపురం ఎంఎల్ఎ నందమూరి బాలకృష్ణ అసెంబ్లీ అంటే సినిమా సెట్టింగ్ అనుకుంటున్నారని పర్యాటకశాఖా మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యానించారు.ఆమె అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర పాత్రికేయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ సభా సంప్రదాయాలు తెలియని వ్యక్తి అన్నారు. ఆయన సినిమా షూటింగ్‌లో పాల్గొనడం అక్కడ పిచ్చిచేష్టలు చేయడం, ఆడ పిల్లలు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా రన్నారు. తన బావ కళ్లలో ఆనందం చూడటానికే అసెంబ్లీకి ఎప్పుడు రానివాడువచ్చి బీరాలుచేయాలని చూస్తున్నాడన్నారు. బాలకృష్ణ అసెంబ్లీలో ఓవర్‌యాక్షన్ అంతా పబ్లిసిటి కోసమేనన్నారు. అసెంబ్లీలో స్పీకరు నిజాయితీ,సహనం చూసి రెచ్చిపోయి బాలకృష్ణ వెకిలివేషాలు వేసాడన్నారు. బాలకృష్ణతోసహా తెలుగుదేశం ఎంఎల్ఏలు తమ వైఖరిని మానుకోవాలన్నారు.స్పీకరు ఏమీ అనరనే ఉద్దేశంతో వారు ఉన్మాదంతో వ్యవహరిస్తే టిడిపి సభ్యులను వదిలేది లేదన్నారు.తమకు శాసన సభపట్ల గౌరవం ఉంది కాబట్టి తాము టిడిపి సభ్యుల చేష్టలను సహించా మన్నారు.ఇక ఇదే రీతిలో కొనసాగితే వదిలిపెట్టేది లేదన్నారు.చంద్రబాబు అవినీతిపై శాసనసభలో బయట పెడతామన్నారు. చంద్రబాబును అరెస్ట్‌చేస్తే పత్తా లేకుండా పోయిన టిడిపి నేతలు, ఆయనపై ఎసిబి కోర్టులో విచారణ జరిగితేఎటు పోయారో తెలియని పరిస్థితి అన్నారు.అటువంటి నేతలు చంద్రబాబుపై అభిమానం లేకపోయిన కలరింగ్ ఇస్తున్నారన్నారు.ఈ నాయకులను లెక్క చేసేది లేదన్నారు.

# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు



## చేతిలో చర్నాకోలు, యోగదండం
### కల్పవృక్షంపై రాజమన్నార్‌గా మలయప్ప

**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** చేతిలో ఛర్నాకోలు...మరోచేతిలో యోగదండం కలిగి రాజమన్నార్ అలంకారంలో కలియుగవైకుంఠవాసుడు ఉభయదేవేరులతో కలసి కల్పవృక్షవాహనంపై భక్తులకు దర్శనమిచ్చాడు. క్షీరసాగరమధనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈ చెట్టునీడన చేరినవారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. కల్పవృక్షం వాంఛిత ఫలాలన్నిటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్పవృక్షవాహనాన్ని అదిరోహించి తిరుమాఢవీధుల్లో కలియుగప్రత్యక్షదైవం విహరించి భక్తులను కటాక్షించాడు. సప్తగిరుల్లో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీవేంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో నాలుగవ రోజు గురువారం ఉదయం శ్రీమలయప్ప స్వామి శ్రీదేవిభూదేవితో కలిసి శ్రీరాజమన్నార్ అలంకారంలో ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు,జీయ్యంగార్ల గోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చినజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి జెఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మాం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధం, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, సివిఎస్ఒ నరసింహాకిశోర్ పాల్గొన్నారు.



## సర్వభూపాలునిపై సర్వాంతర్యామి

**తిరుమల,సెప్టెంబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** సప్తశైలవాసుడు...శ్రీవేంకటేశ్వరుని సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం రాత్రి మలయప్ప ఉభయదేవేరులతో కలసి సర్వభూపాలవాహనంపై ఊరేగాడు. దేవదేవుడైన శ్రీనివాసుడు రాజాధిరాజు కావడంలో ఆశ్చర్యంలేదు. భూపాలుడు అంటే రాజుఅని, సర్వభూపాలుడు అంటే అందరురాజులు అని అర్ధం. విష్ణత్వంలేనివాడురాజుకాలేదు. రాజులందరూ భగవంధంశంకలవారే. తూర్పుదిక్కుకు ఇంద్రుడు, ఆగ్నేయానికి అగ్ని, దక్షిణాదికి యముడు, నైరుతికి నిర్రృతి, పశ్చిమానికి వరుణుడు, వాయువ్యానికి వాయువు, ఉత్తరానికి కుబేరుడు, ఈశాన్యానికి పరమేశ్వరుడు, అష్టదిక్పాలుకులై విరాజిల్లుతున్నారు. ఈ దిక్పాలకులందరూ స్వామిని సుప్రభాతసేవలో సేవిస్తారని అణ్ణన్‌స్వామి తెలిపారు. సర్వభూపాల వాహనాన్ని వీక్షిస్తే భక్తకోటికి తగిన రాజ్యసుఖప్రాప్తి తప్పక కలుగుతుందని ప్రాశస్త్యం. స్వామివారి వాహనసేవలో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.



## గోవిందుడికి నేడే గరుడసేవ!
### రాత్రి 7గంటలకు వాహనం ప్రారంభం
### 48 గంటల ముందే నిండిన కొండ

**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరుల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరునికి జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత కమనీయమైన,ప్రాధాన్యతవున్న ఐదవరోజు రాత్రి గరుడవాహనసేవ నేడు మాఢవీధుల్లో సాగనుంది. రాత్రి 7గంటలకు వాహనమండపం వద్ద నుండి ఈ గరుడవాహనసేవ మొదలవుతుంది. ఆలయమాఢవీధుల్లోని గ్యాలరీల్లో 2.10లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లుచేశారు. పెరటాసి మాసం మొదలవడం.....శుక్ర,శని,ఆదివారాలు వరుసగా సెలవులు రావడంతో గురువారం మధ్యాహ్నానికే భారీగా చేరిన తమిళ భక్తులతో తిరుమల భక్తజన సంద్రంగా మారిపోయింది. ఈ సారి బ్రహ్మోత్సవాలకు అదనంగా గ్యాలరీల్లో భక్తులను వాహనం వద్దకు అనుమతించేలా ఏర్పాట్లుచేశారు. వాహనం మొదలై దక్షిణమాఢవీధికి చేరుకుంటే తూర్పు మాఢవీధిలోని భక్తులను ఖాళీచేయించి ఆ గ్యాలరీల్లోకి భర్తీచేసేలా చర్యలు తీసుకున్నారు. అశేషభక్తు లను దృష్టిలో ఉంచుకుని నాలుగుమాఢవీధుల్లో అధునాతన మరుగుదొడ్లు అందుబాటులో వుంచారు. నేటి ఉదయం 11గంటల నుండే భక్తులు గ్యాలరీల్లోకి చేరుకుని దాదాపు 10గంటల సమయం వేచివుండనున్నారు. నిరంతరాయంగా భక్తులకు సాంబారన్నం, పెరుగన్నం, బిస్మిల్లాబాత్, సాయంత్రం సుండలు, తదితర అన్నప్రసాదాలు,తాగునీరు, మజ్జిగ అందించేలా శ్రీవారి సేవకులు, టిటిడి అధికారులను నియమించారు. ప్రతిగ్యాలరీలో శ్రీవారి సేవకులు,పారిశుధ్య సిబ్బంది అన్నప్రసాదం సిబ్బంది వుంటారు.తిరుమలలో 10వేలవాహనాలుమించితే అలిపిరిలో నిలిపివేసి పార్కింగ్‌ప్రదేశాలకు పంపుతారు.

## గరుడాద్రివాసుడికి అందిన గొడుగులు



### నేడు గరుడవాహనానికి అలంకరణ

**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండలస్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో నేటిరాత్రికి నిర్వహించే గరుడవాహనసేవకు వినియోగించేందుకు అవసరమెన నూతన గొడుగులు గురువారం ఉదయం తిరుమలకుచేరాయి. చెన్నైనుంచి కాలినడకన ట్రస్టు సభ్యులు తీసుకువచ్చిన ఈ 11గొడుగుల్లో 2గొడుగులను తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారికి సమర్పించగా మరో 9గొడుగులను వెంకన్నకు అందజేశారు. ఆనవాయితీ ప్రకారం గొడుగులను చెన్నైలోని హిందూధర్మార్థసమితి నిర్వాహకులు ఊరేగింపుగా తీసుకువచ్చారు. సమితి ట్రస్టీఆర్ఆర్ గోపాల్‌జీ ఆధ్వర్యంలో తిరుమలకు చేరుకున్న గొడుగులను టిటిడి అధికారులు మంగళవాయిద్యాల నడుమ,పూజలుచేసి స్వీకరించారు. అక్కడ నుండి ఈ గొడుగులను ఆలయం ముందు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.


CSB Bank
Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 30th September 2023 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 20-09-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | JAGGAMPETA | BASWANA NARENDRA KUMAR | 7501901 | 1 | 106847.03 | 23.9 |
| 2 | UPPADA | MUPPIDI NANI NIRMALA VIJAYA KUMAR | 4555891 | 1 | 304220.14 | 68 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

EAST GODAVARI | 22 September2023

వార్త

శత్రువులోని మంచిని, మిత్రుడిలోని చెడును సమదృష్టితో చూడగలవాడు మహాత్ముడు.

-కన్ఫూషియస్

# ప్రజారోగ్యంతో ఎన్నాళ్లీ చెలగాటం?

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే ఆశయ లక్ష్యసాధన కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఎన్నో లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు.ముఖ్యంగా దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యవ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేది ఇప్పటికీ కనుచూపు మేరలో కన్పించడం లేదు.ఇన్నేళ్ల తర్వాత కూడా దాదాపు నలభైకోట్ల మందికిపైగా అత్యవసర మందులు భారత్‌లో అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా దేశంలో దిగువ, మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చులో దాదాపు డెబ్భైశాతంపైగా మందుల కొనుగోళ్లకే ఖర్చు చేస్తున్నారు. ఇటీవల కాలంలో అరవైఏళ్లు దాటిన వారికి వైద్య ఖర్చు అంచనాకు మించి పెరిగిపోయింది. ఈ మందుల్లో నాసిరకం,నకిలీవి కూడా ప్రజారోగ్యాన్ని పతనంఅంచుకు తీసుకుపోతున్నాయని, దేశంలోదాదాపు ఇరవైఐదువేల రకాలకు పైగా మందులు నమోదై ఉంటే అందుకు రెట్టింపు స్థాయిలో అనధికారికంగా నకిలీ, నాసిరకం మందులు చెలామణి అవుతున్నాయి. భారతదేశంలో నకిలీ మందుల వ్యాపారం విలువ దాదాపు పదిహేనువేల కోట్ల రూపాయలకు పైగా ఉండవచ్చునని అంచనా. ప్రజారోగ్యానికి తూట్లు పొడుస్తున్న ఈ నకిలీ మందులను మార్కెట్లోకి ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లోప్రామాణికత దెబ్బతీయడం వల్ల చోటు చేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. గతంలో ఒకసారి ముంబాయిలోని ఒక ఆస్పత్రిలో మానిటాల్ అనే మెదడువాపునకు వాడే మందులో కల్తీ జరగడంతో ఏకంగా పధ్నాలుగు మంది మరణించారు. అప్పట్లో దేశంలో పెద్దఎత్తున నిరసనలు, ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి నుండిదిగువ స్థాయి వరకు ఆరోగ్య ఔషధి విభాగాల్లో లొసుగులను, వైఫల్యాలను, అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ఆ ప్రతిపాదనలు, సిఫారసులను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల జరిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీ పరీక్షల మీద పరీక్షలు చేయించి ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దీంతో ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నారు.అసలు వైద్యం, ఆరోగ్యం విషయంలో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మొన్న కరోనా విజృంభించిన తరుణంలో భారతదేశ ఆరోగ్యవ్యవస్థ ఎంత అస్తవ్యస్తంగా ఉందో బలహీనంగా ఉందో బయటపడింది.మందులు, డాక్టర్లు అటుంచికనీసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా లేదనే విషయం వెలుగుచూసింది. దాహం వేసినప్పుడు బావి తవ్వుకున్నట్లు కరోనా విజృంభించి వేలాది మందిని అస్వస్థతపాలు చేసిన తర్వాత కానీ పాలకులు కళ్లుతెరువలేదు. దేశవ్యాప్తంగా దారిద్ర్య రేఖకు దిగువనున్న కోట్లాది బడుగు వర్గాల కుటుంబాలకు వైద్యం ఇప్పటికీ అందుబాటులో లేదనే చెప్పొచ్చు. గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ మందులు ఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలో లేరు. కనీసం ఈ మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్నచిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు.అర్హతలేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. పరిస్థితి అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే విషయం.ప్రపంచఆరోగ్య సంస్థ గతంలో విడుదల చేసిన నివేదిక ప్రకారం అల్లోపతి వైద్యంచేసేవారిలో యాభైశాతానికిపైగా ఎటువంటి విద్యార్హతలు లేవని బయటపడింది.అలాగే వైద్యులుగా చెలామణి అవుతున్నవారిలో 18.8శాతం మందికి మాత్రమే అర్హత ఉన్నట్లు వెలుగుచూసింది.అలాగే అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం,యునాని, సిద్ధ,యోగా విధానాల్లో వైద్యులతో కలిపి భారత్‌లో లక్షమంది జనాభాకు కేవలం 80మంది మాత్రమే ఉన్నారు.వారిలో సంబంధిత పట్టా కలిగినవారు లక్షకు 36మంది మాత్రమే. రోగుల నిష్పత్తి ప్రతి వెయ్యిమంది రోగులకు ఒక డాక్టర్ ఉండాలి. కానీ భారత్‌లో లక్షాపద హారు వేల డెబ్భైనాలుగు మందికి ఒక డాక్టరు ఉన్నట్లు అంచనా.యేటా దాదాపు లక్షకుపైగా ఎంబిబిఎస్ పట్టాతో బయటకు వస్తున్నా అధికశాతం ప్రైవేట్ వైద్యకళాశాలలో చదివినవారే.భారీగా పెరిగిన రుసుములు, ఇతర ఖర్చులుపెట్టి డిగ్రీలు పొందినవారు ప్రభుత్వరంగంలో కానీ ముఖ్యంగా గ్రామీణప్రాంతాల్లో పనిచేయడానికి ఇష్టపడడం లేదు. ఏదోరకంగా విదేశాలకువెళ్లి తమ ప్రావీణ్యతను, చదువులను మరింతగా పెంచుకొని అక్కడి ప్రజలకు సేవ చేయడానికి ఆరాటపడుతున్నారు. వైద్యనిపుణులకు ఆ దేశాలు అందించిన సదుపాయాలు, జీతభత్యాలు భారత్‌లో సమకూర్చకపోవడమే ప్రధానకారణం.ఆకోణంలో చర్యలు తీసుకునేందుకు కేంద్రపాలకులు ఒక నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించి ఆచరించేదిశగా అడుగులువేయాలి.వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు,కలుషితనీరు,ఆహారంలాంటి సమస్యలు ప్రజారోగ్యాన్ని చుట్టుముట్టి రకరకాలరోగాలతో దాడిచేస్తున్నాయి. భవిష్యత్‌లో అత్యంత క్లిష్టపరిస్థితులు ఏర్పడబోతున్నట్లు వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు.పాలకులు గత అనుభవాలతోనైనా పాఠాలునేర్చుకొని ప్రజారోగ్యంఎదుర్కోబోతున్నసవాళ్లకు అనుగుణంగా సమయాత్తంకావాల్సిన తరుణమిది.

ఈ ప్రపంచంలో రోత పుట్టించే దుర్మార్గాలు ఎక్కువగా మాటల మూలంగానే జనిస్తాయి.



బర్క్

నీ తప్పులను, నీ తెలివితక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.



జాన్ రస్కిన్

# ప్రజావాక్కు



### చేనేతకు పూర్వవైభవం కల్పించాలి

మనపూర్వీకులు ఎక్కువగా ఖాదీ ధరించడానికి మొగ్గుచూపేవారు. అందుకే చేనేత కార్మికుల జీవితాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగిపోయేవి. ఒకనాటి మన జాతిపిత మహాత్ముడి పిలుపుతో అప్పటి ప్రజానీకం ఖాదీ ధరించడాన్ని ఒక హుందాగా, రాజసంగా భావించడమే కాక అది అంచెలంచెల దేశభక్తికి ఒక చిహ్నంగా భావించేవారు. కానీ కాలక్రమేణా అనేక రకాల ఫ్యాషన్ దుస్తులు రంగప్రవేశం చేయడంతో ఖాదీ బట్టలకు ఉన్న ప్రాధాన్యత క్రమక్రమంగా తగ్గుతూ వచ్చింది. దీంతో ఒక్కసారిగా చేనేత కార్మికుల జీవితాలు అస్తవ్యస్తంగా తయారై చివరకు వారిఉనికే ప్రశ్నార్థకంగామారే దౌర్భాగ్య పరిస్థితి దాపురించింది. ఏదిఏమైనాచేనేతరంగానికి తిరిగి పూర్వపు వైభవాన్ని తీసుకువచ్చేలా ప్రయత్నాలు ప్రారంభించాలి.

-బి. మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### దసరా కానుక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించాలని నిర్ణయించింది. కేంద్ర విద్యాశాఖ ఇటీవల చేసిన సర్వేలో 30శాతానికి పైగా విద్యార్థులు పొద్దున ఏమి తినకుండానే బడులకు వెళ్తున్నారని వెల్లడించింది.చాలాగ్రామాల్లో ప్రజలందరూ ఉదయాన్నే వ్యవసాయ పనుల నిమిత్తం వేకువ జామునే వెళ్తుంటారు. అందువల్ల పాఠశాలలకు వెళ్లే తమ పిల్లలకివండిపెట్టే వీలుండదు.కావునా వారందరూ మధ్యాహ్న భోజనమే తింటున్నారు. ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం అల్పాహారంపేరుతో వచ్చే దసరాపండగ నుంచి ఈ పథకాన్ని అమలు చేయడానికి జీవో జారీ చేసింది.

-ఎన్.శ్లోకారెడ్డి, హైదరాబాద్

### నిరుత్సాహపరచిన బిల్లు

ఎంతోకాలంగా ఔషధ పరిశ్రమవారు ప్రజారోగ్యరంగ కార్యకర్తలు, దేశ ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూసిన జనవిశ్వాస్ బిల్లు పార్లమెంటులో ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదం పొందింది. కాగా ఈ బిల్లు మొత్తం మీద నిరాశనే మిగిల్చిందని చెప్పాలి.గత కొన్నేళ్లుగా 1094నాటి డ్రగ్స్ అండ్ ఫార్మసీ చట్టంలోని అనేక లొసుగుల కారణంగా దేశంలో కల్తీ మందులు, నాసిరకం ఔషధాల తయారీకి దారి తీస్తోంది. ఈ నేపథ్యంలో అటువంటి ప్రవృత్తికి అడ్డుకట్ట వేస్తుందనుకున్న సదరు బిల్లు మొత్తం మీద నిరుత్సాహపరచింది.

-కె.రామారావు, నల్గొండజిల్లా

### ప్రపంచ దృష్టికి కెనడా ఆగడాలు

భారత్‌ను లక్ష్యంగా చేసుకొని కెనడా చేస్తున్న ఆగడాలను మన దేశం ప్రపంచదేశాల దృష్టికి తీసుకువెళ్లాలి. కెనడాలో తలదాచుకుంటూ మనదేశంలో నేరాలకు దిగుతున్న ఖలిస్తానీ మాఫియా ముఠాలకు అడ్డుకట్టవేయాలి. అందుకు కెనడాను దౌత్యపరంగా ఒంటరిని చేయాలి. ఇందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రత్యేక చొరవ చూపాలి. ఇటీవల కాలంలో ఖలిస్తానీ ఉద్యమకారుల పోకడలు ఆందోళనకరంగా ఉంటున్నాయి. భారతీయ పౌరులు, భారత కార్యాలయాలు, దేవాలయాలను కేంద్రంగా చేసుకొని ఆగడాలు సృష్టిస్తున్నారు. కెనడాలో ఉంటున్న దాదాపు 14 లక్షల మంది భారతీయులు రక్షణ బాధ్యత కెనడా ప్రభుత్వానిదే. కెనడా వెళ్లిన భారతీయుల్లో అధిక శాతం విద్య, ఉపాధికి వెళ్లినవారే. దౌత్యసంబంధాలు మెరుగుపడే వరకు కెనడాలో ఉంటున్న భారతీయులు అప్రమత్తంగా ఉండాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రాధాన్యత కల్పించాలి

గత దశాబ్దకాలానికిపైగా భారతదేశంలోమహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్‌లను కలి ్పంచాలని ప్రయత్నాలు చేస్తూ చేసిన పోరాటానికి ఎట్టకేలకు కేంద్రప్రభుత్వం ఈబిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదం తెలపడానికి నిర్ణయం తీసుకోవడం హర్షణీయం. ఇక ఈ బిల్లు పార్లమెంట్‌లో పాసయ్యి అది చట్టరూపం దాల్చనుంది. దీనివల్ల అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలు పోటీచేయడానికి అవకాశంలభిస్తుంది. తద్వారా వీరుకూడా రాజకీయాల్లో రాణించవచ్చు. మనదేశ రాజకీయాల్లో ఆడవాళ్ల సంఖ్య కాలక్రమేణా తగ్గుతూ వస్తోంది. దీనివల్ల వీరు ఎన్నికల్లో పోటీ చేసి రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు. కావునా ఈబిల్లు త్వరగా ఆమోదం పొంది వీలైనంత తొందరగా అమలు చేసే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి.

-కె.లిఖిత, కొండాపూర్, జనగామ జిల్లా

### వృద్ధులపై దయ చూపాలి

రాష్ట్రంలో వృద్ధులకు కలిగే ఇబ్బందులు సచివాలయం సిబ్బంది తొలగించాలి. ఒక వృద్ధునికి వయసు 60 సంవత్సరాలు దాటే ఉంది.అయితే అతనికి ఆధార్ కార్డులో 59 సంవత్సరాలు అని ఉంది.అందుకే నీకు వృద్ధాప్యపింఛన్ రాదని సచివాలయం సిబ్బంది,వాలంటీర్ అంటున్నారు. సచివాలయం, వాలంటీర్లు తప్పుకాదు. ఇటువంటి పరిస్థితుల్లో మెడికల్ ఆఫీసర్, తహశీల్దార్ల వద్ద వయసు నిర్ధారించే పత్రాలు ఇవ్వాలని ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జి.ఓ.ను జారీ చేసి నకళ్లు పంపాలి.

-ఎస్. శ్రీనివాసరాజు, విజయనగరం జిల్లా

# ఆమోదించినా, మహిళాబిల్లు ఆలస్యమే!

**మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమో దం పొందడంతోనే మహిళల సమస్యలు పరిష్కారమైనట్లు కాదు. అది ఒక డిమాండ్‌ను సాధించుకోవడం మాత్రమే. నేటి భారత అర్థభూస్వామ్య వ్యవస్థలో స్త్రీ విలాస వస్తువుగా, పిల్లలను కనేం దుకు మాత్రమే చూడబడుతున్నది. భారత పవిత్ర రాజ్యాంగంలో స్త్రీ, పురుష సమానత్వం గురించి చెప్పినా అది ఎక్కడా అమలు జరగడం లేదు. అన్నిట్లోనూ వివక్షకు గురవుతున్నారు. పురుషాధి క్యత కొనసాగుతూనే ఉంది. అర్థభూస్వామ్య సంస్కృతి, సామ్రా జ్యవాద విషసంస్కృతి, దోపిడీ పీడనల నుండి బయటపడినప్పు డే స్త్రీ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అది నూతన ప్రజా తంత్ర వ్యవస్థ ఏర్పాటు ద్వారానే సాధ్యమవుతుంది. అందుకు మహిళలందరూ ఉద్యమించాలి.**

బొల్లిముంత సాంబశివరావు

త్వరలో పార్లమెంటుకు జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో పార్లమెంట్, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టింది. బిల్లుపై చర్చ జరుగుతుందని ప్రకటించింది. ఈ బిల్లు ఎన్డీయే ప్రభుత్వానికి మహిళల ఎడల,వారి హక్కుల ఎడల గౌరవానికి నిదర్శనంగా పేర్కొన్నది. ఈ బిల్లు మహిళల కోసమా లేక ఎన్నికల కోసమా అన్నది ప్రజల మనస్సుల్లో ఉన్న అనుమానం. అందుకు ఈ బిల్లు చట్టంగా మారిన వెంటనే అమలుకు నోచుకోకపోవటమే. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు అన్న నినాదం వలస పాలనలోనే ముందుకు వచ్చింది. ఉమెన్స్ ఇండియా అసోసియేషన్, ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఇండియా సంఘాలు మహిళల ఓటు హక్కు కోసం డిమాండ్ చేస్తే అదే క్రమంలో కొన్ని సంఘాలు మహిళలకు మాత్రమే కొన్ని సీట్లు ఉండాలని డిమాండ్ చేయగా దాన్ని వ్యతిరేకించాయి. అయినా వలస ప్రభుత్వం 1935లో భారత ప్రభుత్వ చట్టం ప్రొవిన్షియల్ లెజిస్లేచర్లలో 41 రిజర్వ్ సీట్లు, సెంటర్ లెజిస్లేచర్లలో పరిమిత రిజర్వేషన్లు మహిళలకు కల్పించడం జరిగింది. దీని ద్వారా సంపన్న కుటుంబాలను సంతోషపెట్టి వారి మద్దతు పొందటం కోసం వలస పాలకుల నిర్ణయంగా ఉంది. వీటిలో సంపన్న కుటుంబాల మహిళలే సభ్యులుగా ఉంటారు. అధికార మార్పిడికి ముందు తర్వాత కూడా మహిళలకు చట్టసభల్లో ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించాలని ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది. నిరంతరం విప్లవ పార్టీలు, వామపక్ష పార్టీలు మహిళా రిజర్వేషన్ల గురించి డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. 2022 ప్రపంచ ఆర్థిక ఫోరం నివేదిక ప్రకారం ప్రపంచంలోని లింగ సమానత్వ సూచిలో భారతదేశం 146 దేశాల్లో 135వ స్థానంలో ఉంది. ఇందుకు నాలుగు ప్రధానాంశాలను పేర్కొన్నది. ఆర్థిక భాగస్వామ్యంలో 143వ స్థానంలో, రాజకీయ సాధికారిత అధికారంలో 48వ స్థానం, విద్యాభ్యాసంలో 107వస్థానంలో, వైద్యరంగంలో 146వ స్థానంలో ఉంది. స్త్రీ, పురుష సమానత్వంలోని పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, నేపాల్ భారతదేశం కన్నా ముందు ఉన్నాయి. భారతదేశంలో లోక్‌సభ స్థానాలు 543. ప్రస్తుతం లోక్‌సభలో 81మంది, రాజ్యసభలో 29 మంది మహిళా సభ్యులు ఉన్నారు. అన్ని రాష్ట్రాల అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలు ఎనిమిది శాతంలోపు ఉన్నారు. 2022 లెక్కల ప్రకారం అమెరికా, ఐరోపా, సహారా ఎడారికి దక్షిణాన ఉండే సబ్ సహారా ఆఫ్రికా ప్రాంతాల్లో జాతీయ పార్లమెంట్‌లో, ప్రపంచ సగటు 26.2 శాతం కన్నా మహిళలు ఎక్కువ ఉన్నారు. నేపాల్‌లో 34 శాతం, బంగ్లాదేశ్ 21 శాతం, పాకిస్థాన్ 20 శాతం, భూటాన్‌లో 17 శాతంతో మహిళా ప్రాతినిధ్యంలో భారతదేశం కన్నా మెరుగ్గా ఉన్నాయి.భారతదేశం జనాభాలో 48 శాతం ఉంటే పార్లమెంట్‌లో వారి శాతం 11కాగా, 52శాతం ఉన్న పురుషుల ప్రాతినిధ్యం 89శాతంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా జాతీయ పార్లమెంట్‌లో మహిళల ప్రాతినిధ్య విషయంలో 1998లో భారతదేశం 95వ స్థానంలో ఉండగా, 2021 నాటికి 148స్థానానికి దిగజారింది. మార్గరెట్ అల్వా నేతృత్వంలోని కమిటీ 1988లో




మహిళా హక్కుల కోసం నివేదిక రూపొందించింది. అందులో అందరికీ ఒకే చట్టం, మహిళల ఆస్తులు, చట్టసభల్లో సీట్లు, లింగ నిర్ధారణ, వరకట్న వేధింపులు వంటి 353 సూచనలు ఉన్నాయి. భారత రాజ్యాంగంలోని 73,73 చట్టాల సవరణ ద్వారా గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల మున్సిపల్ కార్పొరేషన్లలో మూడవ వంతు సీట్లు కేటాయింపులు జరిగాయి. మహిళా సంఘాలు, ప్రజాతంత్ర వాదులు, కమ్యూనిస్టులు మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని నిరంతరం ఆందోళన చేస్తూనే ఉన్నారు.ఈ క్రమంలో 1996లో భారత పార్లమెంట్‌లో ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టబడింది. ఈ బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి. ఆర్థికంగా వెనుకబడిన కులాలకు వారి జనాభాను బట్టి సబ్ కోటా ఉండాలని డిమాండ్ చేశాయి. ఫలితంగా బిల్లు ఆమోదం పొందలేదు. 1998, 1999లో కూడా రాజ్యాంగ సవరణ ద్వారా లోక్‌సభలో మహిళలకు మూడింట ఒకవంతు సీట్లు కేటాయించాలనే ఉద్దేశంతో బిల్లులు ప్రవేశపెట్టబడ్డాయి. 108వ రాజ్యాంగ సవరణ బిల్లులో పార్లమెంట్, అసెంబ్లీలో మూడవంతు సీట్లు మహిళలకు కేటాయించాలని, షెడ్యూల్ కులాలు, తెగలకు కేటాయించిన రిజర్వు స్థానాల్లో కూడా ఆవర్గాలకు చెందిన మహిళలకు మూడవ వంతు సీట్లు కేటాయించాలని ఆ బిల్లులో పేర్కొన్నారు. 2010లో యూపిఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును రాజ్యసభ ఆమోదించింది.పార్లమెంట్‌లో వ్యతిరేకత వ్యక్తం కావడంతో బిల్లు ఆమోదం పొందలేదు. 2014 సాధారణ ఎన్నికల సందర్భంగా బిజెపి నాయకత్వాన ఏర్పడిన ఎన్డీయే కూటమి తన ఎన్నికల ప్రణాళికలో పార్లమెంట్, అసెంబ్లీల్లో మహిళలకు రిజర్వేషన్లు 33 శాతం నుంచి 50 శాతంగా ప్రకటించింది. మోడీ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలకుపైగా ఎందరు డిమాండ్ చేసినా మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి నోరు మెదపలేదు. కొద్ది రోజుల క్రితం జరిగిన పార్లమెట్ సమావేశాల్లో బిల్లు గురించిన ఊసేలేదు. సమావేశాలు ముగిసిన తర్వాత హఠాత్తుగా ప్రత్యేక పార్లమెంట్ సమావేశం జరిపి మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడానికి కారణమేమిటి? 1996లో ప్రారంభమైన మహిళా రిజర్వేషన్ ప్రక్రియ 27 సంవత్సరాల తర్వాత పార్లమెంట్ ఆమోదం పొందడం పాలకుల చిత్తశుద్ధిని ప్రశ్నిస్తున్నది. బిల్లులో మైనార్టీలకు, ఒబిసిలకు ప్రత్యేక రిజర్వేషన్లు లేకపోవడంతో ప్రతిపక్షాలు విమర్శించాయి. బిజెపి,కాంగ్రెస్ పార్టీలు మహిళా బిల్లును తమతమ ఖాతాల్లో వేసుకుని లబ్ధిపొందడానికి పోటీపడ్డాయి. బిల్లు ఆమోదం పొందినా వెంటనే అమలు సాధ్యం కాదని ప్రభుత్వం ప్రకటించింది. ఎన్నికలు అయిన తర్వాతే బిల్లు అమలు ఎప్పటి నుంచి ఎలా అమలు జరిగేది ప్రకటిస్తామని చెప్పింది. అవసరమైతే బిల్లులో మార్పులు చేస్తామని పేర్కొంది.ఈ నిర్ణయం ఆందోళనకరమైంది. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఎన్డీయే కూటమి రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేస్తుందన్న నమ్మకం లేదు. వ్యవసాయ మూడు చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించినా, దొడ్డిదారిన ఆచరణలో పెడుతున్నది. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందడంతోనే మహిళల సమస్యలు పరిష్కారమైనట్లు కాదు. అది ఒక డిమాండ్‌ను సాధించుకోవడం మాత్రమే. నేటి భారత అర్థభూస్వామ్య వ్యవస్థలో స్త్రీ విలాస వస్తువుగా, పిల్లలను కనేందుకు మాత్రమే చూడబడుతున్నది. భారత పవిత్ర రాజ్యాంగంలో స్త్రీ, పురుష సమానత్వం గురించి చెప్పినా అది ఎక్కడా అమలు జరగడం లేదు. అన్నిట్లోనూ వివక్షకు గురవుతున్నారు. పురుషాధిక్యత కొనసాగుతూనే ఉంది. అర్థభూస్వామ్య సంస్కృతి, సామ్రాజ్యవాద విషసంస్కృతి, దోపిడీ పీడనల నుండి బయటపడినప్పుడే స్త్రీ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అది నూతన ప్రజాతంత్ర వ్యవస్థ ఏర్పాటు ద్వారానే సాధ్యమవుతుంది. అందుకు మహిళలందరూ ఉద్యమించాలి. ●

# షాపింగ్ మాల్స్‌తో చిరువ్యాపారుల బతుకులు వెలవెల

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

ఇటీవలకాలంలో మహానగరాలతోపాటు జిల్లాస్థాయి పట్టణాలలో కూడా షాపింగ్ మాల్స్ అనేకం వివిధ బ్రాంచీలతో విస్తరిస్తున్నాయి. దీనికితోడు ఇంటర్నెట్ సర్వీస్‌ల విస్తరణ పెరగడంతో బహుళజాతి సంస్థలు రంగప్రవేశం చేశాయి. ఇవి ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో వినియోగదారుల అవసరాలు తీర్చడానికి రీటైల్ రంగంలో అడుగుపెట్టాయి. క్రమంగా నానాటికీ విస్తరిస్తూ లక్షల మిలియన్ చదరపు అడుగులతో ఈ షాపింగ్ మాల్స్ పెద్ద,పెద్ద అడుగులతో విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా షాపింగ్ మాల్స్‌కు ఎనలేని డిమాండ్ పెరుగుతుంది. వీటి పెరుగుదలకు అడ్వర్‌టైజ్‌మెంట్ సంస్థల యాడ్స్, హోర్డింగ్‌లు, టివి ప్రకటనలు, వివిధ సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఆన్‌లైన్ వ్యాపార ప్రకటనలు ఇతోధికంగా తోడ్పడుతున్నాయి. మనదేశంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా ఈ షాపింగ్ మాల్స్ కల్చర్ కూడా బాగా పెరుగుతుంది. వీటిని ఏర్పాటు చేయడానికి జాతీయ, అంతర్జాతీయసంస్థలు పోటీలు పడుతున్నాయి. 2027నాటికి మనదేశంలో ఏడు మెట్రోనగరాల్లో షాపింగ్ మాల్స్‌కు డిమాండ్ 43 శాతం వరకు పెరిగే అవకాశం ఉన్నదని జోన్స్‌లాంగ్ లా సేల్ (జెఎల్ఎల్) ఇండియా తాజాగా వెల్లడించింది. ప్రస్తుతం ఢిల్లీ, ముంబాయి, పూణె, బెంగళూరు, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్ నగరాల్లో ప్రస్తుతం 89 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ ఉన్నాయి. వచ్చే ఐదేళ్లలో కొత్తగా మరో 38 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ అందుబాటులోకి రానున్నాయి. వీటిలో దేశరాజధాని ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లోనే 28 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ ప్రస్తుతం అందుబాటులో ఉంది. కాగా 2027 నాటికి కొత్తగా మరో 11.6 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో మాల్స్ రాబోతున్నాయని పేర్కొంది. అలాగే బెంగళూరులో 4.97 మిలియన్ చదరపు అడుగులు, చెన్నైలో 6.23 చదరపు అడుగులు, హైదరాబాద్‌లో 5.48 మిలియన్ చదరపు అడుగులు, కోల్‌కతాలో 2.98 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో మాల్స్ రాబోతున్నాయని పేర్కొంది. అలాగే ఆర్థిక రాజధాని ముంబైలో 2.5 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ రానున్నాయి. అలాగే పూణేలో కూడా 2.32 మిగిలిన చదరపు అడుగుల్లో ఏర్పాటు చేయబోతున్నారు. ఇలా దేశీయ రిటైల్‌రంగం దినదినాభివృద్ధిని నమోదు చేసుకుంటూ ముఖ్యంగా కస్టమర్లకు నూతన షాపింగ్ అనుభవం కల్పిం



చడానికి యజమానులు ప్రత్యేకదృష్టిని సారిస్తున్నారని జెఎల్ఎల్ పేర్కొన్నారు. అయితే పాశ్చాత్యీకరణ, నగరీకరణ విస్తరణతో ఈ షాపింగ్ మాల్స్‌సంఖ్య విపరీతంగా పెరుగుతున్నాయి. మొదట్లో మహానగరాల్లో కార్పొరేట్ నగర పరిధిలో స్థాపించబడి సమాజంలో ఆర్థికంగా, ఉన్నతవర్గాల ప్రజలకు మాత్రమైన అందుబాటులో ఉండేవి. క్రమంగా ఇవి ఎగువ, దిగువ,మధ్యతరగతి ప్రజలను కూడా విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. ఇక్కడ దాదాపు దొరకని వస్తువు లేదు. అన్ని రకాల వస్తువులు, గృహసామాగ్రి, పరికరాలు, పండ్లు, కూరగాయలు, పాల ఉత్పత్తులు, కిరాణం సామాగ్రి ఒకే చోట ప్యాకింగ్ చేసిలభిస్తున్నాయి. ఎసి, రంగు రంగు దీపాల వెలుగులో ఆకర్షణీయంగా పరిసరాలు ఉంటాయి. క్యాష్,క్రెడిట్, డెబిట్‌కార్డులతో వస్తువులు కొనుగోలు చేయవచ్చు. ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా పేమెంట్ చేయవచ్చు. ఒకే వస్తువు అనేక రంగుల్లో, సైజుల్లో, వివిధ మోడల్స్‌లో వివిధ బ్రాండ్ కంపెనీల ఉత్పత్తులు విరివిగా దొరుకుతాయి. ప్రతి వస్తువుపై నిర్ణీతధర ఉంటుంది. కొన్నింటిపై డిస్కౌంట్‌లు కంపెనీలు ప్రకటించేవి పరిమితకాలానికి లభిస్తాయి. ధరలవిషయంలో వినియోగదారుడి బేరసారాలకు అవకాశం లేదు. ఒక వస్తువు కొనడానికి పోయిన వినియోగదారులు షాపింగ్ మాల్ మాయాజాలంలో చిక్కుకొని ఏదోఒకవస్తువును తనకు ప్రస్తుతం అవసరం లేకున్నా భవిష్యత్తులో అవసరంరాబోతుందా అన్నభ్రమలోపడి కొనేస్తాడు. ఒకప్పుడు షాపుయజమానితో వినియోగదారునికి మానవసంబంధాలు ఉండేవి. పరస్పర నమ్మకం,రుణసౌకర్యం ఉండేవి. పల్లెల నుండి పట్టణాల ఇతరరాష్ట్రాలలో పలుపేర్లతో పిలవబడే వ్యాపారులు ఉండేవారు.వారు తరతరాలుగా ఒకే కులం వారు వ్యాపారాలు చేసేవారు. కొద్దిపాటి లాభాలతో నాణ్యమైన సరుకును అమ్మేవారు.వ్యాపారికి, వినియోగదారునికి శాశ్వతమానవ సంబంధాల బంధం ఉండేది.ఈషాపింగ్ మాల్స్‌వల్ల ఆన్‌లైన్ కొనుగోళ్ల వల్ల మనదేశంలో సంప్రదాయబద్ధంగా తమ దుకాణాలకు కిరాయిలుచెల్లించి వ్యాపారంచేసుకొనే కోట్లాది మంది పేద,మధ్యతరగతి, చిన్న కిరాణం వ్యాపారులు నష్టపోతున్నారు. వారిపై ఆధారపడిన చిరుఉద్యోగులు ఎకౌంటెంట్లు గుమస్తాలు, ఇతర చిన్నపాటి ఉద్యోగులు ఇప్పుడు వ్యాపారాలు లేక వీధినపడ్డారు. ఈ జీఎస్టీ వంటి పన్నుల విధానంకూడా జిల్లా, మండల,గ్రామాలలో ఉండే చిరు వ్యాపారులను బాగా కృంగదీ సింది.కొనుగోళ్లు బాగాదెబ్బతిన్నాయి. షాపులకిరాయి పెరిగింది. గుమస్తాల కనీస వేతనాలు కూడా వ్యాపారులకు భారమైంది. దానితో నలుగురు గుమస్తాలతో నడిచేషాపులు ఒకరితో సరిపెట్టుకునే స్థితివచ్చింది. ఇలా ఎన్నోకోట్ల మందిని,వారి కుటుంబాలను పోషించిన వ్యాపారసంస్థలు ఈ విదేశీ, స్వదేశీ షాపింగ్ మాల్స్‌ల విస్తరణ పెను తుఫాన్ హోరులో కొట్టుకుపోతున్నాయి. మనదేశ ఆర్థిక వ్యవస్థకు మూలమైన ఈ సంప్రదాయ వ్యాపారులను కాపాడే బాధ్యత కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ●

# రైతుల జీవితాలతో ఆటలాడొద్దు!

డా.యం.సురేష్ బాబు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత రెండు రోజుల్లో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గత జనవరి నెల నుండి సుమారు 76 మంది రైతులు అప్పుల ఊబిలో చిక్కి, బలవన్మరణాలకు పాల్పడ్డారు. లక్షలలో రైతులు అప్పుల ఊబిలో చిక్కుకొని సతమతమవుతున్నారు. వ్యవసాయం దండగ అని భావించి పొలాలను బీడుపెట్టి కూలీ పనులకు, బేల్దార్ పనులకు వెళ్తున్నారు. ఆలస్యమైన వర్షాలు, అలాగే తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా నిరాశకు గురయ్యారు. దీనివల్ల రైతు ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయి. రైతు ఆత్మహత్యలు పత్తి, వేరుశనగ, వరి వంటి కొన్ని నిర్దిష్ట పంటలకు లేదా కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాదు. అన్ని జిల్లాల్లో వ్యాపించి, అన్ని రకాల పంటలు పండించే రైతులు ఏదో ఒక ఆర్థిక ఇబ్బంది కారణం చేత ఆత్మహత్య చేసుకుంటున్నారు. రైతులు, రైతుకూలీల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల జాబితాలో మహారాష్ట్ర 4064 బలవన్మరణాలతో మొదటిస్థానంలో ఉంది. ఈ జాబితాలో 1065 ఆత్మహత్యలతో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో, 889 ఆత్మహత్యలతో తెలంగాణ నాలుగోస్థానంలో ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో వందలాది మంది రైతుల ఆత్మహత్యలు నమోదయ్యాయి. రైతు చనిపోతే రూ.7 లక్షలు అన్న జగన్ సర్కారు బతికి ఉండగా ఎందుకు పట్టించుకోరు? గత కొన్నేళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో రైతుల ఆత్మహత్యలు అధికంగా ఉంటున్నాయి. వాటిని నివారించేందుకే తెలంగాణలో 2018లో కెసిఆర్ ప్రభుత్వం రైతు బంధు పథకం ప్రవేశపెట్టింది. 2019లో ఆంధ్రప్రదేశ్ రైతు భరోసా పథకం ప్రవేశపెట్టింది. ప్రభుత్వ చర్యల కారణంగా గత యేడాది రైతుల ఆత్మహత్యలు తగ్గాయని తెలంగాణ మంత్రులు చెబుతున్నా వాస్తవ పరిస్థితి వేరుగా ఉంది. రైతుబంధు, బీమా పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయడం, సకాలంలో విత్తనాల సరఫరా, మద్దతు ధరకే పంటలను కొనుగోలు చేయడం, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించని కారణంగా రైతుల ఆత్మహత్యలు తగ్గాయి. ఆంధ్రప్రదేశ్‌లోరైతులకు ప్రతికూల పరిస్థితి కొనసాగుతోంది. గత నాలుగు సంవత్సరాలుగా సూక్ష్మ బిందు సేద్యానికి, డ్రిప్, స్ప్రింక్లర్, మల్చింగ్ షీట్ ఇతర ఉపకరణాలకు నయాపైసా కేటాయించలేదు. లక్ష లోపు రుణాలకు వడ్డీ మాఫీ చేశారు. దీనికితోడు కేంద్రం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక పథకాలకు మద్దతు తెలుపుతున్నారు. వ్యవసాయ బోర్లకు మీటర్లు



బిగిస్తున్నారు. భూమి లేని కౌలు రైతులకు, ఆదివాసీ ప్రాంతాల రైతులకు రైతుబంధు, రైతుబీమా అమలు కావడం లేదు. మహిళా రైతులను రైతులుగా గుర్తించడం లేదు. కౌలురైతులు, పోడు రైతులను గుర్తించి వారికి రైతుబంధు, రైతుభరోసా ఇవ్వగలిగి, బీమా పథకం వర్తింపచేస్తే రైతు ఆత్మహత్యలు మరింత తగ్గుతాయని ప్రజాసంఘాలు అభిప్రాయపడుతున్నాయి. వ్యవసాయ కూలీలకు సమగ్ర సాంఘిక సంక్షేమ పథకం అమలు చేయాలి. ఈ కుటుంబాలకు కూడా బీమా పథకం అమలు చేయాలి. నూతన ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే వ్యవసాయ రంగం మూలాధారం. వ్యవసాయరంగంలో పరిశోధనలు, అభివృద్ధిలో పెట్టుబడులు పెంచడం, వ్యవసాయవిస్తరణకు ఆ వ్యవస్థ బలోపేతం చేయడం, పండించిన పంటకు మద్దతు ధర కల్పించడం, నిల్వసామర్థ్యం పెంచడం వంటి చర్యలు తీసుకోవాలి. రైతుకు మెరుగైన జీవితం గడపడానికి అవసరమైన ద్రవ్యాన్ని ఇచ్చేది గిట్టుబాటు ధర కానీ మార్కెట్లో ధరలు పడిపోయి రైతుతీవ్రంగా నష్టపోయే పరిస్థితుల్లో ప్రభుత్వం రైతులకు కొంత సహాయం లేదా వెసులుబాటు కల్పించే నిమిత్తం మద్దతు ధరను ప్రకటిస్తుంది. ఇది గిట్టుబాటు ధరకాదు. ప్రజలకు ఆహారాన్ని అందించడానికి రైతులు శ్రమపడుతున్నారు. రైతు శ్రమను, కష్టాన్ని ప్రభుత్వం,సమాజం గుర్తించాలి. వ్యవసాయం రైతుకు గిట్టుబాటు కావాలి. అభివృద్ధి చెందిన దేశాలు వ్యవసాయరంగానికి పెద్దఎత్తున ప్రోత్సాహకాలు, సబ్సిడీలు ఇస్తున్నాయి. దేశంలో అన్ని రకాలుగా వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ రైతులు అష్టకష్టాలు పడుతున్న వారిని అన్ని రంగాల్లోనూ సంపూర్ణంగా ఆదుకోవడానికి ప్రభుత్వ విధానాలు, చట్టాలు సవరణలు చేయాల్సిన అవసరం ఉంది. సాగు వ్యయం భారీగా పెరిగింది. పోషకాహార ఆధారిత సబ్సిడీపథకం ప్రవేశపెట్టిన తర్వాత ఎరువుల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. గత యేడాది కాలంలో డిఏపి ఎరువుల ధర రెండింతలు పెరిగింది. అంతేకాకుండా గత ఐదేళ్లలో విత్తనాల ధరలు వందశాతం పెరిగాయి.వర్షాధార ప్రాంతాల్లో రైతులు మునిగిపోతున్న బోర్‌వెల్‌ల కోసం పెద్దమొత్తంలో ఖర్చు చేశారు. అన్ని పంటల సాగు ఖర్చు పెరగడం, నాన్-రిమ్యునరేటివ్ ధరలు, నిలకడలేని పంట విధానాలు, ఉత్పత్తి పద్ధతులు, వర్షాధార ప్రాంతాల్లో పత్తి, ఇతర వాణిజ్య పంటల మోనో-క్రాపింగ్ ఆధారపడడం, సంస్థాగత రుణం వంటి రైతులకు మద్దతు వ్యవస్థలు లేకపోవడం,కౌలు రైతులకు గుర్తింపు లేకపోవడంతో రైతులు నానా కష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం తక్షణ చర్యగా కనీసం గత మూడేళ్లలో పంటనష్టపోయిన రైతులందరినీ గుర్తించి,కౌలు రైతులను కలుపుకుని ఎకరాకు కనీసం రూ.15వేలు పరిహారం అందించాలి. ప్రభుత్వం వెంటనే పంటనష్టాన్ని అంచనా వేసి ఎలాంటి జాప్యం లేకుండా అందచేయాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తీవ్రవాదులకు స్వర్గధామంగా కెనడా



భారత విదేశాంగ శాఖ ధ్వజం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ఖలిస్థానీ అంశంపై కెనడా వ్యవహరిస్తున్న తీరును భారత్ మరోసారి తీవ్రంగా తప్పుబట్టింది. ఆ దేశం తీవ్రవాదులు, అతి వాదు లకు స్వర్గధామంగా మారిందని ధ్వజ మెత్తింది. ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న వేళ కేంద్ర విదేశాంగ శాఖ అధికారి ప్రతినిధి అరిందమ్ బాగ్చి ఈ వ్యవహారంపై మీడి యాతో మాట్లాడారు. ఖలిస్థానీ సానుభూతిపరుడు హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉండవచ్చని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలు, రాజకీయ ప్రేరేపితమేనని దుయ్య బట్టారు. ఇక భద్రతాపరమైన పరిస్థితుల కారణంగానే కెనడియన్లకు వీసా సర్వీసులను నిలిపివేసినట్లు ధృవీకరించారు. భారత్‌పై కెనడా చేసిన ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమేనని అనిపిస్తోంది. హర్‌దీప్ సింగ్ నిజ్జర్ ఘటన గురించి ఆ దేశం ఎలాంటి అధికారిక సమాచారం ఇవ్వలేదు. కానీ కెనడా గడ్డపై జరుగుతున్న నేరపూరిత కార్యకలాపాలు, వ్యతిరేక శక్తులకు సంబంధించి అన్ని ఆధారాలను ఆ దేశానికి ఇచ్చాం. గత కొన్నేళ్లుగా దాదాపు 20,25 మంది వ్యక్తులను మనదేశానికి అప్పగించాలని కెనడాను కోరాం. అయితే అటువైపు నుంచి ఎలాంటి స్పందనా లేదు. మన డిమాండ్లపై కెనడా ఎలాంటి చర్యలు చేపట్ట లేదు. ఆ దేశం వ్యవస్థీకృత నేరాలకు అడ్డాగా మారుతోంది. తీవ్రవాదులు, అతివాదులకు స్వర్గధామంగా ఉంటోంది. అంతర్జాతీయంగా పోతున్న పరువు గురించి కెనడా ఆలోచించుకోవాలి అని బాగ్చి దుయ్యబట్టారు. ఆ దేశంలో మన హైకమిషన్లు, కాన్సు లేట్లను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు పెరుగుతున్నాయి. ఈ పరిణామాలు సాధారణ కార్య కలాపాలకు ఆటంకం కలి గిస్తున్నాయి. భద్రతా పరమైన ఉద్రిక్తతల కార ణంగానే కెనడియన్ల వీసా దరఖాస్తులను ప్రక్రియలను హైకమిషన్లు, కాన్సులేట్లు పూర్తిచేయ లేకపోతున్నాయి. అందుకే అన్ని రకాల వీసాల జారీలను నిలిపివేశాం. ఇతర దేశాల నుంచి దరఖాస్తులు చేసుకునే కెనడియన్లకు కూడా వీసాలు ఇవ్వలేం. కెనడియన్లు భారత్‌కు రాకుండా అడ్డుకోవాలనేది మా విధానం కాదు. సరైన వీసాలతో వారు ఎప్పుడైనా ఇండియాకు రావచ్చు. కానీ ఆ దేశంలోని పరిస్థితులు మన హైకమిషన్ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నాయి అని బాగ్చి వివరించారు. కెనడాలో ఉన్న మన దౌత్యవేత్తల కంటే భారత్‌లో ఆ దేశ దౌత్యవేత్తల సంఖ్య చాలా ఎక్కువ. ఈ విషయంలో ఇరు దేశాల మధ్య సమానత్వం ఉండాలి. అంతేగాక భారత అంతర్గత వ్యవహారాల్లో కెనడా దౌత్య వేత్తలు జోక్యం చేసుకుం టున్నారు. కెనడా తమ దౌత్య సిబ్బందిని తగ్గించు కోవాల్సిన అవసరం ఉం ది. ఇక మనదేశంలో ఉన్న విదేశీ దౌత్యవేత్తలకు పూర్తి భద్రత కల్పి స్తున్నాం. కెనడా కూడా మన దౌత్య వేత్తల భద్రత పట్ల అంతే నిబద్ధతతో ఉండాలని మేం కోరు తున్నాం అని బాగ్చి వెల్లడించారు. ఇక ట్రూడో ఆరోపణ లను ప్రధాని దృష్టికి తీసుకెళ్లామని, ఆయన తోసి పుచ్చారన్నా

# చర్చించే ధైర్యం మాకుంది! చైనా సరిహద్దు వివాదంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** చైనా నుంచి ఎదురవుతున్న సరిహద్దు సవాళ్లపై పార్లమెంటులో చర్చకు నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరాకరిస్తోందంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతోన్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అంతరిక్ష రంగంలో భారత విజయాలపై రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ లోక్‌సభలో చర్చను ప్రారంభించగా ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎంపి అధిర్ రంజన్ చౌదరి కల్పించుకుని చైనాతో సరిహద్దు ప్రతిష్టంభనను ప్రస్తావించారు. దీనిపై కేంద్రమంత్రి స్పందిస్తూ చైనాతో సరిహద్దు వివాదంపై చర్చించే ధైర్యం తమకు ఉందని వ్యాఖ్యానించారు. చంద్రయాన్ 3 సహా భారత్ సాధించిన ఆయా అంతరిక్ష విజ యాలపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో చర్చను ప్రారంభించారు. దేశ సరిహద్దు భద్రత, దేశ సరిహద్దును రక్షించడంలో సైన్స్ పాత్రను ప్రస్తావించారు. ఈ సందర్భంలో లోక్‌సభలో విపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి జోక్యం చేసుకుంటూ చైనాతో సరిహద్దు వివాదాన్ని లేవనెత్తారు. ఈ అంశంపై పార్లమెంటులో చర్చించాలని డిమాండ్ చేశారు. దీనికి రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ నాకు ధైర్యం ఉంది. చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను అని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా 2020లో గల్వాన్ ఘర్షణల అనంతరం భారత్, చైనాల ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన విషయం తెలిసిందే. ఇరుదేశాల సైనిక అధికారుల మధ్య విడ తలవారీ చర్చలతో సరిహద్దులోని కొన్నిచోట్ల వివాద పరిష్కారాలు

# కేంద్ర ప్రభుత్వం నుంచి స్మార్ట్‌ఫోన్లకు 'అలర్ట్ మెసేజ్'

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** చాలా మంది స్మార్ట్‌ఫోన్ యూజర్లకు ఎమర్జెన్సీ అలర్ట్ పేరుతో ఒక మెసేజ్ వస్తుంది. పెద్ద సౌండ్‌తో ఒక ఫ్లాష్ మెసేజ్ వస్తోంది. ఎమర్జెన్సీ అలర్ట్ సర్వ్ పేరుతో వస్తున్న ఈ మెసేజ్ చూసి చాలా మంది స్మార్ట్‌ఫోన్ యూజర్లు ఆందోళన పడుతున్నారు. జులై 20, ఆగస్టు 17వ తేదీల్లో కొంతమంది స్మార్ట్‌ఫోన్ యూజర్లకు ఈ మెసేజ్ రాగా, ఇప్పుడు మళ్లీ వస్తోంది. ఈ మెసేజ్ ఎవరు పంపారనేది తెలియక స్మార్ట్‌ఫోన్ యూజర్లు గందరగోళానికి గురవుతున్నారు. కానీ ఈ మెసేజ్ గురించి తాజాగా అసలు విషయం బయటపడింది. కేంద్ర ప్రభుత్వమే ఈ మెసేజ్ పంపిస్తుంది. భూకంపాలు, వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకుగాను టెస్టింగ్‌లో భాగంగా ఇలా మెసేజ్‌లు పంపుతున్నారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ అలర్ట్‌ను కేంద్ర ప్రభుత్వం ఇటీవల రూపొందించింది. ఇది పనిచేస్తుందా? లేదా అనేది తెలుసుకునేందుకు పరీక్షించేందుకు ఇలా మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్‌ను టెస్టింగ్ చేసేందుకు ఈ మెసేజ్ పంపుతున్నామని, దీనిని పట్టించరుకోవద్దని మెసేజ్‌లో ఉంది. వరదలు, భూకంపాల సమయంలో అలర్ట్ చేసేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని రాసి ఉంది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ దీనిని రూపొందించిందని ఆ మెసేజ్‌లో ఉంది. కొంతమందికి దీని గురించి తెలియక ఎమర్జెన్సీ అలర్ట్ అని రాగానే భయపడుతున్నారు. తమ ఫోన్‌కు ఏదో అయిందని ఆందోళనకు గురవుతున్నారు. కానీ ఆ తర్వాత అసలు విషయం తెలయడంతో ఊపిరిపీల్చుకుంటున్నారు. దేశవ్యాప్తంగా దశలవారీగా కేంద్ర ప్రభుత్వం ఎమర్జెన్సీ అలర్ట్ వ్యవస్థను టెస్టింగ్ చేస్తోంది. అందులో భాగంగా గురువారం ఉదయం కొంతమందికి మెసేజ్‌లు వచ్చాయి.

# హిందువులు కెనడాను వీడండి వేర్పాటువాది బెదరింపు



**ఒట్టావా,సెప్టెంబరు 21:** కెనడా- భారత్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేల నిషేధిత సంస్థలకు చెందిన నేతల బెదిరింపు ప్రకటనలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. తాజాగా న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న సిక్కు వేర్పాటువాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూ సంచలన వ్యాఖ్యలు చేశాడు. కెనడాలో నివసిస్తున్న హిందువులు దేశం విడిచి వెళ్లిపోవాలని వార్నింగ్ ఇవ్వడం కలకలం రేపుతోంది. ' కెనడా వ్యతిరేక చర్యలకు పాల్పడుతోన్న కొంతమంది ఇండో-హిందువులు కెనడా పట్ల నిబద్ధతను చాటడం లేదు. కెనడా నుంచి ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నప్పటికీ, భారత్‌కు మద్దతు పలుకుతున్నారు. ఏ దేశ ప్రయోజనాలు, రక్షణ కోసం ఆసక్తి చూపుతున్నారో అటువంటి వారు తిరిగి భాతర్‌కు వెళ్లాలి' అని గురుపత్వంతన పన్నూ చెబుతున్నట్లు ఓ విడియో వైరల్‌గా మారింది. హార్‌దీప్‌సింగ్ నిజ్జర్ మృతిని కొందరు వేడుక చేసుకున్నారని ఆరోపించిన అతడు, ఖలిస్థానీ వ్యతిరేక శక్తులకు కెనడాలో చోటు లేదన్నాడు. ఇలా పన్నూ బెదిరింపులపై కెనడాలో హిందూ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సిఖ్ ఫర్ జస్టిస్ అనే వేర్పాటువాద సంస్థను భారత్ 2019లోనే నిషేధించింది. 2007లో ఈ సంస్థను స్థాపించగా, వ్యవస్థాపకుల్లో గురుపత్వంతన సింగ్ పన్నూ కూడా ఒకడు. చట్టవ్యతిరేక కార్యకలాపాల చట్టం కింద భారత్ ప్రభుత్వం అతడిని 2020లో ఉగ్రవాదిగా ప్రకటించింది. తాజాగా కెనడాలో జరుగుతోన్న పరిణామాలపై పన్నూ సందించాడు., కెనడా ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఇండో-కెనడియన్ హిందువులు వ్యవహరిస్తున్నారని ఆరోపించిన అతడు, అటువంటి వారు తిరిగి భారత్ వెళ్లిపోవాలని బెదిరించాడు. కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడో వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న వేళ, హిందువులపై బెదిరింపులకు పాల్పడడంపై అధికార పార్టీ సభ్యులే తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భావప్రకటనా స్వేచ్ఛ పేరుతో దేశంలోని హిందువులను లక్ష్యంగా చేసుకోవడంపై అధికారపార్టీ చట్టసభ సభ్యుడు చంద్రఆర్య విస్మయం వ్యక్తంచేశారు.

# సొమ్ముల ప్రలోభాలతోనే చట్టసభల్లోకి కోటీశ్వరులు

## అవినీతి వ్యతిరేక ప్రచారంలో అరుణాచల్ సిఎం పెమా ఖండూ

**ఇటానగర్, సెప్టెంబరు 21:** ఎన్నికల్లో సొమ్ముల సంస్కృతిని వీడాలని అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమాఖండూ ప్రజలకు విజ్ఞప్తిచేసారు. ఎన్నికల్లో సొమ్ములు ఎరవేసే ఓటుబ్యాంకు రాజకీయాలపై తాను రాష్ట్రంలో విస్తృతప్రచారం నిర్వహిస్తున్నట్లు పెమా ఖండు చెపుతూ ప్రజలు తన ప్రజారంలో కలిసిరావాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని దిగువ శుభాన్‌శ్రీ జిల్లాలోని యాచులిలో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ పనితీరు ఆధారంగానే నాయకులను ఎన్నుకోవాలని, డబ్బులతో కాదని, సొమ్ము సంస్కృతిని వీడాలని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిభకలిగిన పనితీరు మెండుగా ఉన్నవారికే పట్టం కట్టాలని కోరారు. అరుణాచల్‌ప్రదేశ్ ఎన్నికలు వచ్చే ఏడాదిజరగనున్నాయి. అవినీతిపై మనం తరచూ ఫిర్యాదులుచేస్తుంటామని,అ యితే అవినీతి ఎక్కడప్రారంభం అవుతున్నదనేది మాత్రం ఆలోచించడంలేదని, ఓటరు తన ఓటుహక్కును డబ్బుకు అమ్ముడుపోయిన చోటనే అవినీతి ప్రారంభం అవుతున్నదని ఆయన గుర్తుచేసారు. దురదృష్టం కొద్దీ మన రాష్ట్రంలో సొమ్ములు విరజిమ్మినవారే ఎన్నికవుతూ వస్తున్నారని అన్నారు. ఈ వ్యవస్థను ఇకపై నిలిపివేయాలని ఆయన కోరారు.

**Ref.D/296/2022, dt. 20-09-2023**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

## ఫారమ్ నెం. VII

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్ర ప్రదేశ్ నియమావళి 2014లో రూల్ -25, సబ్ రూల్ (1) ననుసరించి)

## రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన కట్టడములు మరియు చెట్లు ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం **తూర్పు గోదావరి జిల్లా, కూనవరం మండలం, కొండరాజుపేట** గ్రామంనకు సంబంధించిన కట్టడములు మరియు చెట్లు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగంనను సరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజాప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూ సేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్లను సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

## రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా కట్టడములు మరియు చెట్లు ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

## షెడ్యూల్

జిల్లా : **తూర్పు గోదావరి** మండలం : **కూనవరం** గ్రామం : **కొండరాజుపేట**

జిల్లా: అల్లూరి సీతారామరాజు | మండలం: కూనవరం | గ్రామం: కొండరాజపేట

| వ. నెం. | సర్వే నెం. | భూ వివరములు | డోర్. నెం. | ప్లాటు నెం. | పట్టాదారుని యొక్క పేరు | ఇంటి స్వభావం | సరిహద్దులు తూ | ప | ఉ | ద | చెట్ల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 8/2 | ప్రభుత్వ మెరక | 1-44A | 1 | గుజ్జ అంజమ్మ భర్త కమలేష్ | తాటాకుల ఇల్లు | సోడే దుర్గప్రసాద్ | ఖాళీ | యస్.కృష్ణ | ఖాళీ | .. |
| 2 | 8/19 | ప్రభుత్వ మెరక | 2-57 | 2 | సోడే దుర్గప్రసాద్ తండ్రి సుబ్బరావు | తాటాకుల ఇల్లు | జి రాజు | జి అంజమ్మ | ఖాళీ | ఖాళీ | .. |
| 3 | 8/2 | ప్రభుత్వ మెరక | 1-40 | 3 | సోడే కృష్ణ తండ్రి రామయ్య | సిమెంటు రేకుల ఇల్లు తాటాకుల పందిరి (చావిటి మిద్దె) బాత్‌రూమ్ | ఖాళీ | ఖాళీ | ఖాళీ | జి అంజమ్మ | మామిడి-1 పనస-1 జామ-6 సీతాఫలం-3 తాటి-3 |
| 4 | 8/19 | ప్రభుత్వ మెరక | 1-41 | 4 | గుజ్జ రాజులు తండ్రి ముత్తయ్య | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు సిమెంటురేకుల రూఫ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల కోళ్ల షెడ్ మోటర్ బోర్ | రోడ్డు | సోడే దుర్గప్రసాద్ | ఖాళీ | దారి | మామిడి-5 సపోటా-1 కొబ్బరి-1 నిమ్మ-1 జామ-1 సీతాఫలం-1 చింత-1 వేప-1 |
| 5 | 7/1 | ప్రభుత్వ మెరక | 1-44/B | 9 | గుజ్జ శేషమ్మ భర్త శ్రీరాములు | తాటాకుల రూఫ్ ఇల్లు తాటాకుల వంటపాక సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | ఖాళీ | ఖాళీ | ఖాళీ | జామ-1 మామిడి-1 సీతాఫలం-1 |
| 6 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-38/1 | 10 | పాయం ఆదినారయణ తండ్రి పెద అప్పారావు | పెంకుల రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల రూఫ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | ఖాళీ | రోడ్డు | ఖాళీ | .. |
| 7 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-38 | 11 | పాయం రంగమ్మ భర్త పెద పాపారావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల రూఫ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల గోడౌన్ మోటర్ | రోడ్డు | ఖాళీ | పి. ఆదినారాయణ | జి కన్నయ్య | జామ-7 సీతాఫలం-3 దానిమ్మ-2 బత్తాయి-2 నిమ్మ-3 కొబ్బరి-2 మామిడి-8 వేప-2 బాదం-1 |
| 8 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-37 | 12 | గుజ్జ కన్నయ్య తండ్రి సాయిబు | ఆర్‌సిసి రూఫ్, సిమెంటు రేకుల రూఫ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల వంట పాక, తాటాకుల పందిరి (చవిటి మిద్దె) | రోడ్డు | ఖాళీ | పి.రంగమ్మ | జి సత్యం | జామ-1 సీతాఫలం-1 |
| | | | 1-36 | | గుజ్జ వెంకమ్మ భర్త సాయిబు | | | | | | చింత-1 |
| 9 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-35 | 13 | గుజ్జ సత్యం తండ్రి సాయిబు | సిమెంటు రేకుల రూఫ్, తాటాకుల పందిరి, సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | ఖాళీ | జి.వెంకమ్మ | జి బుబమ్మ | మామిడి-1 కొబ్బరి-2 సీతాఫలం-1 జామ-1 |
| 10 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-34 | 14 | గుజ్జ బుబమ్మ భర్త బాబు | సిమెంటు రేకుల రూఫ్, సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | ఖాళీ | జి.సత్యం | రోడ్డు | జామ-1 సీతాఫలం-3 దానిమ్మ-1 చింత-1 |
| 11 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-31 | 15 | సోడె శాంతమ్మ భర్త ముత్తయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు, సిమెంటు రేకుల బాత్‌రూమ్ | [illegible] | ఖాళీ | ఖాళీ | ఖాళీ | .. |
| 12 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | .. | 16 | సోలర్ వాటర్ ట్యాంక్ | సోలార్ వాటర్ ట్యాంక్ | జి బుబమ్మ | యస్ శాంతమ్మ | ఖాళీ | ఖాళీ | .. |
| 13 | 8/12 | పోరంబోకు (ఇల్లు) | 1-29 | 17 | సోడె శాంతమ్మ భర్త రామయ్య | సిమెంటు రేకుల రూఫ్, సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్, తాటాకుల పందిరి | పిసి రోడ్డు | ఖాళీ | రోడ్డు | యస్ లక్ష్మి | సీతాఫలం-2 |
| | | | 1-30 | | సోడె సమత తండ్రి భీమయ్య | | | | | | |
| 14 | 8/12 | పోరంబోకు (ఇల్లు) | 1-28 | 18 | సోడె లక్ష్మి తండ్రి మల్లయ్య | పెంకుల రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పిసి రోడ్డు | ఖాళీ | యస్.సమత | యమ్. కన్నయ్య | మామిడి-1 బత్తాయి-1 సీతాఫలం-3 జామ-2 కొబ్బరి-1 |
| 15 | 8/12 | పోరంబోకు (ఇల్లు) | 1-27A | 19 | సోడె కన్నరావు తండ్రి లక్ష్మయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ మోటర్ బోర్ | రోడ్డు | యమ్ వెంకమ్మ | యస్.లక్ష్మి | యస్ మంగమ్మ | నిమ్మ-1 కొబ్బరి-1 |
| 16 | 8/12 | పోరంబోకు (ఇల్లు) | 1-27 | 20 | మడకం వెంకమ్మ తండ్రి కన్నయ్య | సిమెంటు రేకుల ఇల్లు | యస్ కన్నరావు | ఖాళీ | ఖాళీ | ఖాళీ | మామిడి-1 సీతాఫలం-1 |
| 17 | 8/13 | పోరంబోకు (ఇల్లు) | 1-24 | 21 | సోడె మంగమ్మ తండ్రి మల్లయ్య | ఆర్‌సిసి రూఫ్ సిమెంటు రేకుల రూఫ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | ఖాళీ | యస్.కన్నారావు | యస్ నాగయ్య | కొబ్బరి-2 నిమ్మ-3 జామ-1 మామిడి-1 |
| 18 | 8/13 | పోరంబోకు (ఇల్లు) | 1-25 | 22 | సోడె లక్ష్మి భర్త నాగయ్య | ఆర్‌సిసి రూఫ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల షెడ్ మలార్ షెడ్ | రోడ్డు | ఖాళీ | యస్.మంగమ్మ | ఖాళీ | .. |
| 19 | 8/13 | పోరంబోకు (ఇల్లు) | 1-22. | 23 | సోడె కృష్ణ తండ్రి సీతయ్య | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు జి ఐ పొగాకు గోడౌన్ పెంకుటిల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల షెడ మోటర్ బోర్ | ఖాళీ | యస్ ఆనంద్ రావు | ఖాళీ | ఖాళీ | జామ-2 దానిమ్మ-1 సీతాఫలం-2 సపోట-1 మామిడి-3 నిమ్మ-2 |
| | | | 1-22/1 | | సోడె అజయ్ కుమార్ తండ్రి కృష్ణ | | | | | | .. |
| | | | 122/2 | | సోడె ఆనంద్ రావు తండ్రి కృష్ణ | | | | | | చింత-1 నేరేడు-1 |
| 20 | 8/13 | పోరంబోకు (ఇల్లు) | 1-23 | 24 | సోడె నారయణ తండ్రి మల్లయ్య | మంగలూరు పెంకుటిల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | ఖాళీ | యస్.రమేష్ | ఖాళీ | నిమ్మ-1 టేకు-1 |
| 21 | 8/13 | పోరంబోకు (ఇల్లు) | 1-46/1 | 25 | సోడె రమేష్ తండ్రి నారాయణ | తాటాకుల రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | ఖాళీ | యమ్.సౌభాగ్యరావు | ఖాళీ | .. |
| 22 | 8/12 | పోరంబోకు (ఇల్లు) | 1-26 | 26 | మైసా సౌభాగ్యరావు తండ్రి రాజరావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | రోడ్డు | పిసి రోడ్డు | యస్ రమేష్ | చింత-1 |
| | | | 1-26/1 | | మైసా మహేష్ తండ్రి సౌభాగ్యరావు | | | | | | |
| 23 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-32/1 | 27 | పాయం వీరబాబు తండ్రి శ్రీరాములు | ఆర్‌సిసి బిల్డింగ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | పి శ్రీరాములు | ఖాళీ | ఖాళీ | జామ-1 చింత-1 |
| 24 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-32 | 28 | పాయం శ్రీరాములు తండ్రి నాగయ్య | మంగలూరు పెంకుటిల్లు సిమెంటు రేకుల రూఫ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ పొగాకు (గోడౌన్) వంటపాక | పి వీరబాబు | రోడ్డు | పి.పద్మారాణి | రోడ్డు | కొబ్బరి-1 నిమ్మ-1, జామ 1 |
| 25 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-33 | 29 | పాయం పద్మరాణి భర్త కన్నయ్య | సిమెంటు రేకుల ఇల్లు తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | రోడ్డు | పి.శ్రీరాములు | యస్ లక్ష్మి | జామ-1 నిమ్మ-1, సుబాబుల్ 3 |
| 26 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-47/1 | 30 | సోడె లక్ష్మి భర్త వీర భద్రం | తాటాకుల రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | రోడ్డు | పి.పద్మారాణి | పి.నాంచారి | .. |
| 27 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-47 | 31 | పాయం నాంచరమ్మ భర్త బజారు | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | రోడ్డు | యస్.నారాయణ | యస్ లక్ష్మి | మామిడి-1 జామ-3 సీతాఫలం-3 కొబ్బరి-2 నిమ్మ-1 సుబాబుల్-3 |
| 28 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | | 32 | సోడె వెంకటేశ్వర్లు తండ్రి నారాయణ | తాటాకుల రూఫ్ ఇల్లు (సిమెంటు గోడలు) సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | యస్ నారాయణ | పి.కాంతమ్మ | పి నాంచారమ్మ | కొబ్బరి-1 జామ-2 దానిమ్మ-1 సీతాఫలం-1 |
| 29 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-46 | 33 | సోడె నారాయణ తండ్రి రామయ్య | తాటాకుల రూఫ్ | యస్ వెంకటేశ్వర్లు | రోడ్డు | పి.కాంతమ్మ | పి నాంచారమ్మ | జామ-1 మామిడి-1 సీతాఫలం-2 |
| 30 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-45 | 34 | పాయం కాంతమ్మ భర్త కామయ్య | సిమెంటు రేకుల ఇల్లు తాటాకుల రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ మోటర్‌బోర్ | ఖాళీ | రోడ్డు | జి.బాబు | యస్ నారాయణ | మామిడి-2, జామ 4, సపోటా-1 సీతాఫలం-2 కొబ్బరి-2 మునగ-1 నేరేడు-1 |
| 31 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-44 | 35 | గుజ్జ బాబు తండ్రి తమ్మయ్య | ఆర్‌సిసి రూఫ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల పాక | ఖాళీ | రోడ్డు | యమ్.వెంకమ్మ | పి కాంతమ్మ | జామ-4 నిమ్మ-1 సీతాఫలం-1 మామిడి-1 చింత-1 |
| 32 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-42 | 36 | పాయం శ్రీరాములు తండ్రి కన్నయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యమ్ వెంకమ్మ | రోడ్డు | ఖాళీ | ఖాళీ | చింత-1 |
| 33 | 8/19 | ప్రభుత్వ మెరక | 1-43 | 37 | మడివి వెంకమ్మ భర్త తమ్మయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | పి శ్రీరాములు | ఖాళీ | జి బాబు | చింత-1 జామాయిల్-1 సుబాబుల్-1 |
| 34 | 8/17 | ప్రభుత్వ మెరక | | 38 | రచ్చబండ | సిమెంటు రేకుల ఇల్లు | రోడ్డు | ఖాళీ | ఖాళీ | అంగన్వాడి | .. |
| 35 | 8/17 | ప్రభుత్వ మెరక | | 39 | అంగన్‌వాడి సెంటర్ | ఆర్‌సిసి రూఫ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | ఖాళీ | రచ్చబండ | వాటర్‌ట్యాంక్ | .. |
| 36 | 8/17 | ప్రభుత్వ మెరక | | 40 | వాటర్ ట్యాంక్ | | రోడ్డు | ఖాళీ | అంగన్‌వాడి సెంటర | యస్ బుచ్చయ్య | .. |
| 37 | 15/10 | పోరంబోకు (ఇల్లు) | 1-20 | 41 | సోడె బుచ్చయ్య తండ్రి రామయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ ఆర్‌సిసి రూఫ్ | రోడ్డు | ఖాళీ | వాటర్ ట్యాంకు | పి రాజు | దానిమ్మ-1 |
| 38 | 15/10 | పోరంబోకు (ఇల్లు) | 1-19A | 42 | పట్నాల సూర్య ప్రమీల భర్త వీర వెంకట సత్యనారాయణ | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల ఇల్లు పెంకుటిల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ మోటర్ | రోడ్డు | ఖాళీ | యస్.బుచ్చయ్య | యస్ రాంబాబు | జామ-4 కొబ్బరి-1 సీతాఫలం-4 |
| | | | 1-19/2 | | పట్నాల రాజేంద్రప్రసాద్ భర్త వీర వెంకట సత్యనారాయణ | | | | | | .. |
| | | | 1-19. | | పట్నాల మోహన్ కృష్ణ భర్త వీర వెంకట సత్యనారాయణ | | | | | | .. |
| 39 | 15/10 | పోరంబోకు (ఇల్లు) | 1-18 | 43 | సోడె రాంబాబు తండ్రి రామయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ ప్రహరి గోడ | రోడ్డు | ఖాళీ | పి.రాజేంద్రప్రసాద్ | యస్ నాగరాజు | సీతాఫలం-2 |
| 40 | 15/10 | పోరంబోకు (ఇల్లు) | 1-17/2 | 44 | సోడే శ్యామలక్ష్మి భర్త నాగరాజు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ | రోడ్డు | ఖాళీ | యస్. రాంబాబు | యమ్ సీతయ్య | ద్రాక్ష-1 జామ-1 మామిడి-1 నిమ్మ-1 వేప-1 సీతాఫలం-1 |
| | | | 1-17/ | | సోడె ముత్తమ్మ భర్త రామయ్య | | | | | | |
| | | | 1-17. | | కట్టి రాజమ్మ భర్త లక్ష్మయ్య | | | | | | |
| 41 | 15/10 | పోరంబోకు (ఇల్లు) | 1-17. | 45 | మోట్టుం సీతయ్య తండ్రి బ్రహ్మయ్య | సిమెంటు రేకుల ఇల్లు తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరిగోడ | రోడ్డు | ఖాళీ | క.రాజమ్మ | యమ్.శ్రీరామమూర్తి | మామిడి-1 జామ-1 వేప-1 |

5వ పేజీ తరువాయి...

# తాడికొండలో దీక్షాశిబిరంపై వైఎస్సార్సీ రౌడీమూకల రాళ్లదాడి దుర్మార్గం

## - వైఎస్సార్సీబంగాళాఖాతంలో నిమజ్జనం ఖాయం
## - టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** తాడికొండలో తెదేపా దీక్షా శిబిరంలో వైకాపా రౌడీమూకల రాళ్లదాడి దుర్మార్గం అని వినాయక నిమజ్జనానికి వెళ్తూ దీక్షా శిబిరం దాడి చేయటానికి సిగ్గులేదా? అని ఎపి తెదేపా అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.తెదేపా కార్యకర్తలపై దాడి చేసి దేవుడిని నిమజ్జనం చేశారని,ప్రజలు త్వరలోనే వైకాపాను బంగాళాఖాతంలో నిమజ్జనం చేస్తారని అన్నారు. ఎమ్మెల్యేనంబూరు శంకరరావు అనుచరులే దాడికి పాల ్పడ్డారని అన్నారు.. దీనికి శంకరరావు బాధ్యత వహించాలని అన్నారు. దాఇచేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

# చంద్రబాబు అరెస్టు తర్వాత.. జగన్‌కి ఎందుకు జ్వరం వచ్చింది

## - రానున్న రోజుల్లో మీరంతా ఊచలు లెక్కించక తప్పదు
## - పేరూరు రిలే దీక్షల్లో మాజీ మంత్రి పరిటాల సునీత హెచ్చరికలు

**అనంతపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు తరువాత వైసిపి నాయకుల వెన్నులో వణుకు మొదలైందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రామగిరి మండలం పేరూరులో రాప్తాడు నియోజకవర్గ తెలుగు మహిళల ఆధ్వర్యంలోరిలే దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత కూడా దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి పేరూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చంద్రబాబును అనవసరంగా అరెస్టు చేయించామన్న భయం వైసీపీ నాయకుల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ముఖ్యంగా సీఎం జగన్‌కు ఏకంగా జ్వరం వచ్చిందని కామెంట్ చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా వేలాది మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడమే చంద్రబాబు చేసిన నేరమా అంటూ పరిటాల సునీత ప్రశ్నించారు. రాష్ట్రంలోనే కాకుండా దేశ విదేశాల్లో ఉన్నవారు చంద్రబాబు వల్లే తాము ఈ స్థాయిలో ఉన్నామంటూ సంఘీభావ నిరసనలు చేస్తుండటం ప్రభుత్వానికి కనిపించడం లేదా అని నిలదీశారు. నాలుగేళ్లుగా చంద్రబాబుపై ఏం కేసు పెట్టాలో తెలియక చివరకు స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం అంటూ అరెస్టులు చేశారన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పేరూరు జలాశయానికి నీరు ఇస్తానని ప్రగల్భాలు పలికారని, కానీ ఆయన చేసింది ఏమి లేదని సునీత అన్నారు. తాము గతంలో తీసుకొచ్చిన ప్రాజెక్టులను రద్దు చేసి ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఎమ్మెల్యే సోదరులు చేసిన అక్రమాలపై ఖచ్చితంగా విచారణ జరుగుతుందన్నారు. చంద్రబాబు అరెస్టు

# దేవుని సాక్షిగా చెబుతున్నా నిజాయితీ గెలుస్తుంది

## మీ దీక్షలకు ఫలితం వస్తుంది - టిడిపి నేతలకు సోదెమ్మ జోస్యం



**తిరుపతి,సెప్టెంబర్ 21 ప్రభాత వార్త ప్రతినిధి:** కుట్రలు, కక్షతో ఓర్వలేకుండా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై పెట్టిన కేసులు నిలబడవని, నిజాయితీ గెలుస్తుందని దేవుని సాక్షిగా చెబుతున్నానంటూ టిడిపి నాయకులకు సోదెమ్మ జోస్యం చెప్పింది. ఈ వినూత్నసంఘటన గురువారం ఉదయం తిరుపతి నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద తిరుపతి టిడిపి నేతలు చేపట్టిన రిలే నిరాహారదీక్షలో భాగంగా దీక్షలో ఉన్న ఇన్‌ఛార్జి సుగుణమ్మ వద్దకు వచ్చిన సోదెమ్మ సోదిచెప్పి అందరినీ ఆశ్చర్యచకితుల్ని చేసింది. చంద్రబాబు ఆయురారోగ్యాలతో తిరిగి రావాలని,త్వరలో విముక్తి కలగాలని దేవుళ్ళను ప్రార్థిస్తూ చేపట్టిన దీక్ష గురువారం కూడా కొనసాగింది. చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాలని, అవినీతి వైసిపి పాలనకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయమని నాయకులు ఎం.సుగుణమ్మ, నరసింహాయాదవ్, వి.పుష్పావతియాదవ్, సూరా సుధాకర్‌రెడ్డి, మబ్బుదేవనారాయణరెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, దంపూరి భాస్కర్, పులిగోరు మురళి, ఊకా విజయకుమార్, వట్టికుంట చిన్నబాబు. మహేవ్‌యాదవ్, బ్యాంకు శాంతమ్మ, కుమారమ్మ, ,కంకణాల రజినీకాంత్‌నాయుడు, బుల్లెట్‌రమణ తదితరులు పెద్దసంఖ్యలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లండన్‌లో మృతిచెందిన ప్రకాశంవాసి

## - జమ్మి సుబ్బారావు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకు రావాలని వేడుకుంటున్న తల్లిదండ్రులు



**యర్రగొండపాలెం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త** యర్రగొండపాలెం మండలంలోని అమానిగుడిపాడు గ్రామానికి చెందిన జమ్మిసుబ్బారావు యూకేలో గుండెపోటుతో మృతి చెందిన సంఘటన గురువారం తెలిసింది. ఎమ్మెస్సీ పూర్తి చేసిన సుబ్బారావు యూకేలోని కార్డిఫ్‌లో ఎం.యస్ చేయడానికి ఈనెల 7వ తేదిన అమానిగుడిపాడు నుంచి చెన్నై బయలుదేరి వెళ్లాడు. 8వ తేదిన చెన్నైలో లండన్ ఫ్లైట్ ఎక్కి కార్డిఫ్ చేరుకున్నాడు. 16వ తేదిన కళాశాలలో చేరేందుకు మెట్రోపాలిటిన్ యూనివర్శిటీకి అక్కడ పరిచయమైన స్నేహితులతో బస్సులో బయలు దేరాడు. కార్డిఫ్ యూనివర్శిటీకి చేరేందుకు రెండు బస్సులు మారాల్సి ఉంది. సుబ్బారావు రెండవ బస్సు ఎక్కటానికి సిద్ధమవుతున్న సమయంలో అస్వస్థతకు గురయ్యాడు. ఈ సమయంలో సమీపంలోని షాపులో షోడా తీసుకొని తాగి అక్కడే కుప్పకూలిపోయాడని ఆ విద్యార్ధి బంధువులకు తెలిపారు. ఈ సంఘటన జరిగిన తరువాత అక్కడి పోలీసులు ఇంటికి ఫోన్‌చేసి సమాచారం ఇవ్వడానికి ప్రయత్ని ంచారు. అయితే వాళ్లు ఇంగ్లిష్‌లో మాట్లాడుతుండటం వలన సుబ్బారావు తల్లిదండ్రులు జమ్మి శేఖర్, కోటమ్మలు ఏవో కంపెనీకాల్స్ అని వాటిని పట్టించుకోలేదు. బుధవారం కన్సల్టెన్స్ నుంచి సమాచారం అందుకున్న తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. వ్యవసాయంపై జీవించే ఆ కుటుంబం ఒక్కగానొక్క కుమారుడిని ఉన్నత చదువులు చదివించేందుకు సుబ్బారావును యూకేకు పంపారు. సుబ్బారావుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న వారు ఇక తమ కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లాడని తెలిసి వారు గుండెలవిసెలా విలపిస్తున్నారు. సుబ్బారావు మృతి అమానిగుడిపాడు గ్రామంలో విషాదాన్ని నింపింది.

# గణపయ్యకు శ్రీశైలం మల్లన్న పట్టువస్త్రాల సమర్పణ



పట్టువస్త్రసాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న శ్రీశైలం దేవస్థానం ఈఓ లవన్న, బోర్డు సభ్యులు అధికారులు

**కాణిపాకం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం సిద్ధి, బుద్ధి సమేత స్వామి,అమ్మవార్లకు శ్రీశైలం భ్రమరాంభికా సమేత మల్లికార్జునస్వామి దేవస్థానం తరపున నూతన పట్టువస్త్రాలను సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రముఖ ఆలయాల నుండి స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించడం గత కొన్నేళ్ళుగా ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు శ్రీశైలం దేవస్థానం తరపున ఆలయ ఈఓ లవన్న, బోర్డు సభ్యులు జగదీశ్వరరెడ్డి, విజయలక్ష్మి, అర్చకులు గురువారం ఉదయం కాణిపాకం ఆలయం చేరుకుని స్థానిక దేవస్థానం అతిథిగృహం నుండి పట్టువస్త్రాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి స్వామివారికి సమ ర్పించారు. వారికి ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, అర్చకులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామివారి ఎదుట వుంచి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఈఓ, బోర్డు సభ్యులకు స్వామివారి దర్శనానంతరం స్వామివారి శేషవస్త్రాలను, చిత్రపటాలను,ప్రసాదాలను అందజేశారు. ఇదిలా వుండగా కాణిపాకం ఆలయానికి పట్టు వస్త్రాలను తీసుకువచ్చిన శ్రీశైలం ఆలయ ఈఓ లవన్న, బోర్డు సభ్యులు, ఆలయ అధికారులు, సిబ్బందిని దేవస్థానం సత్కరించారు.

# నేటి నుంచి సీమ మీదుగా పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో జరుగుతున్న రైళ్ల నిర్వహణకు సంబంధించిన పనులు/కారణాలవల్ల ఈ నెల ఆఖరు వరకు పలు రైళ్లను రద్దు చేసినట్లురైల్వే వర్గాలు తెలిపాయి. ఆర్కోణం-కడప-ఆర్కోణంల మధ్య తిరిగే ల మధ్య తిరిగే 06401/02 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌రైలు సర్వీసులతోపాటు తిరుపతి నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07657 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటి నుంచి ఈ నెల 30 వరకు రద్దు చేశారు.

అలాగే హుబ్లీ నుంచి తిరుపతి వె ళ్లే నెంబర్ 07658 ప్రత్యేక ఎక్స ప్రెస్ రైలును ఈ నెల 23 నుంచి అక్టోబర్ 1 వరకు రద్దు చేశామన్నారు.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 42 | 15/11 | ప్రభుత్వ మెరక | 1-16 | 46 | మొట్టుం శ్రీరాంమూర్తి తండ్రి సీతయ్య | సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల రూఫ్ షెడ్<br>తాటాకుల పందిరి<br>ప్రహరీగోడ | రోడ్డు | ఖాళీ | యమ్.సీతయ్య | జి.మోహన్‌రావు | మామిడి-1<br>నిమ్మ-1 |
| 43 | 15/11 | ప్రభుత్వ మెరక | 1-15/1<br>1-15 | 47 | గుజ్జ వెంకటమ్మ భర్త తమ్మయ్య<br>గుజ్జ మోహన్ రావు తండ్రి తమ్మయ్య | ఆర్‌సిసి రూఫ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>జి. ఐ పొగాకు గోడౌన్<br>తాటాకుల ఓపెన్ షెడ్ | రోడ్డు | ఖాళీ | యమ్.శ్రీరామమూర్తి | జి.మోహన్‌రావు | మామిడి-1<br>జామ-1<br>సపోటా-1<br>మునగ-1<br>సీతాఫలం-3<br>కొబ్బరి-3<br>వేప-1<br>నేరేడు-1<br>ఉసిరి-1 |
| 44 | 15/11 | ప్రభుత్వ మెరక | 1-14/1<br>1-14. | 48 | గుజ్జ మోహన్ బాబు తండ్రి కన్నయ్య<br>గుజ్జ వెంకమ్మ భర్త కన్నయ్య | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్ | రోడ్డు | ఖాళీ | జి.మోహన్‌రావు | పి.విజయలక్ష్మి | జామ-2<br>మామిడి-1<br>సీతాఫలం-1<br>కొబ్బరి-2<br>ఖర్జూరం-1 |
| 45 | 15/11 | ప్రభుత్వ మెరక | 1-14/2 | 49 | పెట్టి విజయలక్ష్మీ భర్త లక్ష్మణ్ | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్<br>సిమెంటు రేకుల జనరల్ స్టోర్<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ | రోడ్డు | ఖాళీ | జి.వెంకమ్మ | వాటర్‌ట్యాంక్ | తాటి-1 |
| 46 | 15/11 | ప్రభుత్వ మెరక | | 50 | వాటర్ ట్యాంక్ | | రోడ్డు | ఖాళీ | పి.విజయలక్ష్మి | రోడ్డు | .. |
| 47 | 18/2 | ప్రభుత్వ మెరక | | 51 | గ్రేస్ చర్చి | సిమెంటు రేకుల ఇల్లు | యస్ ముత్తమ్మ | ఖాళీ | రోడ్డు | ఖాళీ | .. |
| 48 | 18/2 | ప్రభుత్వ మెరక | 1-13/A | 52 | సోడే కన్నయ్య తండ్రి బజారు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | ఖాళీ | రోడ్డు | క ముత్తమ్మ | జామ-2<br>సీతాఫలం-1<br>నిమ్మ-2<br>కొబ్బరి-1<br>తాటి-1 |
| 49 | 18/2 | ప్రభుత్వ మెరక | 1-12. | 53 | కట్టం ముత్తమ్మ భర్త తమ్మయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | క పాపారావు | చర్చి | యస్.కన్నయ్య | యస్ దుర్గమ్మ | గానుగ-1 |
| 50 | 18/2 | ప్రభుత్వ మెరక | 1-12/1 | 54 | కట్టం పాపారావు తండ్రి తమ్మయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | క ముత్తయ్య | యస్.కన్నయ్య | యస్ దుర్గమ్మ | .. |
| 51 | 18/2 | ప్రభుత్వ మెరక | 1-11. | 55 | సోడె దుర్గమ్మ భర్త లక్ష్మయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ | రోడ్డు | ఖాళీ | క.ముత్తమ్మ | యస్ సీతమ్మ | జామ-2<br>నిమ్మ-1<br>ఉసిరి-1 |
| 52 | 18/8 | ప్రభుత్వ మెరక | 1-10. | 56 | సోడె సీతమ్మ భర్త సత్యం | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పాక | రోడ్డు | ఖాళీ | యస్.దుర్గమ్మ | యస్ భీమయ్య | జామ-3 |
| 53 | 18/8 | ప్రభుత్వ మెరక | 1-9. | 57 | సోడె బాలరాజు తండ్రి శంకురు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్ భీమమ్మ | ఖాళీ | యస్. సీతమ్మ | ఖాళీ | సీతాఫలం-4<br>మామిడి-4<br>జామ-2 |
| 54 | 18/8 | ప్రభుత్వ మెరక | 1-9A | 58 | సోడె భీమమ్మ భర్త నాగరాజు | సిమెంటు రేకుల ఇల్లు<br>ఐహెచ్‌యస్‌యల్ బాత్‌రూమ్ | రోడ్డు | యస్.బాలరాజు | యస్. సీతమ్మ | యస్ తమ్మయ్య | జామ-1<br>వేప-1 |
| 55 | 18/8 | ప్రభుత్వ మెరక | 1-8. | 59 | సోడె తమ్మయ్య తండ్రి వెంకయ్య | తాటాకుల ఇల్లు<br>ఐహెచ్‌యస్‌యల్ బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్ | రోడ్డు | ఖాళీ | యస్.భీమయ్య | యస్ వెంకటేశ్వర్లు | మామిడి-1<br>జామ-1 |
| 56 | 18/8 | ప్రభుత్వ మెరక | 1-7. | 60 | సోడె వెంకటేశ్వర్లు తండ్రి వెంకయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | ఖాళీ | యస్.తమ్మయ్య | యస్ నాగమణి | మామిడి-1<br>జామ-2<br>నిమ్మ-1 |
| 57 | 18/8 | ప్రభుత్వ మెరక | 1-6. | 61 | సోడె నాగమ్మ భర్త కన్నయ్య | ఆర్‌సిసి రూఫ్<br>సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పందిరి | రోడ్డు | ఖాళీ | యస్.వెంకటేశ్వర్లు | చర్చి | సీతాఫలం-3<br>కొబ్బరి-1<br>జామ-2<br>వేప -1 |
| 58 | 18/6 | ప్రభుత్వ మెరక | | 62 | చర్చి | సిమెంటు రేకుల ఇల్లు | రోడ్డు | ఖాళీ | యస్.నాగమ్మ | క.రామారావు | .. |
| 59 | 18/6 | ప్రభుత్వ మెరక | 1-5. | 63 | కట్టి రామరావు తండ్రి తమ్మయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్ ముత్తమ్మ | ఖాళీ | చర్చి | యస్ నారాయణ | జామ-1 |
| 60 | 18/6 | ప్రభుత్వ మెరక | 1-5A | 64 | సోడె ముత్తమ్మ భర్త వెంకటేశ్వర్లు | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | యస్.రామారావు | ఖాళీ | యస్ రాము | .. |
| 61 | 18/6 | ప్రభుత్వ మెరక | 1-3. | 65 | సోడె నారాయణ తండ్రి నాగులు | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్ రాము | ఖాళీ | క.రామారావు | యస్ వెంకమ్మ | నిమ్మ-1<br>జామ-4<br>తాటి-8 |
| 62 | 18/6 | ప్రభుత్వ మెరక | 1-4. | 66 | సోడె రాము తండ్రి వెంకటేశ్వర్లు | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | యస్.నారాయణ | యస్.ముత్తమ్మ | యస్ వెంకమ్మ | జామ-3<br>తాటి-1 |
| 63 | 25/6 | ప్రభుత్వ మెరక | 1-2. | 67 | సోడె వెంకమ్మ భర్త కృష్ణ | సిమెంటు రేకుల ఇల్లు<br>ఆర్‌సిసి బాత్‌రూమ్<br>తాటాకుల రూఫ్ షెడ్<br>మోటర్ బోర్ | రోడ్డు | ఖాళీ | యస్.నారాయణ | క ముత్తయ్య | మామిడి-1<br>జామ-1<br>నిమ్మ-1<br>సపోటా-2<br>సీతాఫలం-3<br>తాటి-1<br>చింత-1<br>గానుగ-1<br>వేప-1 |
| 64 | 25/6 | ప్రభుత్వ మెరక | 1-1 | 68 | కట్టం ముత్తయ్య తండ్రి తమ్మయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | ఖాళీ | యస్.వెంకమ్మ | ఖాళీ | జామ-1<br>నిమ్మ-1 |
| 65 | 23/5 | ప్రభుత్వ మెరక | | 69 | స్వాతంత్ర మహా సంఘం | ఆర్‌సిసి రూఫ్ | ఖాళీ | రోడ్డు | ఖాళీ | ఖాళీ | .. |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 66 | 23/5 | ప్రభుత్వ మెరక | 2-2/2 | 70 | నేరుడుమిల్లి వెంకట లక్ష్మి భర్త శ్రీనివాస్ | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | రోడ్డు | బి నాగేశ్వరరావు | స్వాతంత్ర మహా సంఘం | జామ-2<br>వేప-3 |
| 67 | 23/5 | ప్రభుత్వ మెరక | 2-2.<br>2-2/1 | 71 | బొగ్గ నాగేశ్వర రావు తండ్రి రాజులు<br>బొగ్గ జయమ్మ తండ్రి రాజులు | ఆర్‌సిసి రూఫ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల షెడ్<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్<br>తాటాకుల పశువుల పాక | ఖాళీ | రోడ్డు | ఖాళీ | యస్ వెంకటలక్ష్మి | జామ-2<br>మామిడి-3<br>నిమ్మ-1<br>చింత-1<br>వేప-1<br>జామ-1<br>మామిడి-1<br>సీతాఫలం-1 |
| 68 | 23/5 | ప్రభుత్వ మెరక | 2-3. | 72 | సోడె రాము తండ్రి బజారు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల షెడ్ | ఖాళీ | రోడ్డు | బి వెంకటేశ్వర్లు | బి జయమ్మ | జామ-2<br>వేప-1 |
| 69 | 23/5 | ప్రభుత్వ మెరక | 2-4 | 73 | ధనుసరి వెంకటేశ్వర్లు తండ్రి వీరస్వామి | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్<br>ప్రహరీగోడ | ఖాళీ | రోడ్డు | యమ్ రామారావు | యస్ శ్రీను | సీతాఫలం-1<br>జామ-1 |
| 70 | 23/5 | ప్రభుత్వ మెరక | 2-5. | 74 | మొట్టుం రామరావు తండ్రి సీతయ్య | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్ మరియు ప్రహరీగోడ | ఖాళీ | రోడ్డు | యమ్.కనకమ్మ | యమ్ వెంకటేశ్వర్లు | నిమ్మ-1 |
| 71 | 23/5 | ప్రభుత్వ మెరక | 2-80 | 75 | మడకం కనకమ్మ తండ్రి కన్నయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | రోడ్డు | యమ్‌పిపి స్కూల్ | యమ్ రామారావు | .. |
| 72 | 18/8 | ప్రభుత్వ మెరక | 1-9A | 76 | సోడె ముత్తమ్మ భర్త సంకురు | తాటాకుల ఇల్లు | యస్ భీమమ్మ | యస్.బాలరాజు | ఖాళీ | ఖాళీ | .. |
| 73 | 20/2 | పోరంబోకు (ఇల్లు) | | 77 | యమ్ పిపి స్కూల్ | ఆర్‌సిసి రూఫ్<br>సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>ప్రహరీగోడ | ఖాళీ | రోడ్డు | రోడ్డు | యమ్ కన్నమ్మ | సీతాఫలం-5 |
| 74 | 20/3 | ప్రభుత్వ మెరక | 2-8/2 | 78 | సోడే బుచ్చయ్య తండ్రి కన్నయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్ దుర్గయ్య | ఖాళీ | రోడ్డు | ఖాళీ | .. |
| 75 | 20/3 | ప్రభుత్వ మెరక | 2-9 | 79 | సోడే దుర్గయ్య తండ్రి లచ్చయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్ | జి కన్నయ్య | యస్.బుచ్చయ్య | రోడ్డు | ఖాళీ | .. |
| 76 | 20/3 | ప్రభుత్వ మెరక | 2-10. | 80 | గుజ్జ కన్నయ్య భర్త ముత్తయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | యస్.దుర్గయ్య | రోడ్డు | బి భద్రయ్య | .. |
| 77 | 20/3 | ప్రభుత్వ మెరక | 2-11 | 81 | పూనెం భద్రయ్య తండ్రి లచ్చయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | ఖాళీ | బి కన్నమ్మ | ఖాళీ | జామ-2<br>వేప-2 |
| 78 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-12. | 82 | సోడె నరసయ్య తండ్రి మల్లయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | యస్.మల్లయ్య | ఖాళీ | రోడ్డు | జామ-2 |
| 79 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-12/2 | 83 | సోడెకన్నయ్య తండ్రి మల్లయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | యమ్.శేషమ్మ | ఖాళీ | యస్ మల్లయ్య | సుబాబుల్-1 |
| 80 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-12/1 | 84 | సోడె మల్లయ్య తండ్రి చిన్నబ్బి | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్ నరసయ్య | యమ్.శేషమ్మ | యస్ కన్నయ్య | రోడ్డు | చింత-1 |
| 81 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-13/2<br>2-13/1 | 85 | మడకం మహేష్ తండ్రి సత్యం<br>మడకం శేషమ్మ భర్త సత్యం | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల ఇల్లు | యస్ మల్లయ్య | యమ్.వీరబాబు | యమ్ పెంటయ్య | రోడ్డు | జామ-4<br>నిమ్మ-1<br>తాటి-1<br>చింత-1 |
| 82 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-14. | 86 | మడకం పెంటయ్య తండ్రి పెద కన్నయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | యమ్.చిన్నక్క | ఖాళీ | యస్ మహేష్ | జామ-1<br>తాటి-2 |
| 83 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-15. | 87 | మడకం చిన్నక్క భర్త వెంకయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్ పెంటయ్య | యస్.రాజమ్మ | యమ్ లక్ష్మణరావు | యమ్ శేషమ్మ | మామిడి-1<br>జామ-1<br>తాటి-1 |
| 84 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-22/1 | 88 | మడకం లక్ష్మణ రావు తండ్రి బజారు | సిమెంటు రేకుల ఇల్లు<br>బాత్‌రూమ్ | ఖాళీ | యమ్.రాజమ్మ | ఖాళీ | యమ్ చిన్నక్క | మామిడి-1 |
| 85 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-16 | 89 | మడకం రాజమ్మ భర్త పాపయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల షెడ్ | యమ్ లక్ష్మణ రావు | యమ్.బజారు | ఖాళీ | యమ్ కన్నయ్య | మామిడి-2 |
| 86 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-20. | 90 | మడకం కన్నయ్య తండ్రి వెంకయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యమ్ చిన్నక్క | యస్.వెంకమ్మ | యమ్ రాజమ్మ | యమ్ మంగమ్మ | .. |
| 87 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-13. | 91 | మడకం మంగమ్మ భర్త ప్రభాకర్ | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | యమ్.నాగమ్మ | యమ్ చిన్నక్క | యమ్ వీరబాబు | .. |
| 88 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-17. | 92 | మడకం వీరబాబు తండ్రి సింగయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల షెడ్ | రోడ్డు | క.కన్నమ్మ | యమ్.మంగమ్మ | రోడ్డు | .. |
| 89 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-18. | 93 | కోమరం కన్నమ్మ భర్త భూపతి | పెంకుల ఇల్లు<br>సిమెంటు రేకుల రూఫ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యమ్ వీరబాబు | రోడ్డు | యమ్.నాగమ్మ | రోడ్డు | మామిడి-1<br>దానిమ్మ-1<br>జామ-1 |
| 90 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-19. | 94 | మడకం సింగయ్య తండ్రి పిచ్చయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల షెడ్ | యమ్ మంగమ్మ | రోడ్డు | యస్ వెంకమ్మ | క కన్నమ్మ | సీతాఫలం-1 |

6వ పేజీ తరువాయి...

# రాజకీయ నేత హామీలు ఇచ్చాడంటే అమలు చేయాలి



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**డబ్బు లేక సిఎం హామీలను అమలు చేయడంలేదు**
**మాజీ ఆర్థికమంత్రిగా చెబుతున్నా.. అమలుకాని హామీలు ఇవ్వొద్దు**
**పన్నుల రూపంలో వచ్చే ఆదాయం ఎంత? ఎఫ్ఆర్‌బిఎం ద్వారా వచ్చేది ఎంత? : బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్**

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** ఏ రాజకీయ నాయకుడైనా హామీలు ఇచ్చా డంటే అమలు చేయాలని, కానీ సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలన్నీ నీటి మూటల య్యాయని బిజెపి ఎమ్మెల్యే, రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికలముందు పేదలకు 10 లక్షల డబుల్ బెడ్ ఇళ్లు ఇస్తామన్నారు. దాని జాడలేదని, నిరుద్యోగభృతి ఇప్పటి వరకు జాడలేదన్నారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సమా వేశంలో డా.ప్రకాష్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి తుల ఉమ, అశ్వద్ధామరెడ్డి, సుభాషిణిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర పార్టీ తెలంగాణ మీద దృష్టిసారించిందని, బిజెపి, నరేంద్రమోడి మాట ఇస్తే తప్పరని అన్నారు. మహిళా బిల్లు తెచ్చినందుకు ప్రధానికి నరేంద్రమోడికి దన్యవాదాలు తెలిపారు. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా? మనసు ఉంటే మార్గం ఉంటుందని అని చెప్పిన వ్యక్తి కెసిఆర్ అన్నారు. కానీ నిరుద్యోగ భృతి, లక్ష రూపాయల రుణమాఫీ, డబుల్ బెడ్ రూం ఇళ్ల 57 ఏళ్లకు పెన్షన్ ఇస్తా అని సంక్షేమంలో నెంబర్ వన్ అన్న కెసిఆర్ ఎందుకు అమలు చేయలేదు, మనసులేకనా? డబ్బులు లేకనా అంటూ ప్రశ్నించారు. మొదటి ఆర్థిక మంత్రిగా నేను అప్పుడే చెప్పినా హామీలు ఇవ్వడం కాదు, అమలు చేయడం ముఖ్యం అని అంటే అవహేళన చేశారు.

## సిఎం గారూ.. ఇంకెన్నాళ్లీ మోసాలు

### బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి, ఎంపి బండి సంజయ్

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** సిఎం గారూ...ఇంకెన్నాళ్లీ ఈ మోసాలూ అంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. ఈమేరకు పలు ప్రశ్నలను సంధించారు. పాలమూరును దత్తత తీసుకుంటానని ప్రకటించి ఆ జిల్లా ప్రజలను మోసం చేశారన్నారు. కరీంనగర్‌ను డల్లాస్, న్యూయార్క్ మాదిరిగా అభివృద్ధి చేస్తానని మోసం చేశారన్నారు. గజ్వేల్‌ను నెంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తానని హామీలు ఇచ్చి వాళ్లను కూడా మోసం చేశావని అన్నారు. ఇప్పుడు ఓట్లు దండుకునేందుకు కామారెడ్డి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారంటూ మండిపడ్డారు. కామారెడ్డి అభివృద్ధికి నిధులు కేటాయించాలనుకోవడంలో అభ్యంతరం లేదు కానీ, మిగిలిన నియోజకవర్గాల ప్రజలు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. మీకు నిజంగా చిత్తశుద్ది ఉంటే నేరుగా ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలన్నారు. ఎములాడ రాజన్నకు యేటా రూ.100కోట్ల చొప్పున రూ.400కోట్లు ఇస్తానని చెప్పి దేవుడికే శఠగోపం పెట్టావన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం గొప్పగౌరవం

### మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాలలో ఇంటి స్థలం ఇవ్వాలనే ప్రకటన కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ చేయడం ఉద్యమకారులకు ఇస్తున్న గొప్ప గౌరవంగా మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ అన్నారు. గురువారం విలేఖరులతో గాంధీభవన్‌లో మాట్లాడుతూ సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు సంక్షేమ రాజ్యం స్థాపనకు వీలవుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులను గౌరవించిన సోనియాగాంధీకి అండగా ఉద్యమకారులు వుండాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం భౌగోళికంగా ఏర్పాటైనా అసలైన ఆకాంక్ష నెరవేరలేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వైపు నిలబడాలని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమాన్ని కెసిఆర్ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్‌కు తగిన బుద్ధి చెప్పాలి.



బిసి మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్షలో పాల్గొన్న శ్రీనివాసగౌడ్, పొన్నాల లక్ష్మయ్య, మధుసూదనాచారి

## బిసిలను మోసగించిన ఘనత ప్రధానిదే

### సెప్టెంబర్ 19 బిసిలకు పీడదినం: జాజుల శ్రీనివాస్‌గౌడ్

### బిసి మహిళా సంఘం ఆధ్వర్యంలో నిరసన దీక్ష

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** మహిళా బిల్లులో బీసీ మహిళలకు ఉపకోటా కల్పించకుండా ప్రధాని మోదీ బీసీలను మోసం చేసిన రోజు సెప్టెంబర్ 19 బీసీలకు పీడదినమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్ ధ్వజమెత్తారు. గురువారం దోమలగూడలోని బీసీ భవన్‌లో బీసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా బిల్లులో బీసీ మహిళలకు ఉపకోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున మహిళలతో కలసి ఆయన నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తాను బీసీ వర్గానికి చెందిన వాడినని చెప్పుకుంటూ బీసీ లను నమ్మించి మోసం చేసిన ఘనత మోదీకే దక్కిందని విమర్శించారు. పీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ బీసీ ప్రధాని అని మోడీని చెప్పుకోవటానికి సిగ్గనిపిస్తోందని హేళన చేశారు. మాజీ స్పీకర్ మధుసూదనాచారి మాట్లాడుతూ మొదటి స్పీకర్‌గా బీసీలకు రాజకీయ రంగంలో 33శాతం రిజర్వేషన్లు కలినపంచాలని అసెంబ్లీలో తీర్మానం కేంద్రానికి పంపితే కేంద్రం పట్టించుకోకపోవటం దుర్మార్గమని ఆరోపించారు.

## హోంగార్డుపై దాడి కేసులో ఎనిమిది మందికి రెండేళ్ల జైలు

**హైదరాబాద్ (చార్మినార్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** విధి నిర్వహణలో ఓ హోం గార్డుపై దాడి చేసిన కేసులో పాతబస్తీ పార్థివాడకు చెందిన ఎనిమిది మందికి నాంపల్లి చీఫ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు 2 సంవత్సరాల 3 నెలలు జైలు శిక్ష విధించింది. హుస్సేనీఆలం పోలీస్ స్టేసన్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ కథనం ప్రకారం.. 2018 సంవత్సరంలో హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలోని పార్థివాడలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు శ్రీనివాస్‌పై కె.ధర్మ, కె.టీన, కె.అనికేత్, కె.రాజు, కె.బిబిచాంద్, సిహెచ్ శారద, బాబీ డియోల్, కె.సుశీల్ కుమార్ అలియాస్ టింకులు కలిసి దాడి చేశారు. అప్పటి ఎస్ఐ రామునాయుడు దర్యాప్తు చేశారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ అయిన మహేందర్ గౌడ్, సీతారాముడు ,శ్రవణ్ కుమార్, నవీన్‌లు బలమైన సాక్ష్యాలను కోర్టుకు సమర్పించారు. ఈ కేసులో ఎ.పి.పి. ఎం. సుధాకర్ ఫిర్యాదుదారుని తరుపున ప్రతివాదనాలు విన్న నాంపల్లి కోర్టు చీఫ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ డి.దుర్గా ప్రసాద్ ఎనిమిది మంది నింది తులకు రెండేళ్ల మూడు నెలలుజైలుశిక్ష విధించారని ఇన్‌స్పెక్టర్ ఎస్.సురేందర్ తెలిపారు.

## పండితులకు పదోన్నతులు కల్పించాలి

### విద్యాశాఖ మంత్రి సబితకు ఎస్ఎల్‌టిఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల పదోన్నతుల సమయంలోనే పండితులకు కూడా పదోన్నతులు కల్పించాలని స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఎస్ఎల్‌టీఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రెం గౌరీశంకర్‌రావు విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పదోన్నతుల షెడ్యూల్ సమయంలోనే కోర్టు తీర్పు వెలువడే విధంగా కృషి చేయాలని మంత్రిని కోరినట్టు వారు తెలిపారు. స్పందించిన మంత్రి అదే విషయం పట్ల నిరంతరం అధికారులతో సంప్రదిస్తున్నామని.. ఒకటి, రెండు రోజుల్లో తీర్పు వెలువడుతుందని పండితుల పదోన్నతులు జరుగుతాయని మంత్రి విశ్వాసంగా చెప్పారని అసోసియేషన్ నేతలు తెలిపారు. తాము ఎంతో కాలంగా పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్నామని .. ప్రభుత్వం ఎప్పుడో ఉత్తర్వులను ఇచ్చినప్పటికీ వాటిపై కొందరు కోర్టును ఆశ్రయించడంతో పండితుల పదోన్నతులు వాయిదా పడ్డాయని.. అప్పటి నుంచి వాయిదా పడుతూనే వస్తున్నాయన్నారు. కనీసం ఈ షెడ్యూల్‌లోనైనా పదోన్నతులు కల్పించాలని వారు మంత్రిని కోరినట్టు తెలిపారు.


| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 91 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-21. | 95 | పూనెం ముత్తమ్మ భర్త ముత్తయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్ | యస్ మంగమ్మ | రోడ్డు | యస్.సీతారామయ్య | యస్ సింగయ్య | .. |
| 92 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-21/1 | 96 | సోడే సీతరామయ్య తండ్రి వెంకయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్ | యస్ కన్నయ్య | రోడ్డు | యస్. బజారు | పి ముత్యమ్మ | జామ–1 |
| 93 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-22. | 97 | మడకం బజారు తండ్రి వెంకయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్ | యస్ రాజమ్మ | రోడ్డు | యస్.దేవయ్య | యస్ సీతారామయ్య | మామిడి–1<br>జామ–1<br>సీతాఫలం–2 |
| 94 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-23. | 98 | మడకం దేవయ్య తండ్రి పిచ్చయ్య | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల పాక<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్<br>చవటి మిద్దె | ఖాళీ | రోడ్డు | యస్.మహాలక్ష్మి | యస్ బజారు | నిమ్మ–2<br>జామ–2 |
| 95 | 13/3 | ప్రభుత్వ మెరక | 2.24. | 99 | మడకం మహాలక్ష్మి భర్త పిచ్చయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్ | ఖాళీ | రోడ్డు | యస్.జోగయ్య | యస్ దేవయ్య | .. |
| 96 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-25/1<br>2-25 | 100 | సోడే కృష్ణవేణి భర్త జోగయ్య<br>సోడే బుల్లెమ్మ భర్త జోగయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్<br>తాటాకుల పందిరి | ఖాళీ | రోడ్డు | యస్.మహాలక్ష్మి | యస్ మహాలక్ష్మి | కొబ్బరి–3<br>నిమ్మ–2<br>దానిమ్మ–1<br>అశోక–2<br>వేప–1<br>సుబాబుల్–1<br>నేరేడు–1<br>టేకు–4 |
| 97 | 12/4 | పోరంబోకు ( ఇల్లు) | 2-39 | 101 | సోడే లక్ష్మణ్ తండ్రి తమ్మయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్ | ఖాళీ | యస్.రాజు | పి.తమ్మయ్య | యస్ బుల్లెమ్మ | జామ–1<br>తాటి–1 |
| 98 | 12/4 | పోరంబోకు ( ఇల్లు) | 2-38 | 102 | సోడే రాజులు తండ్రి దూలయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్ | యస్ లక్ష్మణ్ | యస్.మహాలక్ష్మి | పి నాగదీపిక | యస్ కృష్ణవేణి | .. |
| 99 | 12/4 | పోరంబోకు ( ఇల్లు) | 2.37 | 103 | సోడే వెంకయ్య తండ్రి నాగులు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్ | యస్ రాజులు | రోడ్డు | గ్రామపంచాయితీ | యస్ బుల్లెమ్మ | .. |
| 100 | 12/4 | పోరంబోకు ( ఇల్లు) | | 104 | గ్రామ పంచాయితి | ఆర్‌సిసి రూఫ్ | ఖాళీ | రోడ్డు | పోస్టు ఆఫీస్ | యస్ వెంకయ్య | .. |
| 101 | 12/4 | పోరంబోకు ( ఇల్లు) | | 105 | పోస్టు ఆఫీస్ | సిమెంటు రేకుల ఇల్లు | యస్ రామయ్య | రోడ్డు | సిసి రోడ్ | గ్రామపంచాయితీ | .. |
| 102 | 12/4 | పోరంబోకు ( ఇల్లు) | 2-41 | 106 | సోడే రామయ్య తండ్రి ముత్తయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల రూఫ్<br>బోర్‌వెల్ | పి జానకి | పోస్టు ఆఫీసు | సిసి రోడ్ | ఖాళీ | సీతాఫలం–1 |
| 103 | 12/4 | పోరంబోకు ( ఇల్లు) | 2-34 | 107 | పూనెం మణి దీపిక తండ్రి సిద్దయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్ | పి తమ్మయ్య | యస్.రామయ్య | సిసి రోడ్ | యస్ రాజులు | జామ–1 |
| 104 | 12/4 | పోరంబోకు ( ఇల్లు) | 2-33 | 108 | పూనెం తమ్మయ్య తండ్రి లక్ష్మయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్ | యస్ రాజయ్య | పి.మణిదీపిక | సిసి రోడ్ | యస్ లక్ష్మయ్య | జామ–1 |
| 105 | 12/4 | పోరంబోకు ( ఇల్లు) | 2-32 | 109 | సోడే రాజయ్య తండ్రి కన్నయ్య | తాటాకుల ఇల్లు<br>తాటాకుల పందిరి<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్ | వి బాబురావు | పి.తమ్మయ్య | సిసి రోడ్ | ఖాళీ | జామ–1 |
| 106 | 12/10 | పోరంబోకు ( ఇల్లు) | 2-31 | 110 | పెట్టి బాబురావు తండ్రి కన్నయ్య | తాటాకుల ఇల్లు | యస్ జయసుధ | యస్.రాజయ్య | సిసి రోడ్ | వి సత్యం | .. |
| 107 | 12/10 | పోరంబోకు ( ఇల్లు) | 2-30 | 111 | పెట్టి సత్యం తండ్రి రాముడు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్ | యస్ దులయ్య | యస్.రాజయ్య | వి బాబురావు | యస్ రత్తమ్మ | మామిడి–1 |
| 108 | 12/10 | పోరంబోకు ( ఇల్లు) | 2-29/1<br>2-29/2 | 112 | మడకం రత్తమ్మ భర్త వెంకయ్య<br>మడకం వీరబాబు తండ్రి వెంకటేష్ | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్ | యస్ దులయ్య | ఖాళీ | వి సత్యం | యమ్ వెంకమ్మ | జామ–1<br>చింత–1<br>వేప–1 |
| 109 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-29. | 113 | మడకం వెంకమ్మ భర్త వెంకయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీ | ఖాళీ | యమ్ రత్తమ్మ | ఖాళీ | .. |
| 110 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-28/2 | 114 | సోడే నారాయణ తండ్రి దులయ్య | తాటాకుల ఇల్లు | యస్ లక్ష్మయ్య | యమ్.వెంకమ్మ | ఖాళీ | యస్ లక్ష్మయ్య | .. |
| 111 | 12/10 | పోరంబోకు ( ఇల్లు) | 2-27 | 115 | మడకం లక్ష్మయ్య తండ్రి వెంకయ్య | ఆర్‌సిసి రూఫ్<br>సిమెంటు రేకుల రూఫ్<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్ | యస్ పోసయ్య | వి.బాబురావు | యస్ దూలయ్య | యస్ దూలయ్య | మామిడి–3<br>సీతాఫలం–3 |
| 112 | 12/5 | పోరంబోకు ( ఇల్లు) | 2-28/1 | 116 | సోడే తూలయ్య తండ్రి కన్నయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్ | యస్ వీరభద్రం | యస్.నారాయణ | యస్ లక్ష్మయ్య | యస్ లక్ష్మయ్య | .. |
| 113 | 12/5 | పోరంబోకు ( ఇల్లు) | 2-28 | 117 | సోడే లక్ష్మయ్య తండ్రి దూలయ్య | ఆర్‌సిసి రూఫ్<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్<br>తాటాకుల రూఫ్ షెడ్ | యస్ వీరభద్రం | యస్.నారాయణ | ఖాళీ | ఖాళీ | జామ–1 |
| 114 | 12/5 | పోరంబోకు ( ఇల్లు) | 2-8/1 | 118 | సోడే రత్తమ్మ భర్త లచ్చయ్య | తాటాకుల ఇల్లు | యస్ వీరభద్రం | యస్.లక్ష్మయ్య | యస్ వీరభద్రం | ఖాళీ | .. |
| 115 | 12/5 | పోరంబోకు ( ఇల్లు) | 2-26/1 | 119 | సోడే వీరభద్రం తండ్రి బోజ్జి | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్<br>తాటాకుల పందిరి | ఖాళీ | యస్.లక్ష్మయ్య | యస్ పోసయ్య | ఖాళీ | మామిడి–1<br>సీతాఫలం–1<br>నేరేడు–1 |
| 116 | 12/5 | పోరంబోకు ( ఇల్లు) | 2-26/2 | 120 | సోడే పోసమ్మ భర్త బోజ్జి | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్<br>తాటాకుల పందిరి | ఖాళీ | యమ్.లక్ష్మయ్య | యస్ వీరభద్రం | యస్ వీరబాబు | కొబ్బరి–1<br>జామ–3<br>సీతాఫలం–1<br>వేప–1<br>సుబాబుల్–2 |
| 117 | 12/5 | పోరంబోకు ( ఇల్లు) | 2-26 | 121 | సోడే వీరబాబు తండ్రి బోజ్జి | తాటాకుల ఇల్లు | ఖాళీ | సోలార్ | యస్ పోసమ్మ | ఖాళీ | .. |
| 118 | 12/5 | పోరంబోకు ( ఇల్లు) | - | 122 | సోలార్ లైట్ | సోలార్ లైట్ | ఖాళీ | ఖాళీ | యస్ వీరబాబు | ఖాళీ | .. |
| 119 | 18/2 | ప్రభుత్వ మెరక | - | 123 | కట్టం అక్కమ్మ తండ్రి తమ్మయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల<br>బాత్‌రూమ్ | । | : | : | : | .. |
| 120 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-61 | 124 | కట్టం లక్ష్మణరావు తండ్రి వీరయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్<br>తాటాకుల షెడ్ | క.విజయ్‌కుమార్ | రోడ్ | ఖాళీస్థలం | క.సరోజిని | మునగ–1 |
| 121 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-63 | 125 | కట్టం విజయ్‌కుమార్ తండ్రి వీరయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | క.వెంకటేష్ | క.లక్ష్మణరావు | ఖాళీస్థలం | క.కన్నమ్మ | బాదం–1<br>జామ–1 |
| 122 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-61/2 | 126 | కట్టం వీరయ్య తండ్రి లచ్చయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | క.కన్నమ్మ | క.విజయ్‌కుమార్ | క.చినరాజులు | మునగ–1<br>టేకు–1<br>వేప–1 |
| 123 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-62 | 127 | కట్టం వెంకటేశ్వర్లు తండ్రి పెదరాజులు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | క.విజయ్‌కుమార్ | ఖాళీస్థలం | క.వీరయ్య | .. |
| 124 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-61/1 | 128 | కట్టం కన్నమ్మ భర్త చెన్నకేశవరావు | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | క.వీరయ్య | రోడ్ | క.విజయ్‌కుమార్ | క.చినరాజులు | జామ–1<br>నిమ్మ–1 |
| 125 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-60<br>2-60/1 | 129 | కట్టం చినరాజులు తండ్రి లచ్చయ్య<br>కట్టం వీరేష్‌కుమార్ తండ్రి చినరాజులు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>మోటర్‌బోర్ | ఖాళీస్థలం | రోడ్ | క.కన్నమ్మ | క.శ్రీను | మామిడి–1<br>జామ–3<br>దానిమ్మ–1 |
| 126 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-59 | 130 | కట్టం శ్రీను తండ్రి పెదరాజులు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | క.రామయ్య | రోడ్ | క.చినరాజులు | క.పెరుమాళ్ళు | .. |
| 127 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-58 | 131 | కట్టం రామయ్య తండ్రి పెదరాజులు | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల షెడ్<br>వంట పాక | ఖాళీస్థలం | క.శ్రీను | క.వీరయ్య | క.నాగమణి | మామిడి–1<br>కొబ్బరి–1<br>సీతాఫలం–1<br>నిమ్మ–1, జామ 2<br>టేకు–1 |
| 128 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-56 | 132 | కట్టం నాగమణి భర్త పెదరాజులు | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>కోళ్ల పాక | ఖాళీస్థలం | క.పెరుమాళ్ళు | క.రామయ్య | ఖాళీస్థలం | దానిమ్మ–1<br>నిమ్మ–1<br>బాదం–1<br>రావి–1<br>జువ్వి–1 |
| 129 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-55 | 133 | కట్టం పెరుమాళ్లు తండ్రి పెదరాజులు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | క.నాగమణి | రోడ్ | క.శ్రీను | ఖాళీస్థలం | సీతాఫలం–1<br>నిమ్మ–3<br>దానిమ్మ–1 |
| 130 | 12/2 | పోరంబోకు ( ఇల్లు) | 2-53 | 134 | కట్టం భద్రమ్మ భర్త వెంటయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యమ్.రాంబాబు | రోడ్ | ఖాళీస్థలం | రోడ్ | మామిడి–2<br>జామ–1<br>సీతాఫలం–1 |
| 131 | 12/2 | పోరంబోకు ( ఇల్లు) | 2-50 | 135 | మచ్చు రాంబాబు తండ్రి మల్లయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>వంటపాక | ఖాళీస్థలం | క.భద్రమ్మ | ఖాళీస్థలం | రోడ్ | సీతాఫలం–1<br>నిమ్మ–1 |
| 132 | 12/3 | ప్రభుత్వ మెరక | 2-48/1 | 136 | పీసం భద్రయ్య తండ్రి ధర్మయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఐ.లాలమ్మ | రోడ్ | చింత–1 |
| 133 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-48 | 137 | పీసం ముత్తమ్మ భర్త ధర్మయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు | ఖాళీస్థలం | పి.భద్రయ్య | ఐ.లాలమ్మ | రోడ్ | .. |
| 134 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-47 | 138 | ఇరకం లాలమ్మ భర్త ముత్తయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | పి.నారాయణ | పి.భద్రయ్య | జామ–2<br>మునగ–1<br>సుబాబుల్–2 |
| 135 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-46 | 139 | పీసం నారాయణ తండ్రి ముత్తయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>వంటపాక | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఐ. లాలమ్మ | మునగ–1<br>సీతాఫలం–1<br>వేప–1<br>సుబాబుల్–1 |
| 136 | 12/2 | పోరంబోకు ( ఇల్లు) | 2-54/2 | 140 | మడకం మహలక్ష్మి భర్త రాజయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యమ్.భద్రయ్య | రోడ్ | రోడ్ | యస్.లక్ష్మి | సీతాఫలం–3 |
| 137 | 12/2 | పోరంబోకు ( ఇల్లు) | 2-54/1 | 141 | మడకం భద్రయ్య తండ్రి ముత్తయ్య | ఆర్‌సిసి రూఫ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యమ్.మహాలక్ష్మి | యమ్.బజారు | రోడ్ | సిసి రోడ్ | జామ–2<br>కొబ్బరి–1<br>సీతాఫలం–10 |
| 138 | 12/2 | పోరంబోకు ( ఇల్లు) | 2-52 | 142 | మడకం బజారు తండ్రి చిన్నబ్బి | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ | యమ్.శ్రీరాములు | యమ్.భద్రయ్య | రోడ్ | యస్.శ్రీరంజని | జామ–1<br>సీతాఫలం–1 |
| 139 | 12/3 | ప్రభుత్వ మెరక | 2-51 | 143 | మచ్చు శ్రీరాములు తండ్రి మల్లయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | యమ్.బజారు | రోడ్ | ఖాళీస్థలం | జామ–1 |
| 140 | 12/2 | పోరంబోకు ( ఇల్లు) | 2-40 | 144 | సోడె లక్ష్మి భర్త రామయ్య | ఆర్‌సిసి రూఫ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ | యస్.రామయ్య | రోడ్ | రోడ్ | రోడ్ | మామిడి–1<br>సీతాఫలం–1 |
| 141 | 12/2 | పోరంబోకు ( ఇల్లు) | 2-41/1 | 145 | సోడె నాగేశ్వరరావు తండ్రి రామయ్య | సిమెంటు రేకుల ఇల్లు | సిరామణి | యస్.లక్ష్మి | రోడ్ | రోడ్ | కొబ్బరి–1<br>మామిడి–2<br>జామ–2<br>నేరేడు–1 |
| 142 | 12/2 | పోరంబోకు ( ఇల్లు) | 2-41/2 | 146 | సోడె శ్రీరంజని భర్త రామారావు | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల ఓపెన్‌షెడ్ | ఖాళీస్థలం | యస్.నాగేశ్వరరావు | యమ్.బజారు | రోడ్ | .. |
| 143 | 12/3 | ప్రభుత్వ మెరక | 2-42 | 147 | పెట్టి బుచ్చయ్య తండ్రి రాముడు | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్.కన్నయ్య | ఖాళీస్థలం | యస్.సరోజిని | రోడ్ | జామ–1 |
| 144 | 12/3 | ప్రభుత్వ మెరక | 2-49 | 148 | సోడె తమ్మయ్య తండ్రి దూలయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పి.భద్రయ్య | ఖాళీస్థలం | రోడ్ | పి.బుచ్చయ్య | .. |
| 145 | 12/3 | ప్రభుత్వ మెరక | 2-43 | 149 | సోడె కన్నయ్య తండ్రి బజారు | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్.కన్నమ్మ | పి.బుచ్చయ్య | రోడ్ | రోడ్ | జామ–4<br>సీతాఫలం–2 |

7వ పేజీ తరువాయి...

# శర్వాకు జోడీగా కృతిశెట్టి

## కృతికి బర్త్‌డే విషెస్ తెలియజేసిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ

టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వరుస సక్సెస్‌ఫుల్ చిత్రాలను నిర్మిస్తోంది.. ఈసంస్థ నిర్మిస్తున్న చిత్రాల్లో శర్వానంద్ 35వ సినిమాఒకటి.. భలే మంచి రోజు , శమంతకమణి, దేవ్ దాస్,హీరో వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న శ్రీరామ్ ఆదిత్య ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తు న్నారు.. మొదటి చిత్రం ఉప్పెనతోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన కృతిశెట్టి ఈచిత్రంలో శర్వానంద్35వ సినిమా ఒకటి.. భలే మంచి రోజు, శమంతకమణి, దేవ్ దాస్, హీరో వంటి చిత్రాలతో మంచి గుర్తింపు పొందిన శ్రీరామ్ ఆదిత్య ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తునానరు.. మొదటి చిత్రం ఉప్పెన తోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన కృతిశెట్టి ఈచిత్రంలో శర్వా నంద్‌కు జోడీగా నటిస్తోంది.. తాజాగా ఆమెపుట్టినరోజు సందర్భంగా ఆమెకు శుభా కాంక్షలు చెబుతూ స్పెషల్ వీడియోను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో కృతిశెట్టి అందంగా ,క్యూట్‌గా కన్పిస్తూ అందరినీ ఆకట్టుకుంటోంది.. ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ వేరవేగంగా జరుగుతోంది.. ఒక షెడ్యూల్ మినహా మిగతా షూటింగ్ మొత్తం పూర్తయింది.. అక్టోబర్ నుంచి ప్రచార కార్య క్రమాలు వేగం పెంచనున్నారు.. ఇంట్రెస్టింగ్ పాత్రలో శర్వానంద్ ఈచిత్రంలో కన్పించనున్నారు.. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు.



# మనసులను గెల్చుకునే ...'మట్టికథ'

అజయ వేద్, మాయ, కనకవ్వ, దయానంద్‌రెడ్డి, బలగం సుధాకర్‌రెడ్డి ప్రధానపాత్రల్లో నటించిన సినిమా మట్టికథ.. ఈచిత్రాన్నిమైక్ మైవీస్ బ్యానర్‌పై అప్పిరెడ్డి నిర్మిస్తున్నారు.. సహనిర్మాత సతీష్ మంజీర , పవన్ కడియాల దర్శకత్వం వహించారు. మట్టి కథ సినిమా ఇండో ఫ్రెంచ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో మూడు కేటగిరీల్లో అవార్డులతోపాటు 9 అంతర్జాతీయ ఫిల్మ్‌ఫెస్టివల్స్ లో అవార్డులను గెల్చుకుంది.. చరిత్ర సృష్టించిఆంది.. ఈమూవీ ఈనెల 22న థియేటర్లలో విడుదల




కానుంది.. ఈసందర భ్ంగాహైదరాబాద్‌లో స్పెషల్ ప్రివ్యూను ఏర్పాటు చేశారు. హీరో అజయ్ వేద్ మాట్లాడారు.. మట్టి కథకు వస్తున్న స్పందన చూస్తేటే చాలా సంతోష ంగాఉందన్నారు. మా మూవీకి సంబంధించిన ఏ చిన్న వీడియోలు అయినా వైరల్ అవుతున్నాయని అన్నారు. ఇపుడు థియేటర్లదాకా రావటం హ్యాపీగాఉందన్నారు. ఈనెల 22న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామని అన్నారు. ఈచిత్రం కచ్చితంగా అందరికీ నచ్చితీరుతుందన్నారు.కార్యక్రమంలో దర్శకుడ పవన్ కడియాల,రుచిత, నటుడు అక్షయ్, యాక్టర్ రాజు ఆలూరి, నిర్మాత అప్పిరెడ్డి మాట్లాడారు.

# 'నరకాసుర' లిరికల్ సాంగ్

పలాస ఫేమ్ రక్షిత్ అట్లూరి హీరోగా నటిస్తున్న సినిమా నరకాసుర.. అపర్ణ జనార్ధన్, సంకీర్తన విపిన్ హీరోయిన్లుగా కన్పించబోతున్నారు. ఈసినిమాను సుముఖ క్రియేషన్స్ ఐడియల్ ఫిలిం మేకర్స్ బ్యానర్స్‌పై డాక్టర్ అజ్జా శ్రీనివాస్ నిర్మిస్తున్నారు. సెబాస్టియన్ నోవా అకోస్టా జూనియర్ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో తెలుగుతోపాటు హిందీ, తమిళ, మలయాళ,కన్నడ భాషల్లో



ఈచిత్రం విడుదల కానుంది.. తాజాగా నరకాసుర చిత్రం నుంచి నిన్ను వదిలి.. అనే లిరికల్ సాంగ్‌ను స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి విడుదల చేశారు. పాట చాలా బాగుందన్న ఆయన మూవీ టీమ్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు. శ్రీరామ్ తపస్వి సాహిత్యం అందించారు. ప్రేమలోని ఎమోషన్ బాండింగ్ చూపిస్తూ సాగుతుందీ పాట... అందమైన ఈ పాటను అంతే ఆనందంగా పిక్చరైజ్ చేసినట్టు లిరికల్ సాంగ్‌లోని విజువల్స్ ద్వారా తెలుస్తోంది..

7వ పేజీ తరువాయి

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 146 | 12/3 | ప్రభుత్వ మెరక | 2-44 | 150 | సాడి చిన్నక్క భర్త బజారు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | [illegible] | [illegible] | [illegible] | [illegible] | .. |
| 147 | 12/3 | ప్రభుత్వ మెరక | 2-45 | 151 | సాడి పుల్లమ్మ భర్త చిన్నక్క | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | [illegible] | [illegible] | [illegible] | [illegible] | .. |
| 148 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | – | 152 | పాయం మంగమ్మ భర్త చంద్రశేఖర్ | తాటాకుల ఇల్లు బాత్‌రూమ్ | – | – | – | – | .. |
| 149 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | – | 153 | కట్టం నాగ విజయలక్ష్మి తండ్రి చిన రాజులు | తాటాకుల ఇల్లు | – | – | – | – | .. |

పైన తెలిపిన రూఢీ ప్రకటన నిమిత్తం వచ్చిన అభ్యంతరములు అన్నియూ పరిశీలించిన పిదప 2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం 30/2013. బొగ్గుగనులు, ఇను పరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరుభూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వట గాని తొలగించుట గాని చేయవలెను.

పునరావాస మరియు పునఃస్థాపన ప్రతిపాదన ఉత్తర్వులు దీనికి జతపరచడమైనది.

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కూనవరం యూనిట్, చింతూరు నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం



న్యూ ఫోటో షూట్ మాళవిక శర్మ

# సూర్యతేజ 'భరతనాట్యం'

పాపులర్ పబ్లిసిటీ డిజైనర్ ధని ఏలే తనయుడు సూర్యతేజ ఏలే, తన తొలి సినిమా దొరసానితో ప్రశంసలు అందుకున్న కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహిస్తున్న చిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు. సూర్యతేజ హీరోగా నటించటమేకాకుండా దర్శకుడు కెవిఆర్ మహేంద్రతో కలిసి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగులు కూడ రాశారు.. పీఆర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై పాయల్ సరాఫ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మీనాక్షి గోస్వామి హీరోయిన్‌గా నటిస్తోంది. మేకర్స్ తాజాగా



గురువారం టైటిల్,ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. చిత్రానికి భరతనాట్యం అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ యూనిక్‌గా డిజైన్ చేశారు.. క్రైమ్ కామెడీగా రూపొందుతోంది.. పోస్టర్‌లో సూర్యతేజ షేడ్స్ తో ట్రెండీ, స్టైలిష్ఆ కన్పిస్తున్నారు. అతన్ని పూలతీగ చుట్టుకోటం ఆసక్తికరంగా మారిం ది.. పోస్టర్ ప్లజెంట్ బ్యాక్‌డ్రాప్‌లో ఉంది.. మీనాక్షిగోస్వామి, వైవా హర్ష, హర్షవర్ధన్, అజయ్ ఘోష్, సలీం ఫేకు,టెంపర్ వంశీని కూడ పోస్టర్‌లో చూడవచ్చు.. చాలా మంది ప్రముఖ హాస్యనటులు నటిస్తున్నారు.. హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని తెలుస్తోంది. భరతనాట్యానికి సినిమాకు కనెక్ట్ ఉంటుందని తెలిసింది.. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ఉంది.. వివేక్‌సాగర్ సంగీతం అందిస్తున్నారు.

# భావోద్వేగాలతో కూడిన ఓ అందమైన ప్రయాణం

కన్నడలో ఘన విజయం సాధించిన సప్త సాగర దాచే ఎల్లో చిత్రాన్ని సప్తసాగరాలు దాటి పేరుతో టాలీవుడ్ సంస్థ పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ తెలుగు ప్రేక్షకులకు అందిస్తోంది.. రక్షిత్‌శెట్టి హీరోగా నటిస్తూ నిర్మించిన చిత్రమిది.. హేమంత్‌ఎంరావు దర్శకత్వం వహించారు. రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటించింది. ఈనెల 22న ఈచిత్రం విడుదల కానుంది. ఈనేపథ్యంలో హీరో రక్షితశెట్టి మీడియాతో మాట్లాడారు. ఆయన మాట ల్లోనే... దర్శకుడు హేమంత్‌తో ఇది నాకు రెండో సినిమా. తన మొదటి సినిమాలో నేను నటించాను.. తన రెండో సినిమా కూడ నాతో చేయాలని అనుకున్నారు.. కానీ అపట్లో కుదరలేదు. ఇపుడు మూడో సినిమాకు కుదిరింది.. దర్శకుడిగా ఆయనది ఒక విభిన్నమైన శైలి. ఈచిత్రాన్నిమొదట రెండు భాగాలుగా అని అనుకో లేదు.. అయితే షూటింగ్ సమయంలో ప్రధాన పాత్రలు మను-ప్రియ మధ్య కెమిస్ట్రీ చూసి హేమంత్ రెండు భాగాలుగా చెప్పాలని అనుకు న్నారు.. ఆయనకు ఏం చేయాలిఅనేది క్లారిటీ ఉంటుంది.. కొంత భాగం షూటింగ్ అయ్యాక రెండు భాగాలుగా విడుదల చేయాలని ఆయన భావించారు. 2010లో జరిగే కథ ఇది.. క్యాసెట్లతో ముడిపడి ఉంటుంది.. గత దశాబ్దంలో నటుడిగా బలమైన ఉనికిని ఏర్పరచుకోవటానికి నేను దర్శకత్వం వహించటం మానుకున్నాను.. ఇపుడు నేను కథల సంపదను పోగుచేసుకుని దర్శకత్వం , రచనకు తిరిగిరావాలని ప్లాన్‌చేస్తు న్నాను.. పీపుల్‌మీడియా ఫ్యాక్టరీకి చెందిన దివ్య నాకు చాలా కాలంగా తెలుసు.. నటుడిగా స్ట్రైట్ తెలుగు సినిమా చేయటానికి సిద్ధంగా ఉన్నాను.. కానీ చిత్రనిర్మాతగా, నాకు తెలుగు భాషపై దాని సాహిత్యం, జానపదాలపై లోతైన అవగాహన అవసరమని నేను నమ్ముతున్నాను.. ఈచిత్రానికి సంబంధించి క్లైమాక్స్‌కు దారితీసేసన్నివేశాలు హేమంత్ కథనంలో ఒక అద్భుతమైన సందర్భం.. నా క్యారెక్టర్‌లో లైనమై, నేరేషన్‌లో ఎమోషనల్‌గా పయనించాను.



# అక్కినేని పాన్‌ఇండియా అవార్డులు

## 10 రాష్ట్రాలకు చెందిన సినీ,సామాజిక ప్రముఖులకు ఘనసత్కారం

దివంగత అక్కినేని నాగేశ్వరరావు శతజయంతిని పురస్కరించుకుని ఎఫ్‌టిపిసి ఇండియా, తెలుగు సినిమా వేదిక సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన ఏఎన్నార్ సెంటినరీ పాన్‌ఇండియా అవార్డుల వేడుక ప్రసాద్ ల్యాబ్స్‌లో వైభవంగా జరిగింది.. సీనియర్ నటుడు మురళీమోహన్, నిర్మాతలు రమేష్ ప్రసాద్, దామోదర్ ప్రసాద్, తమ్మారెడ్డి భరద్వాజ, వైవిఎస్ చౌదరి, ప్రసన్నకుమార్, సామాజికవేత్త



వరలక్ష్మి ,ఫిట్నెస్ ట్రైనర్ అను ప్రసాద్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. ఈవేడుకలో సినీ సామాజిక వర్గాలకు చెందిన వారిని ఘనంగా సత్కరించారు.. సంస్థ వ్యవస్థాపకుడు చైతన్య జంగా, వీస్ విజయ్‌వర్మ పాకలపాటి వివిధ రంగాలకు చెందిన ఇంతమందిని ఒక్క చోటకు చేర్చి సత్కరించటం అభినందనీయమని మురళీమోహన్ అన్నారు.. నిత్య విద్యార్థిగా ఉండే ఆయన తత్వం ఎంతో ఆదర్శప్రాయమని తమ్మారెడ్డి అన్నారు.. దామోదరప్రసాద్ మాట్లాడుతూ, మా అందరికీ ఆయన ఓ టీచర్‌లాంటి వారని అన్నారు. సినిమా పరంగా కుటుంబ పరంగా ఆయనతో తమ సాన్నిహిత్యం ఎంతో మధురమైందని రమేష్ ప్రసాద్ అన్నారు. చైతన్య జంగా మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా మరోసారి ఆయన్ని స్మరించుకునేలా చేయాలనేఉద్దేశ్యంతో 10 రాష్ట్రాలకు చెందిన ప్రముఖులను సత్కరించుకునే ఈకార్యక్రమాన్నిచేపట్టామని అన్నారు.. తెలుగు సినిమా వేదిక అధ్యక్షుడు వీస్ విజయ్ వర్మ పాకలపాటి, తదితరులు మాట్లాడారు.

# అమ్మమ్మ పాత్రలూ చేస్తాను..అయితే..

హీరో విరాట్ కర్మ హీరోగా శ్రీకాంత్‌అడ్డాల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం పెదకాపు-1. ద్వారకా క్రియేషన్స్ పై మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మించిన ఈచిత్రానిన ప్రతిష్టాత్మకంగా రూపొంది స్తున్నారు.ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. సెప్టెంబర్ 29న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా ఈచిత్రంలో కీలకపాత్రలో నటించిన అనసూయ భరద్వాజ్ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. ఈచిత్రంలో చాలా ముఖ్యమైన పాత్రలో కన్పిస్తాను.. ఇపుడే ఆ పాత్ర పేరు, స్వభావం గురించి పూర్తిగా చెప్పకూడదు.. ప్రేక్షకులు పెదకాపుతో కచ్చితంగా కనెక్ట్ అవుతారు.. సినిమాచూసిన తర్వాత నా పాత్ర ఇంకా ఇంపాక్ట్‌ఫుల్‌గా ఉంటుంది.. ఇందులో నాపేరు నాకు చాలా కొత్తగా అన్పించింది.. సినిమా విడుదల తర్వాత అందరూ ఆ పేరుతోనే పిలుస్తారనే నమ్మకం ఉంది. రంగస్థలం తర్వాత నన్ను రంగమ్మత్తగా ఎక్కువగా గుర్తుపెట్టుకున్నారు. ఆ పాత్ర ఒక బారసెట్ చేసింది.. అయితే నేను మాత్రం విభిన్నమైన పాత్రలు చేయ టానికి నా వంతుగా ప్రయత్నిస్తున్నాను.. విమానం లో సుమతి పాత్రలో విభిన్నంగా కన్పిం చాను.. ఇపుడు పెదకాపులోచేసిన పాత్ర కూడ చాలా బలంగా, వైవిధ్యంగా ఉంటుంది.. పెదకాపు చాలా రాఫిల్మ్.. నా పాత్రలోకొన్ని బోల్డ్ డైలాగులు కూడ ఉన్నా యి. శ్రీకాంత్‌గారు ఇందు లో నటించటం బిగ్ సర్‌ప్రైజ్.. నిజంగా ఆయన నటిస్తున్నారని మొదట్లో తెలియదు.. శ్రీకాంత్ గారు చాలా ఈజ్‌తో ఆ పాత్రనుచేశారు. ప్రేక్షకులు కూడ సర్‌ప్రైజ్ అవుతారు.. ఈచిత్రంలో ప్రతి పాత్రను చాలా జాగ్రత్తగా ప్రత్యేకంగా డిజైన్ చేశారు.



ప్రతి పాత్రకు ఒక మేకోవర్ ఉంది.. ఈసినిమా చాలా మంచి అనుభవం.. విరాట్ కర్ణ ఈచిత్రం కోసం చాలా కష్టపడ్డాడు.. షూటింగ్‌లో చాలా దెబ్బలు కూడతగిలాయి.. తనది చాలా మంచి మనస్తత్వం.. ఇందులో ప్రతిపాత్ర ఫెరోషియస్‌గా ఉంటుంది. ద్వారకా క్రియేషన్స్ నాకు ఇష్టమైన సంస్థల్లో ఒకటి.. మిర్యాల రవీంద్రరెడ్డిగారు ఎక్కడా రాజీప డకుండా అత్యున్నత ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈచిత్రాన్ని భారీగా నిర్మించారు.. అన్నిరకాల పాత్రలు చేస్తాను. అమ్మమ్మ పాత్ర కూడ చేస్తాను. అయితే ఆపాత్ర చూసిన తర్వాత అమ్మమ్మగురించి మాట్లాడుకునేలా ఉండాలి.

# సుహాస్ 'కేబుల్‌రెడ్డి' ఫస్ట్‌లుక్

వరుస విజయాలతో దూసుకుపోతున్న వెరీ టాలెంటెడ్ సుహాస్ తన చిత్రాల ఎంపికతో సర్‌ప్రైజ్ చేస్తున్నారు.. కెరీర్ ప్రారంభం నుంచి యూనిక్ కథలను ఎంచుకుంటున్నారు.. ప్రస్తుతం సుహాస్ చేస్తున్న చిత్రం కేబుల్‌రెడ్డి. ఈచిత్రానికి శ్రీధర్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ఫ్యాన్ మేడ్ ఫిలింస్ బ్యానర్‌పై బాలు వల్లు, ఫణి ఆచార్య, మణికంఠ జెఎస్ నిర్మిస్తు న్నారు.. ఇపుడు విడుదలైన ఈసి నిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో సుహాస్‌ని కేబుల్‌రెడ్డిగా టైటిల్ రోల్‌లో ప్రజెంట్ చేసింద. టైటిల్ ఫస్ట్‌లుక్ పోస్టర్ సుహాస్ కేబుల్ డిష్ ఓనర్‌గా నటిస్తున్నట్టు తెలుస్తోంది. పోస్టర్‌లో 2000 శకం ప్రారంభం లో వాడిన చాలా పోర్టబుల్ టివిలు కన్పిసు న్నాయి. .. ఈసినిమాలో సుహాస్‌కు జోడీగా షాలిని కొండేపూడి నటిస్తోం ది... స్మరణ్‌సాయి సంగీతం అందిస్తున్నారు.. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది.



# 'నీ వెంటే నేను..అంటున్న 'సినీబజార్'

ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు హీరోహీరోయిన్లుగా పరిచయం అవుతున్న విభిన్న ప్రేమకథాచిత్రం నీ వెంటే నేను.. శ్రీవెంకట సుబ్బలక్ష్మి మూవీస్ పతా కంపై అన్వర్ దర్శకత్వంలో వెంట్రావు మోటుపల్లి నిర్మిస్తున్న ఈచిత్రంతో బాలు, స్నేహ హీరోహీరో యిన్లుగా పరిచయం అవుతున్నారు. వీరిద్దరూ స్వతహాగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు కావటం విశేషం.. ప్రేమలోని కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తూ క్లీన్ లవబుల్



ఎంటరటైనర్‌గా రూపొందిన చిత్రం సినీబజార్.. అనే డిజిటల్ థియేటర్‌లో అక్టోబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా 177 దేశాల్లో విడుదల కానుంది.. ఈసందర్భాన్ని పురస్కరించుకుని హైదరా బాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. నిర్మాత వెంకట్రావు, హీరో బాలు, హీరోయిన్ స్నేహ, సినీబజార్ అధినేత రత్నపురి వెంకటేష్ భాస్కర్ పాల్గొ న్నారు. నిత్యానా యుడు వ్యాఖ్యాతగా వ్యవహరిం చారు.

## 'గంధం గణపతి' గా దర్శనమిచ్చిన శ్రీ లక్ష్మీ గణపతి..

**అంబాజీపేట, సెప్టెంబరు 21, ప్రభాతవార్త..**



గణపతి నవరాత్రులను పురస్కరించుకుని అంబాజీపేట తహాశీల్దారు కార్యాలయం సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో స్వామివారు 'గంధం గణపతి' గా భక్తులకు గురువారం దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు మర్ల వెంకట శ్రీనివాస శర్మ స్వామివారిని చందనం (గంధం) తో గణపతిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండలంలో ఉన్న గణపతి ఆలయాలు, మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేసారు. ఆయా కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు తీర్ధ ప్రసాదములు అందజేశారు.

## ఉమా రామలింగేశ్వరుడిపై సూర్యకిరణాలు

**గొల్లప్రోలు( శంఖవరం) సెప్టెంబర్ 21 ప్రభాత వార్త**



గొల్లప్రోల్లు మండలంలో ప్రసిద్ధిగాంచిన దుర్గాడ గ్రామ శివాలయంలో ఈ రోజున అరుదైన ఘట్టం చోటు చేసుకుంది... ప్రతి సంవత్సరం ఉత్తర పుణ్యకాలంలో, దక్షిణాయన పుణ్యకాలంలో.. సంవత్సరానికి రెండు మార్లు సూర్య భగవానుడి యొక్క సూర్యకిరణాలు సంధ్యా సమయంలో ప్రదోష వేళలో స్వామి వారిపై ప్రసరించడం చాలా విశేషం.. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు.. సూరిబొట్ల శ్రీనివాస శర్మ, నూకల సాయి శర్మ, ఆకెళ్ళ దిలీప్ కుమార్ శర్మ, చెరుకూరి ఆదిత్య శర్మ స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు మరియు సూర్యారాధనకు సంబంధించిన అరుణము, సౌరము పారాయణలు నిర్వహించారు.. ఆలయ సేవా సభ్యులు మాట్లాడుతూ ఎక్కడా లేనటువంటి విధంగా దుర్గాడ శివాలయం లో రామలింగేశ్వరుడిపై సూర్యకిరణాలు పడటం,మేము చూడటం..మా భక్తుల చేసుకున్న అదృష్టమని తెలియజేశారు... ఈ ఘట్టాన్ని చూసేందుకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు

## కొబ్బరి కొనుగోలు కేంద్రం సిద్ధం..

### ఆర్బీకేల్లో రిజిస్ట్రేషన్ చేయించుకుంటే కొనుగోలు ప్రారంభిస్తాం..

### ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ సుధాకరరావు..

**అంబాజీపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త..**

నాఫెడ్,ఆయిల్ ఫెడ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే కొబ్బరి కొనుగోలు కేంద్రంను అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో సిద్ధం చేశామని ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ యు.సుధాకరరావు తెలిపారు. కొబ్బరిని విక్రయించే రైతుల వివరాలను ఆయా గ్రామాల్లో ఉన్న ఆర్బీకేల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రకటనలో వివరించారు.ఆర్బీకేల్లో నమోదు చేసుకున్న రైతుల వద్ద నుండి మాత్రమే కొబ్బరిని కొనుగోలు చేస్తామన్నారు. తయారైన కొబ్బరి రైతుల వద్ద సిద్ధంగా ఉంటే అంబాజీపేటలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.ఆర్బీకేల్లో నమోదు చేసుకున్న రిజిస్ట్రేన్ ఫారమ్ తప్పని సరిగా రైతుల వద్ద ఉండాలన్నారు. కొబ్బరినితయారు చేసే కళ్లాల్లో ఉండగానే కొబ్బరిని పరిశీలించి కొనుగోలు కేంద్రానికితరలిం చేందుకు చర్యలు తీకుంటామన్నారు. అయితే ప్రభుత్వ నిబంధనల మేరకుకొబ్బరి తేమ శాతం, దుమ్ముదూళి తదితర అంశాలను రైతులు పాటించాల్సిఉందన్నారు. మిల్లింగ్ కోప్రాకు రూ.10,860, బాల్ కోప్రాకు రూ.11.750 మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయిం చిందన్నారు.కొబ్బరిని విక్రయించిన వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని సుధాకరరావు తెలిపారు.




# నిబంధనలకు పాతర... అధికారులకు జాతర...

### -ప్రైవేట్ పాఠశాలల్లో వసతులు లేకున్నా... సర్టిఫికెట్లతో అధి కారులు తృప్తి...
### -ఒక పాఠశాల అనుమతులతో మరో పాఠశాల నిర్వహణ...
### -ఒకే అనుమతితోమరికొన్ని బ్రాంచ్ లు... గుట్టు చప్పుడు కాకుండా అనుమతులు..



**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 21,( ప్రభాతవార్త):**

ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాల్సిన విద్యాశాఖ అధికారులే ఆ ప్రభుత్వ నియమ నిబంధనలకు పాతర వేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలకు పక్కా అనుమతిలిస్తూ జాతర చేసుకుంటున్నారు. ప్రభుత్వం సూచించిన రూల్స్ ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌళిక వసతులు లేనప్పటికీ మేమున్నామంటూ పలువురు విద్యాశాఖ అధికారులు పాఠశాలల యాజమాన్యాలకు భరోసా ఇస్తున్నారు. క్షేత్రస్థాయిలో వసతులు లేనప్పటికీ ధ్రువీకరణ పత్రాల్లో ఉంటే చాలు అంటూ వారికి అండగా నిలుస్తున్నారు. వసతులు కన్నా సర్టిఫికెట్లే మిన్న అంటూ వారిచ్చే నజరానాతో తృప్తి చెంది ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. అందుకు నిలువెత్తు నిదర్శనం కాగితాల్లో కనిపించే వసతులు క్షేత్రస్థాయి పాఠశాలల్లో కనిపించకపోవడమే. తప్పును తప్పు పట్టాల్సిన అధికారులే ఆ తప్పును తుప్పు పట్టిస్తున్నారు. ఒక పాఠశాల అనుమతితో మరో పాఠశాల నిర్వహిస్తుంటే చర్యలు చేపట్టాల్సింది పోయి ఆ తప్పును ప్రోత్సహిస్తున్నారు. మరికొన్ని చోట్ల ఒకే పాఠశాల అనుమతితో అదే పేరు మీద బ్రాంచ్ లు నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు. ఇలా చాలా ప్రైవేట్ పాఠశాలల్లో కళ్ళకు కట్టినట్లు తప్పులు దర్శనమిస్తున్న ప్రతీ సంవత్సరం మాత్రం పాఠశాలల యాజమాన్యాలు చూపించే సర్టిఫికెట్లతో తృప్తి పడుతూ రెన్యువల్ చేసేస్తున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురంలో ఈ పరిస్థితులు మరీ ఎక్కువగా కనిపిస్తున్నాయి. వివరాలు ఇచ్చేందుకు విద్యాశాఖ అధికారులు వెనుకడుగు వేస్తున్నారంటే పరిస్థితి అర్థమవుతోంది. ప్రైవేట్ పాఠశాలలు నిర్వహించాలంటే ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం.. ప్రీవియస్ అఫీలేషన్ సర్టిఫికెట్, ప్రీవియస్ రికగ్నేషన్ సర్టిఫికెట్, మేనేజ్మెంట్ కమిటీ సర్టిఫికెట్ లను విద్యాశాఖ అధికారులు జారీ చేస్తారు. ఈ అధికారులు పాఠశాలలకు వెళ్లి సర్టిఫికెట్స్ లో పేర్కొన్న విధంగా వసతులు ఉంటేనే అందుకు సంబంధించిన సర్టిఫికెట్లను జారీ చెయ్యాలి, అలాగే ఏరియా డాక్యుమెంట్ సర్టిఫికెట్ మ్యాప్ తో సహా సర్టిఫికెట్ ను రెవెన్యూ అధికారులు జారీ చేస్తారు. స్కూల్స్ కు సంబంధించిన స్థలం, గ్రౌండ్ స్థలం వంటి వాటిపై రెవెన్యూ అధికారులు తనిఖీలు చేసిన అనంతరం నిబంధనలకు అనుగుణంగా అన్నీ ఉంటేనే సర్టిఫికెట్ ఇవ్వాల్సింది. అదేవిధంగా బిల్డింగ్ సేఫ్టీ సర్టిఫికెట్ ను పిడబ్ల్యుడి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జారీ చేస్తారు. స్కూల్ భవనం పటిష్టత, భద్రత వంటి వాటిని పరిశీలించిన పిదప సర్టిఫికెట్ జారీ చేయాల్సింది. అదేవిధంగా ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ ను అగ్నిమాపక శాఖ జాయింట్ డైరెక్టర్ ఇస్తారు. స్కూల్స్ ను తనిఖీ చేసి స్కూల్లో ప్రమాదవశాత్తు ఎటువంటి అగ్ని ప్రమాదం సంభవించిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకునే విధంగా ఫైర్ నియంత్రణ పరికరాలు ఉంటేనే సర్టిఫికెట్ ఇవ్వాలి, అలాగే పొల్యూషన్ సర్టిఫికెట్ ను పొల్యూషన్ బోర్డు రీజనల్ డైరెక్టర్ ఇస్తారు. ఈ అధికారులు కూడా స్కూల్స్ ను సందర్శించి పాఠశాలల్లో గాని, చుట్టు ప్రక్కల గాని కాలుష్య పరిస్థితులు కనిపించనప్పుడు మాత్రమే సర్టిఫికెట్ జారీ చెయ్యాలి. అలాగే కెమికల్ సర్టిఫికెట్ ను సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ జారీ చేస్తారు. ప్రాణాంతకమైన రసాయనాల ప్రభావం లేనట్లుగా గుర్తించిన తరువాతే సర్టిఫికెట్ జారీ చేయాల్సింది. మున్సిపాలిటీ, పంచాయితీలకు సంబంధించిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్స్ ను పట్టణాల్లో కమిషనర్, గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శి జారీ చేస్తారు. ఈ అధికారులు కూడా పాఠశాలలను క్షుణ్ణంగా తనిఖీలు చేసి స్కూల్స్ కు సంబంధించిన అన్ని సక్రంగా ఉంటేనే వీరు సర్టిఫికెట్స్ జారీ చేయాల్సి ఉంది. ట్రాఫిక్ సర్టిఫికెట్ ను పోలీస్, రవాణా శాఖ జారీ చేస్తుంది. పాఠశాలలను తనిఖీ చేసి రోడ్డు భద్రత, రవాణాకు సంబంధించిన సదుపాయాలు అనువుగా ఉంటేనే వీరు సర్టిఫికెట్ ఇవ్వాలి. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి స్కూల్ ఫీజులను ఏ విధంగా వసూలు చెయ్యాలో నిర్ధారించిన తరువాత సర్టిఫికెట్ ను విద్యాశాఖ అధికారులు జారీ చేస్తారు. అంతేకాకుండా విద్యార్థులకు విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు ప్రభుత్వ రూల్స్ కు అనుగుణంగా చదివి ఉండాలి, వారి బోధనకు తగ్గట్టుగా యాజమాన్యాలు జీతాలు ఇవ్వాలి, విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు విశాలమైన గదులు, అందుకు తగ్గట్టుగా మౌలిక వసతులు, బాత్రూమ్స్ వంటివి కచ్చితంగా ఉండాలి. అప్పుడే సంబంధిత శాఖ అధికారులు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి. కానీ ఈ వసతులు, సదుపాయాలు క్షేత్రస్థాయిలో అంతగా కనిపించడం లేదు. కానీ సర్టిఫికెట్స్ మాత్రం ఇచ్చేస్తున్నారు. ఈ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలను ప్రతీ సంవత్సరం రెన్యువల్ చేసే విద్యాశాఖ అధికారులు సరిచూసుకుని సర్టిఫికెట్స్ లో సూచించిన విధంగా వసతులు ఉంటేనే రెన్యువల్ చేయాలి, కానీ చెయ్యి తడిపితే జరగని పని లేదన్నట్లు పాఠశాలల యాజమాన్యాలు విద్యాశాఖ అధికారులను ప్రసన్నం చేసుకోవడంతో అన్నీ ఓకే అంటూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తున్నారు. ప్రస్తుతం ఇదే తంతు కొనసాగుతున్నట్లు పుకార్లు షికారులు చేస్తున్నాయి. పైన పటారం లోన లోటారం అన్నట్లుగా స్కూల్స్ లో వసతులు కనిపిస్తున్నాయి. సర్టిఫికెట్స్ లో కనిపించే వసతులు క్షేత్రస్థాయి పాఠశాలల్లో కనిపించడం లేదు. పాఠశాలల పనితీరుపై నిత్యం తనిఖీలు చేస్తూ కొరడా రుళిపించే విద్యాశాఖ ముఖ్య కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ లాంటి డైనమిక్ ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటుందేమోనన్న భయం కూడా కొందరు విద్యాశాఖ అధికారుల్లో కనిపించడం లేదు. బరితెగించి మరీ నిబంధనలకు విరుద్ధంగా పలు ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు ఇచ్చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ తీరుపై ప్రక్షాళన చేస్తున్న విద్యాశాఖ ముఖ్య కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ దృష్టిసారించి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా తనిఖీలు చేస్తే జరిగిన, జరుగుతున్న భోగాతాలు బట్టబయలు కావడం ఖాయం.

## జిల్లాలో సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధన నూరు శాతం జరగాలి:

### కలెక్టర్ డా. కే.మాధవీలత

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త**




జిల్లాలో సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధన నూరు శాతం సాధించాలని జిల్లా కలెక్టర్ డా. కే.మాధవీలత సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఎస్ జవహర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు సుస్థిర అభివృద్ధి, ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ, విద్య, వ్యవసాయ, ఈ కేవైసి, హౌసింగ్, జీ జీ ఎం పి, జే కే సి లపై సమీక్ష నిర్వహించగా, స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ మాధవీలత, జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కే. మాధవీలత మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే క్షేత్ర స్థాయి లో డేటాను ఎప్పటికప్పుడు యాప్ లో వివరాలు నమోదు చేసే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని గ్రామ, మండల, పట్టణ స్థాయిలలో టీబి, లెప్రసీ కలిగిన వారిని గుర్తించి తగు చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించా మన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జిల్లాలో రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక మేరకు గ్రామీణ ప్రాంతంలో 61, పట్టణ ప్రాంతంలో 93 బృందాలు 100 శాతం సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హౌస్ టూ హౌస్ సర్వే 10 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో రక్త హీనత కలిగిన గర్భిణుల కు చెందిన 7,804 కి గాను 620 రక్తహీనత కలిగిన వారిని గుర్తించి వారి సంపూర్ణ పౌష్టికాహారం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు చర్యలు తీసుకుని, ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో గర్భిణి స్త్రీలకు ఐ సి డి ఎస్ ద్వారా పౌష్టికాహారం కింద 16,977 కిట్స్ కు గానూ ఫేజ్ 1లో 16,460 మందికి, ఫేజ్ 2లో 13,293 మందికి పంపిణీ చేశామన్నారు. జిల్లాలో బలహీనంగా ఉన్న 3,155 మంది పిల్లలకు, తక్కువ బరువు ఉన్న పిల్లలు 2,127 మందికి కిట్స్ పంపిణీ చేసి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో 94,651 ఎకరాల ఈ కేవైసి 93 శాతం పూర్తి చేశారని, మిగిలిన 7 శాతం సెప్టెంబర్ చివరికి పూర్తి చేసేలా, రోజువారీ లక్ష్యాలను ఇవ్వడం జరిగిందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కింద జిల్లాలో రూ.54.42 కోట్ల పనులు జరుగుతున్నట్లు వివరించారు. జగనన్న తోడు కింద 19,232 మంది కి గాను 18,287 మందికి బ్యాంకర్స్ ద్వారా రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు.

వీడియో కాన్ఫరెన్సులో కార్యక్రమంలో డియంహెచ్ఓ డా. కె.వేంకటేశ్వరరావు, సీపీఓ ఎ. ముఖలింగం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. మాధవరావు, డీఈఓ ఎస్ అబ్రహం, హౌసింగ్ పిడి.. జీ.పరశురామ్, డిఓహెచ్ఓ ఎస్టీజీ సత్యగోవిందం, డీసీహెచ్ ఓ డా. ఎన్. సనత్ కుమారి, డీఎల్ఏటీఓ ఎన్. వసుందర, డిఎల్డిఓ వీణాదేవి, డిఆర్డిఏ పి.డి సుభాషిణి, డిటి డబ్ల్యూఓ జ్యోతి పలువురు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ దాడులు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త):**

ఇంచార్జ్ రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్.పి. కె.కుమార్ ఆద్వర్యంలో విజిలెన్స్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి సంయుక్తముగా కాకినాడ జిల్లాలోని కిర్లంపూడి మండలములోని రెండు ఎరువుల దుకాణలపై ఆకస్మిక దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. కిర్లంపూడి మండలములోని సోమవారం గ్రామంలో దుర్గా నాగ లక్ష్మి ఏజెన్సీస్ ఎరువుల దుకాణంను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారుల బృందం షాపు నందు యూరియా ఎరువులకు సంబందించి 81 బస్తాలు వ్యత్యాసము వుండుట చేత మండల వ్యవసాయ అధికారి 6-ఏ క్రింద కేసు నమోదు చేసి సుమారు రూ 21,586.50 లు విలువ గల 3.645 మెట్రిక్ టన్నుల యూరియా(81 బస్తాలు)ను సీజ్ చేసారు.అదే గ్రామం లో విజయ దుర్గా ఫెర్టిలైజెర్స్ జనరల్ స్టోర్స్ ఎరువుల దుకాణంను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారుల బృందం షాపు యొక్క లైసెన్స్ నందు ఫారం-%ా% నమోదు కాకుండా అనుమతి లేని 20 బస్తాల అమ్మోనియం సల్ఫేట్ ను కొనుగోలు చేసి నిల్వ వుంచుట చేత 6-ఏ కేసు నమోదు చేసి సుమారు రూ 22 వేలు విలువ గల వెయ్యి మెట్రిక్ టన్నుల అమ్మోనియం సల్ఫేట్ (20 బస్తాలు)ను సీజ్ చేసారు. ఈ తనిఖిలలో కార్యాలయ ఇన్స్పెక్టర్ రమేష్, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, హెడ్ కానిస్టేబుల్ జీవానందం పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ కృపారావును ఎస్పీ ప్రశంస

**గండేపల్లి సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త):**



కాకినాడ ఎస్పీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన పలువురు పోలీసు అధికారులకు, సిబ్బందికి కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. దీనిలో భాగంగా గండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరచిన కానిస్టేబుల్ పి.కృపారావు ను అభినందిస్తూ ఎస్పీ సతీష్ కుమార్ ప్రశంస పత్రం అందజేశారు. కృపారావును సీఐ బి.సూర్య అప్పారావు, సర్కిల్ పరిధిలో ఎస్సైలు అభినందించారు.

## బి హెచ్ ఎస్ ఆర్ లో గురజాడ 161వ జయంతి

**దేవరపల్లి సెప్టెంబరు 21 (ప్రభాతవార్త):**

దేవరపల్లి బి హెచ్ ఎస్ ఆర్ అండ్ వి ఎల్ ఎం డిగ్రీ పీజీ కళాశాలలో ఆధ్వర్యంలో గురుజాడ వెంకట అప్పారావు 161 జయంతిని ఘనంగా నిర్వహించినారు. కళాశాల ప్రిన్సిపాల్ బి డి. ఎన్. కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మానవత సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ , మహనీయుల ఆశయాలు ప్రసార కమిటీ సభ్యులు ఉండవల్లి కృష్ణారావు తదితరులు పాల్గొని గురుజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వక్తలు గురజాడ రచించిన కన్యాశుల్కం నాటకం విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతుల ఆరాధ్యం బలరాముడు..

**అంబాజీపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త..**

వ్యవసాయ రంగంలో రైతులందరికి ఆరాధ్య దైవం బలరాముడేనని బీకేఎస్ రాష్ట్రఉపాధ్యక్షుడు ముత్యాల జమ్మీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొక్కా ఆదినారాయణఅన్నారు. మాచవరం శివారు పోతాయిలంక బీకేఎస్ కార్యాలయం వద్ద బలరామ్‌జయంతి వేడుకలను బీకేఎస్ నాయకులు, రైతులు గురువారం ఘనంగానిర్వహించారు. అర్చకులు కళ్యాణ్ శర్మ ఆధ్వర్యంలో వెంకటస్వామినాయుడు, పద్మావతిదంపతులచే బలరాముని విగ్రహం వద్ద హలపూజ, గోపూజ, బలరామ పూజలనునిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బికేఎస్ ఆధ్వర్యంలో బలరామ జయంతి వేడుకలనుజిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లోనిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మట్టపర్తి భాస్కరరావు,మేడేపల్లి వెంకటేశ్వరరావు, నెల్లి సత్యనారాయణ, నందెపు నాగేశ్వరరావు, ముత్యాలబాబురావు, ఉప్పుగంటి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



## పోలవరం కాలువలో గుర్తు తెలియని మృతదేహం

**గండేపల్లి సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త):**

మురారి గ్రామ శివారు పోలవరం కాలువలో సుమారు 50 నుండి 60 సంవత్సరాల వయసు కలిగిన గుర్తు తెలియని మగ ఆసామి శవము చనిపోయి ఉన్నట్లుగా వచ్చిన సమాచారంపై గండేపల్లి ఏఎస్ఐ చంద్రశేఖర్ తన సిబ్బందితో కలిపి మృతదేహాన్ని బయటికి తీయించి మృతదేహాన్ని రాజమండ్రి గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ గది కు పంపించారు. మృతదేహం తాలూకా వివరములు ఎవరికైనా తెలిసినట్లయితే గండేపల్లి పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని మృతదేహాన్ని 72 గంటల పాటు రాజమండ్రి మార్చురీ గదిలో భద్రపరుస్తామని ఏ ఎస్ ఐ చంద్రశేఖర్ తెలిపారు.

08852294100,9440904841

## పరారీలో ఉన్న ముద్దాయిలు అరెస్టు

**చాగల్లు,సెప్టెంబర్21,ప్రభాత వార్త**

గతంలో సారాయి కేసులలో పరారీలో ఉన్న ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగింది.. ఎస్ఇబి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం, కలవలపల్లి చిక్కాల పాలెం గ్రామాలకు చెందిన జాన విష్ణు,పిల్లి ప్రేమ్ కుమార్ లు గతంలో సారాయి కేసులో పరారీలో ఉండగా మాకు అందిన సమాచారం ప్రకారం స్పెషల్ టీం లో గురువారం నాడు అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు.. ఈ ముద్దాయినా అరెస్టు చేసి ఆయా కోర్టుకు పంపగా జడ్జి వారు రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఇబి సిబ్బంది పాల్గొన్నారు....

## దుళ్లలో ఘనంగా పోషకాహార మాసోత్సవాలు.

**కడియం, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త):-**

కడియం మండలం, దుళ్ల గ్రామంలో గురువారం పోషకాహర మసోత్సవ కార్యక్రమం సిడిపిఓ కనకవల్లి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, ఐసీడీఎస్, సిడిపిఓ, సూపర్వైజర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కనకవల్లి గర్భిణీ స్త్రీలను ఉద్దేశించి మాట్లాడుతూ గర్భం ధరించినప్పుడు వారు ఎదుర్కొనే సమస్యల గురించి, రక్తహీనతల గురించి, గర్భిణులకు తగు సలహాలు సంప్రదింపులు చేశారు. మరియు గర్భిణీల సీమంత కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భవతులు మరియు తల్లులు పిల్లలు, గ్రామ పెద్దలు, ఏఎన్ఎంలు, పోషణాసాతీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి 9 రోజులుగా రిలే నిరాహార దీక్షలు

**అమలాపురం టౌన్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త.**

అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో మెట్ల స్వగృహం వద్ద మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ పై 9 వ రోజు రిలే నిరాహార దీక్షలు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షులు ఈతకోట నాగేశ్వరావు అధ్యక్షత న జరిగింది.పార్టీ అబ్సర్వర్ పెచ్చెట్టి బాబు,రాష్ట్ర టిడిపి నాయకులు మెట్ల రమణబాబు, పెచ్చెట్టి విజయలక్ష్మి, అల్లాడ స్వామి నాయుడు, చిక్కాల గణేష్, పెచ్చెట్టి చంద్రమౌళి, కర్రి రామస్వామి, పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీ , రూరల్ అధ్యక్షుడు మల్లుల పోలయ్య, పండు వెంకటేశ్వర రావు, వలవల శివరావు, గిడ్ల వెంకటేష్, కాట్రు శ్రీను బాబు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలంటూ నిరసన

**రావులపాలెం, సెప్టెంబరు 21 (ప్రభాతవార్త)**

ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు గురువారం రావులపాలెం మండలం గోపాలపురం వద్ద జాతీయ రహదారిపై ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. మహాజన్ సోషలిస్టు పార్టీ (ఎం.ఎస్.పి) కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి గంధం యాకోబు మాదిగ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టగా పోలీసులు అక్కడకు చేరుకుని జిల్లా ఎం.ఎస్.పి, ఎం.ఆర్.పి.ఎస్ ఇన్చార్జి వల్లూరి సత్తిబాబు మాదిగను అరెస్టు చేసి రావులపాలెం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అలాగే ఎం.ఎస్.పి రావులపాలెం మండల అధ్యక్షుడు కాపా నాగరాజు మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షుడు తొత్తరమూడి శ్రీనివాస్ మాదిగను హౌస్ అరెస్టు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అక్రమ అరెస్టులకు తాము భయపడమని ఏ.బి.సి.డి ఎస్సీ వర్గీకరణ అంతిమ లక్ష్యంగా ఉద్యమం కొనసాగిస్తామని అన్నారు. మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎంతటి పోరాటానికైనా సంసిద్ధులై ఉంటామని స్పష్టం చేసారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ ఆత్రేయపురం మండల అధ్యక్షుడు రాచర్ల అరుణ్ కుమార్ మాదిగ,

ఎం.ఎస్.పి అధ్యక్షుడు ముప్పిడి పండు, కార్యదర్శి పోసిపోయిన రాజు, యార్లగడ్డ మమ్ము తదితరులు పాల్గొన్నారు.



## అధికార బలంతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు టిడిపి ఇన్చార్జ్ సత్య ప్రభ

**శంఖవరం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రిమాండ్ ను నిరసిస్తూ ఆయన జైలు నుండి విడుదల కావాలని కోరుతూ సీతయ్యమ్మ పేట లో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతిపాడు టిడిపి ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభమాట్లాడుతూ...జగన్మోహన్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుకు తానే సమాధి కట్టుకున్నారని,వేధింపుల్లో భాగంగానే చంద్రబాబును అరెస్టు చేశారని ధ్వజమెత్తారు. జగన్ అధికార బలంతో చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించడాన్ని ఖండించారు. 73 ఏళ్ల వయసులో చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసి ఇబ్బందులు పెట్టడం సమంజసం కాదని ప్రభుత్వానికి హితవు పలికారు. అంధకారం లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలంటే చంద్రబాబు ఒక్కరికే సాధ్యమని,జగన్ దుర్మార్గపాలన నుంచి రాష్ట్ర ప్రజలను విముక్తి చేసే వ్యక్తి చంద్రబాబే నన్నారు.జగన్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని... తెదేపా అధికారంలోకి రాగానే తగిన బుద్ధి చెబుతామని,,ఎన్ని అడ్డంకులు కల్పించినా తమ అధినేతను విడుదల చేసే వరకు వెనకడుగు వేసేది లేదని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు సైకో పోవాలి.. సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు అనంతరం నిమ్మరసం ఇచ్చి దీక్ష ను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నేత పర్వత సురేష్ , రాష్ట్ర టీ ఎన్ టీ యూ సీ ఉపాధ్యక్షులు వెన్న శివ, మండల పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావు, ఉల్లి వీరభద్రరావు గాబు కృష్ణ , కంచి బోయిన శ్రీను, పీర్ల అప్పారావు,, కొయ్య రమణ, ఉగ్గిరాల నాగేశ్వర రావు,కొయ్య వీరబాబు,కుక్క గోవిందు , బుర్ర వాసు ,నక్క శ్రీనుఅధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.



## రాజమండ్రి సెంట్రల్ జైలు లో రిమాండ్ ఖైదీ మృతి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త):**

రాజమండ్రి రూరల్ మండలంలోని ధవళేశ్వరానికి చెందిన గంజేటి వీరవెంకట సత్యనారాయణ (19) దోపిడీ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు.ఇటీవల టైఫాయిడ్, రక్తపు వాంతులు కావడంతో చికిత్స పొందుతూ డెంగ్యూ రావడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు.దీంతో అతడిని ఈ నెల 19 అర్ధరాత్రి కాకినాడ జీజీహెచ్ చేర్చారు.ఈ మేరకు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు.ఈ విషయం జైళ్ళ శాఖ డిఐజి రవి కిరణ్ మాట్లాడుతూ ప్లేట్లెట్స్ పడిపోవడంతో ఏడవ తేదీన రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కాకినాడ కు తరలించగా మృతి చెందాదని చెప్పారు. జైలు లో దోమల నివారణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## విద్యా బాల మందిర్ హైస్కూల్ లో ఘనంగా గురజాడ జయంతి వేడుకలు

**కొత్తపేట, సెప్టెంబర్ 21 (ప్రభాత వార్త)**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీ జిల్లా కొత్తపేట మండలం స్థానిక కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ లో మరియు జనవిజ్ఞాన వేదిక కొత్తపేట శాఖ అధ్యరంలో గురజాడ వెంకట అప్పారావు గారి 161 జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.గురజాడ చిత్రపటానికి కరస్పాండెంట్ ఆర్ అనురాధ గారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు గురజాడ రచించిన గేయాలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా జిల్లా కార్యదర్శి కె.వి.రమణ మాట్లాడుతూ గురజాడ రచించిన గురించి దిద్దుబాటు, కన్యాశుల్కం నాటకం గురించి వివరించారు. జనవిజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు వై.సత్తిరాజు గారు మాట్లాడుతూ గురజాడ వెంకట అప్పారావు గారి జయంతి నేటికీ ఎందుకు జరుపుకుంటున్నారు అని మూడు ప్రశ్నలు సంధించారు.ఒకటి దేశభక్తి గేయాలు వ్రాసినందుకా , రెండు సంఘంలో దురాచారాలు ఖండిస్తూ కన్యాశుల్కం వంటి రచనలు చేసినందుకా , అందరికి అర్థమయ్యే ఆధునిక భాషా అద్యుడైనందుకా అని విద్యార్థులో ఉత్సాహాన్ని రేకెత్తించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## కొవ్వాడలో ఆకట్టుకున్న కోలాటం కార్యక్రమము

**కాకినాడ కలక్టర్రేట్ సెప్టెంబర్ 21 (ప్రభాత వార్త)**



కాకినాడ రూరల్ మండలంలోని కొవ్వాడలో గణేష్ మండపం వద్ద గణేష్ నవారాత్రులులో భాగంగా 4 వ రోజు కొవ్వాడ సర్పంచ్ కోటిపల్లి ఉమ సతీష్ అద్వర్యంలో పూజ నిర్వహించి ఆనంతరం కోలాటం కార్యక్రమం ఏర్పాటు చేశారు యీ కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది ఆనంతరం భక్తులకు ప్రసాదం పంచారు



## యువకుడి చికిత్సకు ఆర్థిక సాయం...

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 21, (ప్రభాతవార్త):**

బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ వైజాగ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ధోనిపాటి సందీప్ చికిత్స కోసం తమ వంతు సాయంగా ఆర్థిక సాయం అందించేందుకు అమలాపురం మండల మహిళా సమాఖ్య, వివోఏలు మానవతాతృత్వంతో ముందుకు వచ్చారు. ఏపీఎం రమణ ఆధ్వర్యంలో గురువారం అమలాపురం రూరల్ మండలం కామనగరువు గ్రామ పరిధి చిట్టమ్మ చెరువు ప్రాంతానికి చెందిన ధోనిపాటి సందీప్ ఇంటికి వెళ్లి ఆ యువకుడి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ18500ల ఆర్థిక సాయాన్ని సందీప్ కుటుంబ సభ్యులకు అందజేశారు. మానవత్వంతో ఆర్థిక సాయం అందజేసిన మహిళా సమాఖ్య వివోఏలను పలువురు అభినందించారు.



## జిల్లా యువజనోత్సవాలలో ఆదిత్య విద్యార్థుల హవా

**గండేపల్లి సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఫార్మసీ కళాశాల విద్యార్థులు ఇటీవల ఆదికవి నన్నయవిశ్వవిద్యాలయంలో కాకినాడ సెట్రాజ్ యూత్ సర్వీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలలో ఫోటోగ్రఫీ విభాగంలో కె. ప్రవీణ్ ఎం.డి. అబ్దుల్ రహీమ్ , ఫైనల్ బీఫార్మసీ విధ్యారులు, నిర్మల్ రాయ్ ఫార్మాడీ విద్యార్థి వరుసగా ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు గెలుచుకున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సతీష్ కుమార్ తెలిపారు. విద్యార్థులు ప్రశంసా పత్రం,ట్రోఫీ గెలుపొందారు. ప్రిన్సిపాల్ డా.డి.సతీష్‌కుమార్, కల్చరల్ కోఆర్డినేటర్లు జి. శ్రీదేవి,స్వరూప ఉపాధ్యాయ సిబ్బంది విజేతలకు అభినందనలు తెలిపారు.



# క్రీడలు శారీరక సౌష్టవానికి.. మానసిక ఉల్లాసానికి దోహదం..

## -ఎంపీపీ చలగళ్ల దొరబాబు

## -ఉల్లాసంగా.. ఉత్సాహంగా.. నియోజకవర్గ స్కూల్ గేమ్స్

**గండేపల్లి సెప్టెంబర్ 21(ప్రభాతవార్త):**

క్రీడలు శారీరక సౌష్టవానికి మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని గండేపల్లి మండల పరిషత్ అధ్యక్షులు చలగళ్ళ దొరబాబు అన్నారు. గండేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జగ్గంపేట నియోజకవర్గం స్థాయి అండర్ 14, 17 బాలుర స్కూల్ గేమ్స్ పోటీలను ఆయన ప్రారంభించారు. నియోజకవర్గంలోని జగ్గంపేట, గండేపల్లి, గోకవరం, కిర్లంపూడి మండలాల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు. వాలీబాల్, కబడ్డీ,ఖోఖో, త్రోబాల్, షటిల్ బ్యాట్మెంటన్,టెన్నికాయిట్ పోటీలను నిర్వహించి ఈనెల 25వ తేదీన నుండి జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు నియోజకవర్గస్థాయి టీములను ఎంపిక చేశారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ రుత్తుల లలిత, జెసిఎస్ కన్వీనర్ తాళ్లూరి మధు కుమార్, సింగరంపాలెం సర్పంచ్ బుద్ధరాజు గణపతిరాజు, ఎస్ఎంసి చైర్మన్ సయ్యవరపు మంగారావు, ఎంపిటిసి లు, నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, గండేపల్లి మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎస్ ,నవీన్ కుమార్, పిడీలు,పిఇటి లు ఆనంద్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.నియోజకవర్గం నుండి క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో క్రీడా ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.క్రీడాకారులు ఉల్లాసంగా.. ఉత్సాహంగా.. క్రీడల్లో పాల్గొన్నారు.





# హత్య కేసులో ఇద్దరు ముద్దాయిల అరెస్టు.

**మామిడికుదురు. సెప్టెంబర్21 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండలం లోని పాసర్లపూడి బాడవ పల్లవపాలానికి చెందిన కొల్లు సాయి కుమార్ ను హత్య చేసిన కేసులో అతని భార్య కొల్లు రాజేశ్వరి,ప్రియుడు కొల్లు వెంకటేశ్వరరావు ను అరెస్టు చేశామని పి.గన్నవరం సి.ఐ.ప్రశాంత్ కుమార్ నగరం ఎస్.ఐ.పి.సురేష్ గురువారం తెలిపారు.వివాహేతర సంబంధం నేపద్యంలో కొల్లు సాయి కుమార్(24)ను అతని భార్య రాజేశ్వరి, ప్రియుడు వెంకటేశ్వరరావు ఈనెల 17వ.తేదీన హత్య చేశారు.ఐదేళ్ళ క్రితం ప్రేమ వివాహం చేసుకున్న సాయికుమార్ కు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. సాయికుమార్ సీలింగ్ పనులు చేస్తూ జీవనం కొనసాగించేవాడు.రాజేశ్వరితో కొన్నాళ్ళ పాటు సంసారం సజావుగా సాగింది.తరువాత అదే గ్రామానికి చెందిన కొల్లు వెంకటేశ్వరరావుతో హతుడి భార్య వివాహేతర సంబంధం పెట్టుకుంది.ఈ వివాహేతర సంబంధం కడకు హత్యకు దారి తీసింది.ఈ నేపథ్యంలో మృతుడి తండ్రి కొల్లు వీరపండు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నగరం పోలీసులు హత్య కేసు నమోదు చేసి విచారణ జరిపి ముద్దాయిల ను అరెస్టు చేశారు.

# మండలంలో ఐదు శాఖాధికారులకు మెమోలు జారీ

**రౌతులపూడి, సెప్టెంబర్ 21( ప్రభాతవార్త):**

మండలంలోని ఐదు శాఖా ధికారులకు జిల్లా ఎస్టి వెల్ఫేర్ సాధికారత అధికారిఏ.విజయశాంతి మెమోలు జారీ చేశారు. వెలుగు ఏపిఎం, పెదమల్లాపురం మెడికల్ ఆఫీసర్, ఎలక్ట్రికల్ ఏఈ, ఆర్ అండ్ బి ఏ ఈ, హౌసింగ్ ఏఈకు ఆమె మెమో ఇచ్చారు. ఈనెల 15నరాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్మండలంలో పర్యటించారు.ఈ పర్యటనలో ప్రభుత్వం నుండిగిరిజనులకు అందిస్తున్న అన్ని పథకాలను సక్రమంగా అందేలా కృషి చేయాలనిమండల స్థాయి అధికారుల సమావేశంలో ఆయన తెలిపారు.ఈ సమావేశానికిహాజరుకానందున ప్రజలకు సమాధానం చెప్పే అధికారి ఆ సమయంలో లేరని మెమో జారీ చేయమని సభ్యులు సూచించి యున్నారు. తమ నిర్లక్ష్యమునకు, అక్కడకు రాకపోవుటకు గల కారణాలనుఈ లెటర్ అందిన వారం రోజుల్లోతెలియజేయమనిఆదేశించారని మెమోలోడి టి డబ్ల్యూ ఓపేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ముగ్గురికి తీవ్ర గాయాలు

**దేవరపల్లి సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)::**

వోల్వా బస్సు బొలెరో వ్యాన్ ఎదురెదురుగా గుద్దుకున్న సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందిగా ముగ్గురు తీవ్ర గాయాల పాలైన సంఘటన యర్నగూడెం గండి చెరువు వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గురువారం ఉదయం యర్నగూడెం నుండి నల్లజర్ల వెళ్లే పాత హైవే రోడ్డులో గండి చెరువు మలుపు వద్ద పాత పెట్రోల్ బంక్ దగ్గరలో హైదరాబాద్ నుండి కాకినాడ వెళ్లే సమన్వి ప్రైవేట్ ట్రావెల్స్ వోల్వో బస్సు డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంగా వచ్చి యర్నగూడెం నుండి నల్లజర్ల చికెన్ కోళ్లను తెచ్చుకునే నిమిత్తం వెళ్తున్న బొలెరో వ్యాన్ ను వ్యతిరేక మార్గంలోకి వెళ్ళి గుద్దడంతో వ్యాన్ డ్రైవర్ కోతాడ కనకపెద్దిరాజు (33) ప్రక్కనున్న యశ్వంత్ కు తీవ్ర గాయాలయ్యాయి అదే మార్గంలో బొలెరో వ్యాన్ వెనుక మోటార్ సైకిల్ పై వస్తున్న బొడ్డుచంటి, జెర్రి నాగేంద్ర లను అదే వేగంతో గుద్దడంతో వారిరువురు కూడా గాయాల పాయలయ్యారు. బొలెరో వ్యాన్ డ్రైవర్ కోతాడ కనకపెద్దిరాజును (33) 108 అంబులెన్స్ లో కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా డాక్టర్ పరీక్షించి పెద్దిరాజు మరణించినట్లు తెలిపారు. గాయాల పాలైన ముగ్గురిని హైవే అంబులెన్స్ లో మెరుగైన వైద్యనిమిత్తం రాజమహేంద్రవరం తరలించారు. యశ్వంత్ ఇచ్చిన స్టేట్మెంట్ మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కె. శ్రీహరి రావు తెలిపారు.



# వినాయకుని ఊరేగింపు

**మామిడికుదురు. సెప్టెంబర్21 ప్రభాతవార్త.**

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాల ఊరేగింపులు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి.బాణాసంచా కాల్పులు,తీన్మార్ వాయిద్యాలు, భక్తుల కోలాహలం మద్య వినాయక విగ్రహాలను ఊరేగించారు.పెదపట్నం లంక దేవి సెంటర్లోని శ్రీ వరసిద్ధి వినాయక విగ్రహ ఊరేగింపు,అప్పనపల్లి సాకావారి పేట,మొల్లేటి వారి పాలెం ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను గ్రామాల్లో ఊరేగించి వాటిని వైనతేయ గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.పెదపట్నం లంక వినాయకుని చేతిలో ఉంచిన ఐదు కిలోల లడ్డూను స్థానిక భక్త బృందం సభ్యులు రూ.19 వేలకు వేలంపాటలో దక్కించుకున్నారు.మరో మూడు కిలోల లడ్డూను బండారు సతీష్ అనే భక్తుడు రూ.15 వేలకు పాడు కున్నారు.




# షహజాది మాసూమయే ఖుమ్ కు ఘన నివాళి.

**మామిడికుదురు. సెప్టెంబర్21 ప్రభాతవార్త.**

షహజాదీ మాసూమయే ఖుమ్ కు ముస్లింలు బుధవారం రాత్రి ఘనంగా నివాళర్పించారు.ఈ సందర్భంగా నగరం గ్రామం లోని మంజలే కర్బలా లో షహజాది మాసూమయే ఖుమ్ షహాదత్ మజ్లిస్ అలపించారు.ఈ మజ్లిస్ లోమౌలానా అత్హర్ అబ్బాస్ జైదీ ఇరాన్ లోని ఖుమ్,మష్ హద్ పట్టణాల్లో షహజాది మాసూమయే ఖుమ్, ఇమామ్ అలి రజా చేసిన త్యాగాలను వివరించారు.మజ్లిస్ అనంతరం 'జుల్జనా' ను ఊరేగిస్తూ మాతం చేస్తూ స్థానిక పన్జేషా వరకు తీసుకుని వెళ్లారు. అన్జుమనే పర్వానయే హుస్సైన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఇదే సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం గరోహె మొహిబ్బానే మాసూమయే ఖుమ్ ఆధ్వర్యంలో ఇమామ్ అలి రజా పంజా లో మజ్లిస్ జరిగింది.మజ్లిస్ అనంతరం ప్రసాద వితరణ జరిగింది.



# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

**మామిడికుదురు. సెప్టెంబర్21ప్రభాతవార్త.**

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మామిడికుదురు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.వెంకటేశ్వరరావు సూచించారు.గురువారం పాశర్లపూడి సచివాలయం.2 లో జగనన్న సురక్ష పై అవగాహన సదస్సు జరిగింది.ఈ సదస్సులో పాల్గొన్న ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈకార్యక్రమం ప్రవేశ పెట్టిందని దీనిలో భాగంగా ప్రతీ ఇంటికి వెళ్లి ముందుగా సర్వే చేసి దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాల్లో వైద్య సేవలు అందిస్తారన్నారు.ఈ సదస్సులో ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి దుర్గాప్రసాద్,ఎంపీటీసీ అంకాని వీరాంజనేయులు,గ్రామశాఖ అధ్యక్షుడు చిక్కం బుజ్జిబాబు,మాజీ సర్పంచ్ కొనుకు నాగరాజు,ఆరోగ్యశ్రీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రావులపాలెం శుభోదయ అంధుల వసతి గృహం కు...50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన దుళ్ళ అమరావతి పాఠశాల విద్యార్థులు...

**కడియం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:-**

వివరాల్లోకి వెళితేరావులపాలెం లోని శుభోదయం అంధుల పాఠశాల , వసతి గృహ వారికి ఆర్థిక నిధులు సమకూర్చడం భాగంగా కడియం మండలం దుళ్ళ గ్రామం అమరావతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థుల యాజమాన్యం సంయుక్తంగా విద్యార్థులు అందరూ కలిసి వారి వారి తల్లిదండ్రులు చుట్టుపక్కల ఉన్న గృహాల నుండి విరాళాలు రూపంలో సుమారు 50 వేల రూపాయల ఆర్థిక నిధులు విద్యార్థులు సమకూర్చడం ఎంతో అభినందనీయమని ఇటువంటి అభ్యుదయ భావనాలు కలిగిన స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు రావులపాలెం శుభోదయ అందుల పాఠశాల డైరెక్టర్ ఈశ్వర్ అమరావతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ డైరెక్టర్ సోమశేఖర్ ప్రిన్సిపల్ మోహన్ అలాగే విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శు భోదయం అందుల పాఠశాల డైరెక్టర్ ఈశ్వర్ మాట్లాడుతూ తాము పాఠశాల సందర్శించి విద్యార్థులకు సంగీతం ఆలపించడం జరిగిందని పాఠశాల యాజమాన్యం ఎంతో కొంత ఆర్థిక నిధులు సమకూరుస్తుంది అనుకున్నామని కానీ అదే రోజు పాఠశాల ప్రిన్సిపాల్ గారితో మాట్లాడితే ఆయన తప్పకుండా మీ అందరికీ ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారని కానీ ఇంత పెద్ద మొత్తంలో 50వేల రూపాయల డబ్బు అందించడం చాలా సంతోషించేదగ్గ విషయమని ఈ ఆర్థిక నిధులు మా పాఠశాల మరియు వసతి గృహ అంధులకు జీవనోపాధికి ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. ఎంతో ఉత్సాహంగా అంధులకు ఆర్థిక సహాయం అందించడంలో ముందుకొచ్చిన పాఠశాల విద్యార్థులకు పాఠశాల తరపున వారికి చిరు బహుమతులు పాఠశాల యాజమాన్యం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సోమశేఖర్, ప్రిన్సిపల్ మోహన్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి కార్యాచరణతో ముందుకెళ్తాం..

## టిడిపి రిలే నిరాహార దీక్షకు జనసేన పార్టీ సంఘీభావం..

**పి.గన్నవరం (అంబాజీపేట) సెప్టెంబర్ 21,ప్రభాతవార్త..**

టిడిపి అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై వైసిపి ప్రభుత్వం మోపిన అక్రమ కేసులను ఉపసంహరించుకునే వరకు టిడిపి, జనసేన పార్టీలు ఉమ్మడి కార్యాచరణ పోరాటంతో ముందుకెళ్తాయని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వాసంశెట్టి కుమార్ లు సంయుక్తంగా వెల్లడించారు.చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు, రిమాండ్ విధించడంపై నియోజకవర్గ టిడిపి శ్రేణులు తొమ్మిది రోజులుగా పి.గన్నవరంలో చొల్లంగి సత్తిబాబు కాంప్లెక్స్ ఆవరణలో రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం చేపట్టిన రిలే నిరాహార దీక్షకు జనసేన పార్టీ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఉమ్మడి, విభజిత తెలుగు రాష్ట్రాల్లో 14 ఏళ్లు సీఎంగాను, 14 ఏళ్ళు ప్రతిపక్ష నాయకుడు కష్టకాలంలో ఉన్న సమయంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అండగా నిలబడడం తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ మర్చిపోదన్నారు. టిడిపి, జనసేన పార్టీల పొత్తులో భాగంగా పి.గన్నవరం అసెంబ్లీ టిక్కెట్ ఏ పార్టీకి కేటాయించిన ఆ అభ్యర్థి గెలుపు కోసమే కృషి చేస్తామన్నారు. జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్ ఆదేశాలే మాకు శిరోధార్యమని, టిడిపి,జనసేన పార్టీల శ్రేణులపై మాటల యుద్ధాలు,విమర్శల దాడులు చేసే వారిని గుమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. ప్రభుత్వాధికారులు ప్రజల కోసమే పని చేయాలని, ఒక పార్టీకి కొమ్ము కాస్తే రాబోయే రోజుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడుల చిత్రపటాలకు ఇరు పార్టీల నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబటి భూలక్ష్మి, సర్పంచిలు బొండాడ నాగమణి, యల్లమెల్లి కృష్ణవేణి, మద్దాల సుబ్బారావు, దాసరి వీర వెంకట సత్యనారాయణ, బొంతు పెదబాబు,గణపతి వీర రాఘవులు, మొల్లేటి శ్రీనివాస్,తోలేటి సత్యనారాయణమూర్తి, సేరు శ్రీను, పితాని కేశవ, పడాల వెంకటేశ్వరరావు, రవణం రాము, చిన్నం బాల విజయరావు, సంసాని పెద్దిరాజు,గోగి రమేష్, అక్కల సత్తిబాబు,జాలెం సుబ్బారావు,మందపాటి కిరణ్ కుమార్, చిట్టుగుళ్ళ కిషోర్, సాధనాల శ్రీ వెంకట సత్యనారాయణ, జాలెం శ్రీనివాసరాజా,కొమ్ముల కొండలరావు, ఆదిమూలం సూరయ్య కాపు,యడ్లపల్లి యేసు, దొమ్మేటి సాయికృష్ణ, షేక్ దొరబాబు, సిరి సతీష్, కొప్పినీడి సాయి సూర్య, యర్రంశెట్టి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.




# పాడి రైతుల క్షేత్ర సందర్శన

**అమలాపురం,సెప్టెంబరు21,ప్రభాతవార్త.**

జాతీయ పశుగణ మిషన్ సౌజన్యంతో కోనసీమ నుండి 20 మంది అభ్యుదయ పాడి రైతులు పాయకరావుపేట శ్రీప్రకాష్ డైరీ ని సందర్శించారు.ఒకరోజు శిక్షణ కొరకు పాడి రైతులను అమలాపురం సహాయ సంచాలకులు డాక్టర్ ఎల్ విజయ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సందర్శన ఏర్పాటు చేసినట్లు ఉప సంచాలకులు డాక్టర్ కర్నేడి మూర్తి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు పాడి పోషణ పై అవగాహన కల్పించుటకు, సాంకేతిక పద్ధతుల్లో పాడి పరిశ్రమ నిర్వహణ,అధిక పాల దిగుబడికి అనుసరిస్తున్న విధానాలను తెలియచేయడానికి క్షేత్రస్థాయిలో శిక్షణ అవగాహన కల్పించుటే ముఖ్య ఉద్దేశ్యంతో విశాఖ జిల్లా పాయకరావుపేట శ్రీప్రకాష్ డైరీ ఫారంకి తీసుకువెళ్తున్నట్లు తెలిపారు. కాకినాడ నుండి మరో 20 మంది రైతులను కూడా డాక్టర్ వరప్రసాద్ సహాయ సంచాలకులు ప్రాంతీయ పశుసంవర్ధక శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ వారి సౌజన్యంతో జరుగుతున్నట్లు డాక్టర్ వరప్రసాద్ తెలిపారు.




# 22,23 తేదీలలో ఆదిత్యలో జాతీయస్థాయి సదస్సు

**గండేపల్లి సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త):**



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఫార్మసీ కళాశాలల ఆధ్వర్యంలో 22,23తేదీలలో జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు వైస్ చైర్మన్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా కే.రవిశంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గల ఫార్మసీ కళాశాలల నుంచే కాకుండా తెలంగాణా తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా సుమారు 900మంది విద్యార్దులు ఈ సదస్సులోవివిధ(పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్,ప్రాజెక్ట్ ప్రజంటేషన్) విభాగాలలో పార్టిసిపేట్ చేసేందుకు రిజిష్టర్ అయ్యారని తెలిపారు.ఈ సదస్సులో శాంతా బయోటెక్ వ్యవస్థాపకులు,పద్మభూషణ్ డా . కే.ఐ.వరప్రసాద్ రెడ్డి, మాజీ డి.జి.పి. ఎ కె.ఖాన్ తో పాటు వివిధ రంగాలలో నిష్ణాతులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.ఈ సమావేశంలో ఆదిత్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.సతీష్ కుమార్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు : కలెక్టర్ డా. కృతికాశుక్లా

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త**



ఎన్నికలు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఈవీఎం, వీవీప్యాట్ గోదాము భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును గురువారం జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా..రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక ఇతర శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని కలెక్టరు వివరించారు. కార్యక్రమంలో డీఆర్వో కె శ్రీధర్ రెడ్డి, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, అగ్నిమాపక శాఖ అధికారి ఎన్. సురేంద్ర ఆనంద్, కాకినాడ పట్టణం తహసీల్దార్ సీతాపతిరావు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆర్.వెంకటేశ్వరరావు (వైసీపీ), ఎస్.అప్పారావు (బీఎస్పీ) తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# హైదరాబాద్ చేరిన వన్డే వరల్డ్‌కప్‌ట్రోఫీ



**హైదరాబాద్:** ప్రపంచదేశాలను చుట్టివచ్చిన వన్డే వరల్డ్‌కప్‌ట్రోఫీ హైదరాబాద్‌కు చేరుకుంది. కొన్ని రోజులక్రితమే భారత్‌లోకి వచ్చిన ట్రోఫీ ముందుగాచెన్నై వెళ్లింది. అక్కడ ట్రోఫీని తమిళనాడు సీఎం స్టాలిన్ ఆవిష్కరించారు. అక్కడినుంచి ఈట్రోఫీ హైదరాబాద్ వచ్చింది. ఇక్కడిప్రముఖ కట్టడం చార్మినార్‌ద్ద ట్రోఫీని ప్రదర్శించారు. చార్మినార్‌ముందుట్రోఫీ ఉన్న ఫోటోలు సోషల్‌మీడియాలో మరింత వైరల్ అయ్యాయి. పూర్తి భారత్ వేదికగా ఈ మెగా టోర్నీ జరుగుతోంది.

ఈ టోర్నీపై ఫ్యాన్స్ కూడా భారీ అంచనాలుపెట్టుకున్నారు. భారత్‌లో జరుగుతున్న ప్రపంచకప్‌లో టీమిండియా చెలరేగాలని, ట్రోఫీముద్దాడాలని ముచ్చటపడుతున్నారు. ఈక్రమంలోనే వరల్డ్‌కప్‌కోసం టీమిండియా కొత్తజెర్సీ ని కూడా తాజాగా ఆవిష్కరించారు. ఇక ట్రోఫీపరంగా హైదరాబాద్ వచ్చిన ట్రోఫీని వరల్డ్‌కప్ మ్యాచ్‌లుజరిగే వేదికలన్నింటిలోను తిప్పుతున్నారు. మొత్తం పదినగరాల్లో ప్రపంచకప్ మ్యాచ్‌లు జరుగుతున్న సంగతి తెలిసిందే. వచ్చేనెల ఐదునుంచి ప్రపంచకప్‌మ్యాచ్‌లు ప్రారంభం అవుతున్నాయి. తొలిమ్యాచ్‌లో గత కప్ ఫైనలిస్టులు న్యూజిలాండ్, ఇంగ్లండ్‌జట్లు తలపడతాయి. ఆస్ట్రేలియాతో చెన్నై వేదికగాజరిగే మ్యాచ్‌తోభారత్‌జట్టు తమ ప్రపంచకప్ జర్నీ ప్రారంభిస్తుంది. 14వతేదీ పాకిస్థాన్‌తో భారత్ తలపడుతుంది.

# బాబర్ ర్యాంకుపై కన్నేసిన శుభ్‌మన్‌గిల్



**న్యూఢిల్లీ:** టీమిండియా యువటైగర్ శుభ్‌మన్‌గిల్‌మంచి ఫామ్‌లో ఉన్నాడు. భారత్ తరపున ఈ ఏడాది ఎక్కువసెంచరీలుచేసిన ప్లేయర్‌గా నిలిచాడు. బంగ్లాదేశ్‌పై చేసిన సెంచరీ ఈ ఏడాది ఆతనికి ఆరోశతకం. ఆసియాకప్‌లో చెలరేగిన గిల్ ఈటోర్నీ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో 75.50 సగటుతో 302 పరుగులుచేసిన గిల్ ఐసిసి వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్ లో కెరీర్ అత్యుత్తమంగా రెండోర్యాంకు చేరుకున్నాడు. భారత జట్టు ఆసియాకప్ విజయంలో గిల్ రాణింపుకూడా కీలకమే. ఇపుడు గిల్‌వన్డే ర్యాంకింగ్స్ లో అగ్రస్థానంలో ఉన్న పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ రికార్డుపై కన్నేసాడు. ప్రస్తుతం గిల్‌వద్ద 814 రేటింగ్ పాయింట్లున్నాయి. బాబర్ 857 రేటింగ్‌తో టాప్ బ్యాటర్‌గా ఉన్నాడు. ప్రపంచకప్‌కు ముందు ఆసీస్‌తో భారత జట్టు మూడు వన్డేలు ఆడుతుంది. కానీ పాకిస్థాన్ ఎలాంటి సిరీస్ ఆడటంలేదు. దీనితో బాబర్‌ను పక్కకునెట్టి వన్డే బ్యాటర్లలో ఫస్ట్‌ప్లేస్‌కు రావడం ఖాయం అన్న అంచనాలుపెరిగాయి. మూడు వన్డేల్లో గిల్ తనస్థాఆమేరకు రాణించి కనీసం 200 పరుగులుచేయాలి. అప్పుడే బాబర్‌ను వెనుక్కునెట్టి వన్డేబ్యాటర్ల ర్యాంకింగ్స్ లో టాప్ స్పాట్ అందుకుంటాడు. శుక్రవారంనాడు భారత్ ఆసీస్ తొలి వన్డే జరుగుతుంది. ఈ సిరీస్‌లో తొలతి రెండు వన్డేలకు సీనియర్లు లేరు. భవిష్యత్తు కెప్టెన్‌గా భావిస్తున్న గిల్ ఆసీస్ మూడు వన్డేల్లో చెలరగాలని ఫ్యాన్స్ మద్దతిస్తున్నారు.



## మూడు వన్డేల సిరీస్‌కు ఈ ఇద్దరు ఆసీస్ బ్యాటర్లు దూరం

**మొహాలి:** మూడు వన్డేల సిరీస్‌లోభాగంగా భారత్‌తో జరగనున్న తొలి వన్డేకు ముందు ఆస్ట్రేలియాకు బిగ్‌షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాకర్స్ వెల్, మిచెల్‌స్టార్క్ తొలివన్డేకు దూరం అయ్యారు. ఈ విషయాన్ని జట్టు కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ స్వయంగా వెల్లడించాడు. ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలో ఇద్దరూ తొలివన్డేకు రావడంలేదని కమిన్స్ చెప్పాడు. వన్డే ప్రపంచకప్‌కుముందు మూడు వన్డేల సిరీస్ రెండుజట్లకు సన్నాహకంగా ఉపకరిస్తోంది. ఈసిరీస్‌లోభాగంగా తొలిమ్యాచ్ మొహాలి వేదికగా శుక్రవారం జరుగుతుంది. ఈ ఏడాదిజులైలో ఇంగ్లండ్‌తోజరిగిన యాషెస్ సిరీస్ సందర్భంగా మిచెల్ స్టార్క్ భుజానికి గాయం అయింది. 23 వికెట్లతో ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్ అవార్డు అందుకున్న ఆతను భుజగాయంతో జట్టుకు దూరం అయ్యాడు. దక్షిణాఫ్రికా పర్యటనకు కూడా దూరంగానే ఉన్నాడు. ప్రపంచకప్ నేపథ్యంలో భారత్‌తో సిరీస్‌కు ఆతడిని ఎంపికచేయగా తొలి మ్యాచ్ ఆడటంలేదని ప్యాట్‌కమిన్స్ స్పష్టంచేసాడు. తొలతి వన్డేనేపథ్యంలో మాట్లాడిన కమిన్స్ ముందస్తు చర్యల్లోభాగంగానే స్టార్క్, మ్యాక్స్ వెల్‌లను ఆడించడంలేదన్నాడు. తర్వాత మ్యాచ్‌ల్లో మాత్రమే ఆడించాలనుకుంటున్నట్లు చెప్పాడు. మ్యాచ్‌వెల్‌ది కూడా ఇదేపరిస్థితి అన్నాడు. ఇక స్టార్క్ నెట్‌లో కూడా బౌలింగ్‌చేస్తున్నాడని తెలిపాడు. భారత్ వేదికగాజరిగిన వన్డేసిరీస్‌లో స్టార్క్ అత్యంత ఎక్కువ వికెట్లుతీసిన కీపర్‌గా నిలిచాడు.

## డచ్‌జట్టు నెట్‌బౌలర్‌గా
# స్విగ్గీ డెలివరీబాయ్




**బెంగళూరు:** క్రికెటర్‌గా సత్తా చాటుకోవాలన్న కల సాకారంచేసుకునేందుకు స్విగ్గీడలో ఫుడ్ డెలివరీ ఏజెంట్‌గా పనిచేస్తున్న యువకుడి కల సాకారమైంది. 29 ఏళ్ల లోకేష్‌కుమార్ భారత గడ్డపై వరల్డ్‌కప్ ఆడనున్న నెదర్లాండ్స్ జట్టుకునెట్‌బౌలర్‌గా ఎంపికయ్యాడు. బెంగళూరు శివార్లలోని ఆలూరులో ప్రపంచకప్‌కోసం సన్నద్ధం అవుతున్న డచ్ జట్టుకు లోకేశ్ తనవంతు సాయం చేస్తున్నాడు. ప్రపంచకప్‌కోసం ప్రాక్టీస్ చేసేందుకు తమకు నెట్‌బౌలర్లు కావాలని డచ్‌జట్టుప్రకటన ఇచ్చింద.ఇ గంటకు 120 కిలోమీటర్లకుపైగా వేగంతో బంతులేసే పేసర్లు, మిస్టరీ స్పిన్నర్లు కావాలని నెదర్లాండ్స్ బోర్డు ఇచ్చినన రపకటనకుమంచి స్పందన వచ్చింది. భారత్‌నుంచి పదివేలమంది తమ బౌలింగ్ వీడియోలను డచ్‌టీమ్‌కోరినట్లుగా దరఖాస్తులతోపాటు పంపించారు. నెదర్లాండ్స్ మేనేజ్‌మెంట్ వాటన్నింటినీపరిశీలించి నలుగురిని నెట్‌బౌలర్లుగా ఎంపికచేసింది.చ వారిలో హేమంత్‌కుమార్, రాజమణిప్రసాద్ లెఫ్ట్ ఆర్మ్ పేసర్లు కాగా హర్షశర్మ లెఫ్ట్ ఆర్మ్ఆర్థోడాక్స్ బౌలర్. చెన్నైకి చెందిన లోకేష్ కుమార్ మిస్టరీ స్పిన్నర్. ఎనిమిదేళ్లక్రితం పేసర్‌గా కెరీర్‌ప్రారంభించిన లోకేష్ అనంతరం మిస్టరీ స్పిన్నర్‌గా మారాడు. ఐపిఎల్‌లో ఆడాలనే పట్టుదలతో తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ తరపున నాలుగేళ్లుగా ఐదో డివిజన్‌కు ఆడుతున్నాడు. ఫోర్త్ డివిజన్‌లో ఆడేందుకు ఇటీవలే రిజిస్టరుచేసుకున్నాడు. నెదర్లాండ్స్ బోర్డు తనను నెట్‌బౌలర్‌గా ఎంపికచేయడంపై లోకేష్ సంతోషం వ్యక్తంచేసాడు. తన ప్రతిభకు గుర్తింపు లభించిందని, డచ్‌జట్టులోచేరిన తనను నెదర్లాండ్స్ సభ్యులు సాదరంగా ఆహ్వానించారన్నాడు. నెట్స్ లో బౌలింగ్ సెషన్ ప్రారంభానికి ముందు ఇండక్షన్ సెషన్ జరిగిందన్నాఆడు. ఇది నీజట్టు స్వేచ్ఛగా ఉండమని డచ్‌క్రికెటర్లు తనకు సూచించారన్నారు.

## ఆసియా క్రీడల్లో సెమీస్‌కు చేరిన
# మహిళా క్రికెట్ జట్టు



**హ్యాంగ్జౌ:** ఆసియాగేమ్స్ లోభారత మహిళా క్రికెట్‌జట్టు సెమిఫైనల్‌కు చేరింది. మలేసియాలో గురువారం జరగాల్సి న క్వార్టర్‌ఫైనల్‌మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడంతో ఇరుజట్లకు చెరోపాయింట్ లభించింది. మలేసియాకంటే భారత జట్టు ర్యాంక్‌మెరుగ్గా ఉండటంతో సెమీఫైనల్ బెర్త్ దక్కింది. ఆదివారం పాకిస్థాన్ జట్టుతో భారత్ సెమీఫైనల్‌వన్ ఆడే ఛాన్స్ ఉంది. ఇండోనేసియా వమిళలతోజరిగే మ్యాచ్‌లో పాకిస్థాన్ మహిళల టీమ్ విజయం సాధిస్తే సెమిఫైనల్‌చేరుతుంది. ఓడితేమాత్రం ఇండోనేసియా సెమీఫైనల్‌కు వస్తుంది. వర్షం కారణంగా భారత్‌మలేసియా జట్లమ్యాచ్‌ను 15 ఓవర్లకు కుదించారు. మ్యాచ్‌లో టాస్‌గెలతిచినమలేసియా టీమ్ ఫీల్డింగ్ ఎంచుకోగా భారత్‌ముందుగా బ్యాటింగ్‌చేసింది. షెఫాలీవర్మ 39 బంతుల్లో నాలుగుఫోర్లు ఐదు సిక్స్ లతో 67 పరుగులుచేసింది. అర్థసెంచరీతో సత్తా చాటడంతో భారత్ నిర్ణీత 15 ఓవర్లలో రెండు వికెట్లకు 173 పరుగులుచేసింది. షెఫాలీకి తోడుగా జెమీమా రోడ్రిగ్స్ 29 బంతుల్లో ఆరుఫోర్లతో 47 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింద.ఇ రిచాఘోష్ ఏడు బంతుల్లో మూడుఫోర్లు సిక్స్ తో 21 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. స్మృతి మంధాన 16 బంతుల్లో ఐదు ఫోర్లతో 27 పరుగులుచేసి పర్వాలేదనిపించింది. మలేసియా బౌలర్లలో మహిరా ఇజ్జాతీ, ఇస్మాయిల్‌మాస్ ఎలీసా తలో వికెట్‌తీసారు. అనంతరం బ్యాటింగ్‌చేపట్టిన మలేసియా జట్టుకు వర్షం అడ్డంకిగా మారింది. ఎంతకు తగ్గకపోవడంతో అంపైర్లు ఆటను రద్దుచేసి చెరొకపాయింట్‌కేటాయించారు.

## ఆర్సీబీ మహిళా జట్టుకోచ్‌గా
# ల్యూక్ విలియమ్స్

**బెంగళూరు:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వుమన్స్‌ప్రీమియర్ లీగ్ 2024 సీజన్‌కుముందు తమ మహిళాజట్టుకోచ్‌గా ఆసీస్ మాజీ ఫస్ట్‌క్లాస్‌క్రికెటర్ ల్యూక్ విలియమ్స్ ను నియమించుకుంది. అంతర్జాతీయ క్రికెట్ అనుభవం లేకపోయినాల్యూక్ విలియమ్స్ కు కోఎచ్‌గా మంచి రికార్డుఉంది. ప్రపంచ వ్యాప్తంగా అనేక ఫ్రాంచైజీలకు కోచ్‌గా సేవలందించాడు. ఆసీస్ వేదికగా జరిగే మహిలల బిగ్‌బాష్ లీగ్ అడిలైడ్‌స్ట్రైకర్స్ కు నాలుగుసీజన్లపాటు విలియమ్స్ కోచ్‌గా వ్యవహరించాడు. ఇంగ్లండ్ వేదికగాజరిగే ది హండ్రెడ్ లీగ్‌లోనూ సదరన్‌బ్రేవ్ జట్టుకు అసిస్టెంట్‌కోచ్‌గాపనిచేసాడు. ఆసీస్ జాతీయ మహిళల క్రికెట్‌లీగ్‌లో సౌత్ ఆస్ట్రేలియాన్ స్కార్పియన్స్ జట్టుకోచ్‌గాపనిచేసాడు. డబ్ల్యుపిఎల్ అరంగేట్రసీజన్‌లో స్మృతి మంధాన సారథ్యంలోని ఆర్సీబీ దారుణంగా విఫలం అయింది. 8 మ్యాచ్‌ల్లో రెండు మాత్రమే గెలిచింది. చెత్తప్రదర్శనవల్ల తొలిసీజన్‌లో టీమ్ హెడ్‌కోచ్‌గా ఉన్న బెన్ సాయర్‌పై ఆర్సీబీ వేటువేసింది. ఆతనిస్థానాన్ని ల్యూక్ విలియమ్స్ తో భర్తీచేసింది. తొలి టైటిల్‌ను ముంబయి ఇండియన్స్ మహిళా టీమ్ గెలిచింది. హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీ లోనిముంబయి ఇండియన్స్ టీమ్ అసాధారణప్రదర్శనతో ట్రోఫీనిముద్దాడింది. తొలిసీజన్‌పరాజయం నేపథ్యంలో టీమ్‌ప్రక్షాళనకు దిగిన ఆర్సీబీ ముందుగా హెడ్‌కోచ్‌పైవేటువేసింది.



# ఇఎంఎస్ లిస్టింగ్ భేష్

**ముంబై, సెప్టెంబరు 21:** ఇఎంఎస్ లిమిటెడ్ గురువారం మార్కెట్లోకి అడుగుపెట్టింది. దాదాపు 33శాతం ప్రీమియం ధరకు దూకుడు లిస్టింగ్ నమోదైంది. ఇన్వెస్టరులన తొలిరోజు మంచి సంపదను పొందారు. ఎన్‌ఎస్‌ఇలో కంపెనీ షేర్లు రూ.282.05 ధరకు లిస్ట్ అయ్యాయి. కంపెనీ ఐపిఒలో షేర్లను రూ.211 రేటుకు కేటాయించింది. 33.7శాతం ప్రీమియంధరకు లిస్టింగ్ కావడంతో ఇన్వెస్టర్లు ఒక్కో షేరుపై రూ.71.05 భారీ లాభాన్ని పొందారు. కంపెనీ నీటి సరఫరా, వ్యర్థ జలాల సేకరణ, శుద్ధి వ్యాపారంలో నిమగ్నమై ఉంది. ఇఎంఎస్ ఐపిఒ సెప్టెంబరు 8-12 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉంది. ఇన్వెస్టర్ల నుంచి విశేష స్పందన రావడంతో ఐపిఒ 76.21 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఇఎంఎస్ లిమిటెడ్ ఐపిఒ రిటైల్ కోటా 30.55 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 149.98 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 84.39 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను పొందింది. ఇఎంఎస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ మొత్తం పరిమాణం రూ.321.24 కోట్లుగా ఉంది. రిటైల్ ఇన్వెస్టర్లు ఇఎంఎస్ లిమిటెడ్ ఐపిఒలో కనీసం ఒకలాట్, గరిష్టంగా 13 లాట్‌ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కో లాట్‌లో కంపెనీ 70 షేర్లను విక్రయించింది. అంటే ఎవరైనా కంపెనీ ఐపిఒలో పాల్గొనాలంటే కనీసం రూ.14,770 ఇన్వెస్ట్ చేయాల్సి ఉంది. 33.43శాతం లాభం లెక్కన చూస్తే ఈ పెట్టుబడి రూ.19,708కి చేరింది. దీంతో ఒక్కో లాట్‌పై తొలి ట్రేడింగ్‌లోనే రూ.4,938 లాభాన్ని ఆర్జించారు. ఈ ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను నిర్వహణ మూలధనం సహా సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు ఇఎంఎస్ లిమిటెడ్ వెల్లడించింది. మురుగు, నీటి శుద్ధి ప్లాంట్‌ల నెట్‌వర్క్‌ను నిర్మించడం సహా ఇతర సంబంధిత ప్రాజెక్టులను ఈ కంపెనీ చేపడుతుంటుంది. ఉత్తరప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఈ కంపెనీ ప్రాజెక్టులుచేపట్టింది. గత 13యేళ్లలో ఈ కంపెనీ 67 ప్రాజెక్టులను పూర్తిచేసింది. ప్రస్తుతం 18 ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. వీటి విలువ రూ.1,775 కోట్లు, మార్చి 31 తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆస్తుల విలువ రూ.638 కోట్లు, ఆదాయం రూ.543 కోట్లు, పన్నుల తర్వాత లాభం రూ.108 కోట్లుగా నమోదైంది.

# సెన్సెక్స్, నిఫ్టీలకు కెనడా ఎఫెక్ట్

**ముంబై, సెప్టెంబరు 21:** వరుసగా దేశీయ స్టాక్ మార్కెట్లు మూడో సెషన్ అయిన గురువారం కూడా భారీ నష్టాలను చవిచూశాయి. ఈ క్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువ రూ.68వేల కోట్లు కరిగి పోయింది. మార్కెట్లు ముగిసే సమయంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 571 పాయింట్లు క్షీణించి 66,230 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 159 పాయింట్లు నష్టపోయి 19,742.35 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో అత్యధికంగా నిఫ్టీ బ్యాంకు సూచి 761 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 359 పాయింట్లను కోల్పోయాయి. ప్రస్తుతం రేట్లు పెంచనప్పటికీ, యేడాది చివరి నాటికి పెంపులు ఉంటాయని ఫెడ్ పంపిన సంకేతాలు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లను అతలాకుతలం చేశాయి.



ఆ ప్రభావం దేశీయ మార్కెట్లలోనూ కనిపించింది. ఎన్‌ఎస్‌ఇలో అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, ఏసియన్ పెయింట్స్, ఎయిర్‌టెల్, బిపిసిఎల్, ఇన్ఫోసిస్, బ్రిటానియా, యుపిఎల్, అదానీ ఎంటర్ ప్రైజెస్, ఎల్‌అండ్‌టి, అపోలో హాస్పిటల్స్, హిండాల్కో, టైటాన్ కంపెనీ, టాటా కన్జూమర్ కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఆటో, బ్యాంకింగ్, ఫార్మా రంగాల సూచీలు 1-2శాతం మేర నష్టాలను నమోదు చేశాయి. ఈ క్రమంలో మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, సిప్లా, ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, హీరో మోటో కార్ప్, కోటాక్ మహీంద్రా, బజాజ్ ఆటో, గ్రాసిమ్ ఇండియా, బజాజ్ ఫిన్ సర్వ్, టాటా మోటార్స్, కోల్ ఇండియా, ఎల్‌టిఐఎం, యాక్సిస్ బ్యాంకు, పవర్ గ్రిడ్‌కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎన్‌టిపిసి వంటి కంపెనీల షేర్లు నష్టాలను చవి చూశాయి. కెనడాలో భారత్ వీసా సర్వీసులను నిలిపివేసింది. దీంతో కెనడాలో ఈ సేవలను అందిస్తున్న బిఎల్‌ఎస్ ఇంటర్నేషనల్ తాత్కాలికంగా తమ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఫలితంగా కంపెనీ షేర్లు గురువారం 2.43 శాతం క్షీణించి రూ.263.40 వద్ద నిలిచింది. ఎల్‌టిఐమైండ్‌ట్రీకి చెందిన అమెరికా అనుబంధ సంస్థ క్యూలాజిక్ టెక్ తమ కార్యకలాపాలను నిలిపివేసింది. దీంతో కంపెనీ షేరు 1.43 శాతం క్షీణించి రూ.5,395 వద్ద నిలిచింది. భవిష్యత్‌లో బలమైన వృద్ధి అంచనాల నేపథ్యంలో కెపిఐ లిమిటెడ్ షేరు 13.45 శాతం పెరిగి రూ.3,120 వద్ద నిలిచింది.

# గూగుల్‌పై కోర్టుకెక్కిన మహిళ..

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** టెక్ దిగ్గజం గూగుల్‌కు ఈ యేడాది అంతగా బాగున్నట్లు లేదు. ఎన్నో రకాల కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇప్పటి వరకు ప్రభుత్వాలు, ప్రత్యర్థి కంపెనీలు గూగుల్‌పై దావాలు వేశాయి. కాగా ఇప్పుడు ఓ వ్యక్తి మరణానికి ఆ సంస్థే కారణమంటూ మృతుడి కుటుంబం కోర్టు మెట్లెక్కింది. భారతీయులతో పాటు ప్రపంచవ్యాప్తంగా నావిగేషన్ సేవల కోసం గూగుల్ మ్యాప్స్ వినియోగిస్తూ ఉంటాం. ఒక్కోసారి గూగుల్ చూపించే దారులు చూసి పిచ్చెక్కుతుంది. అయితే అమెరికాలోని నార్త్ కరోలినాకు చెందిన ఓ వ్యక్తి, గూగుల్ మ్యాప్స్ ఫాలో అవుతూ కారు నడిపాడు. అదికాస్తా కూడిపోయిన వంతెనపైకి తీసుకెళ్లడంతో ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఆధారంగా మృతుడి కుటుంబం గూగుల్‌పై వేక్ కౌంటీ సుపీరియర్ కోర్టులో దావా వేసింది. సాంకేతిక దిగ్గజం నిర్లక్ష్యం కారణంగానే ఈ మరణం సంభవించిందని వాదిస్తోంది. వంతెన కూడిపోవడం గురించి గూగుల్‌కు సమాచారం అందినా, తన నావిగేషన్ సిస్టమ్‌ను అప్‌డేట్ చేయడంలో విఫలమైందని ఆరోపించింది. తొమ్మిదేళ్ల క్రితం కుప్పకూలి, మరమ్మతుకు నోచుకోని వంతెనను దాటమని గూగుల్ మ్యాప్స్ సూచించడంపై మృతుడి భార్య ఆవేదన వ్యక్తం చేసింది. ఈ రూట్‌కు సవరణ చేయాల్సిందిగా 2020లో మరో యూజర్ ఇ-మెయిల్ సైతం పంపించినట్లు దావాలో పేర్కొంది. దానిని స్వీకరించి, సమీక్షిస్తున్నట్లు గూగుల్ రిప్లై కూడా ఇచ్చినట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఈ వ్యాజ్యాన్ని రివ్యూ చేస్తున్నట్లు గూగుల్ ప్రతినిధి తెలిపారు.

# ఇన్ఫోసిస్‌లో కొత్త వింగ్ టెక్ ఆర్మీ..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ఇప్పటి వరకు లేఆఫ్స్ తో ఉద్యోగులను హడలెత్తించిన టెక్ కంపెనీలు, ఇప్పుడు సిబ్బంది స్కిల్ అప్‌గ్రేడేషన్‌పై దృష్టిసారించాయి. దేశీయ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు గుడ్ న్యూస్ అందించింది. లేటెస్ట్ టెక్నాలజీపై ట్రైనింగ్ ఇచ్చేందుకు రెడీ అయింది. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజ్యమేలుతోంది. వివిధ కంపెనీలు ఏఐ వైపు అడుగులేస్తున్న తరుణంలో, ఇన్ఫోసిస్ కీలక నిర్ణయం తీసుకుంది. తన 50వేల మంది సిబ్బందికి ఏఐ సాంకేతికతపై శిక్షణతో పాటు సర్టిఫికేషన్ ఇవ్వనుంది. ఇందుకోసం ఎన్‌విఐడిఐఎతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా క్లయింట్ల అవసరాలకు తగిన విధంగా ఇన్ఫోసిస్ రూపాంతరం చెందుతోంది.



సంక్లిష్టమైన ఏఐ యూజ్ కేసెస్ ద్వారా వారి వ్యాపార విలువను పెంచేందుకు ఉత్పాదక ఏఐ నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని భావిస్తున్నాం' అని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నందన్ నీలేకని తెలిపారు. ఇందుకోసం ఎన్‌విఐడిఐఎ ఉత్పాదక ఏఐపై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎన్‌విఐడిఐఎకు చెందిన ఏఐ సాంకేతికతతో మా టెక్నాలజీని కలపడం ద్వారా 50వేల మంది ఎండ్ టు ఎండ్ ఇండస్ట్రీ లీడింగ్ ఏఐ ఆర్మీని రూపొందించాలని భావిస్తున్నట్లు ఇన్ఫోసిస్ ఛైర్మన్ చెప్పారు. ఇది కాస్తా భవిష్యత్తులో ఇన్ఫోసిస్ లాభాలను పెంచడంతో పాటు తమ ఎంటర్‌ప్రైజెస్ వేగమైన అభివృద్ధికి తోడ్పడుతుందని ఎన్‌విఐడిఐఎ వ్యవస్థాపకులు జెన్సన్ హౌవాంగ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# అమెరికాతో ఇండియా భారీ ఆటోమోటివ్ డీల్..

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** సంప్రదాయ పెట్రోల్, డీజిల్ వాహనాల వినియోగం నుంచి ఎలక్ట్రిక్, హైడ్రోజన్ ఆధారిత వెహికల్స్ వైపుభారత్ శరవేగంగా దూసుకెళ్తోంది. ఇందులో భాగంగా అగ్రరాజ్యం అమెరికాలో ఓ భారీ ఒప్పందం చేసుకుంది. ఇండియన్ ఆటోమోటివ్ ఇండస్ట్రీలో ఇదో పెద్ద ముందడుగుగా నిపుణులు భావిస్తున్నారు. మేడ్ ఇన్ ఇండియా ఎలక్ట్రిక్ బస్సులు, భారతీయ రోడ్లపై త్వరలోనే విరివిగా చక్కర్లు కొట్టనున్నాయి.



ఆటోమోటివ్ పరిశ్రమకు ఊతమివ్వడంలో భాగంగా తమతో కలిసి 10వేల ఇ-బస్సు లను తయారు చేయనున్నట్లు యుఎస్ ఎంబసీ ఓ ప్రకటనలో తెలిపింది. తద్వారా ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుపడడంతో పాటు కర్బన్ ఉద్గారాలు, పలురకాల కాలుష్యాలకూ చెక్‌పెట్టవచ్చని పేర్కొంది. గత నెలలో ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ ఎలక్ట్రిక్ బస్సుల గురించి చర్చ జరిగింది. 'పిఎం-ఇబస్' పేరిట పబ్లిక్ పార్టనర్‌షిప్ (పిపిపి) విధానంలో 10వేలఇ-బస్సులను సిటీల్లో తిప్పేందుకు నిర్ణయించారు. ఈ పథకం వ్యయం 57,613 కోట్లు కాగా, అందులో 20వేల కోట్లను కేంద్రం అందించనుంది. 10యేళ్ల పాటు ఈ సర్వీసులకు మద్దతు ఇవ్వడానికి కూడా మోడీ సర్కారు అంగీకరించింది. 3లక్షలు అంతకంటే ఎక్కువజనాభా ఉన్న నగరాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు ఈశాన్య, కొండ ప్రాంత రాష్ట్రాల్లోని రాజధాని నగరాలను ఈ పథకం కవర్ చేస్తుంది. ఇందులో వ్యవస్థీకృత బస్సు సేవలులేని నగరాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఇక దీని ద్వారా సుమారు 55వేల మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా.

# ఎయిరిండియా సెక్యూరిటీ చీఫ్‌పై వేటు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ప్రయాణికుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని తేల్చి చెబుతూ, ఎయిరిండియాకు డిజిసిఎ కఠిన సందేశం పంపింది. ఈ విషయంలో కొన్ని లోపాలను గుర్తించి ఎయిరిండియా భద్రతా విభాగాధిపతిపై నెలరోజుల పాటు సస్పెన్షన్ వేటు వేసింది. జులై 25-26 మధ్య ఎయిరిండియాలో తనిఖీలు నిర్వహించినట్లు డిజిసిఎ తెలిపింది. అంతర్గత ఆడిట్, ప్రమాద నివారణ, తగినంత మంది సాంకేతిక నిపుణులు వంటి అంశాల్లో ఎయిరిండియా ఏ మేరకు నిబంధనలు పాటిస్తుందో పరిశీలించినట్లు పేర్కొంది. ప్రమాదాల నివారణ విషయంలో కొన్ని లోపాలను గుర్తించింది. అలాగే సాంకేతిక నిపుణుల సంఖ్య కూడా నిబంధనలకు అనుగుణంగా లేదని వెల్లడించింది. మరోవైపు అంతర్గతంగా కంపెనీ చేపట్టాల్సి న కొన్ని తనిఖీల్లో కూడా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినట్లు గమనించింది. దీనిపై కంపెనీకి షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు తెలిపింది. నోటీసులపై ఎయిరిండియాలోని ఆయా విభాగాధిపతులు స్పందించి నట్లు డిజిసిఎ వెల్లడించింది. వాటిని సమీక్షించిన తర్వాత ఎయిరిండియా సేఫ్టీ చీఫ్‌పై నెలరోజుల పాటు సస్పెన్షన్ వేటు వేసినట్లు పేర్కొంది.



ప్రయాణికుల భద్రతకు డిజిసిఎ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా గత యేడాది ఈ సందర్భంలో తెలిపారు. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

# వాణిజ్యం

## కియా సెల్టోస్, కారెన్స్ ధరల పెంపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ప్రముఖ వాహన తయారీ సంస్థ కియా ఇండియా కొన్ని కార్ల మోడళ్ల ధరలను పెంచనుంది. కొత్త ధరలు అక్టోబరు 1 నుంచి అమల్లోకి రానున్నాయి. సెల్టోస్, కారెన్స్ ధరలను రెండుశాతం మేర పెంచుతున్నట్లు కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఎంట్రీ లెవెల్ మోడల్ అయిన సోనెట్ ధరను మాత్రం సవరించలేదు. కియా ఇండియా చివరిసారి ఈ యేడాది ఏప్రిల్‌లో ధరలను పెంచింది. కొత్త కర్బన ఉద్గారాలకు అనుగుణంగా కార్లను అప్‌గ్రేడ్ చేసిన నేపథ్యంలో అప్పుడు ధరలను సవరించింది. ముడి సరుకుల ధరలు పెరగడంతో పాటు కొత్త సెల్టోస్‌లో అదనపు



ఫీచర్ల కారణంగానే తాజాగా ధరలను పెంచాల్సి వస్తోందని కియా ఇండియా సేల్స్, మార్కెటింగ్ విభాగాధిపతి హర్దీప్ ఎస్ బ్రార్ తెలిపారు.

## భారీగా పెరిగిన కందిపప్పు ధరలు..



**ముంబై, సెప్టెంబరు 21:** పెరుగుతున్న నిత్యావసరాల ధరలు సామాన్య ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. మొన్నటి వరకు టమాట ధరలు పెరిగి చుక్కలు చూపించగా, తాజాగా కంది పప్పు ధరలు అమాంతం ఆకాశానికి పెరిగాయి. కేజీ కందిపప్పు 150 రూపాయలుగా ఉండగా, ఇప్పుడు ఏకంగా రూ.50 పెరిగి 200 రూపాయలకు చేరింది. దీంతో సామాన్య, పేద ప్రజలకు కందిపప్పు అందని ద్రాక్షలా మారి పోయింది. ఇప్పటికే కరెంట్ ఛార్జీలు, పెట్రోల్, నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు కందిపప్పు ధర పెరిగి షాక్ ఇచ్చిందనే చెప్పుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పెరుగుదలను ఎలా నియంత్రిస్తాయో వేచిచూడాలి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522,.RNI No. 64863. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.